RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

బుధవారం 07.02.2024 | సంపుటి : 10 సంచిక : 208 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



గ్రూప్-1 అభ్యర్థులకు శుభవార్త

మరో 60 పోస్టుల పెంపు

- త్వరలో నోటిఫికేషన్
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- మొత్తం 563కు పెరిగిన పోస్టుల సంఖ్య

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్ 1లో పోస్టుల సంఖ్యను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 60 పోస్టులు అదనంగా పెంచింది. గతంలో 503 పోస్టులకు టీఎస్సీయస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా మరో 60 పోస్టులకు ఆమోదం తెలపడంతో ఆ సంఖ్య 563కు పెరిగింది. మొత్తం పోస్టులకు వీలైనంత త్వరలో నోటిఫికేషన్ ఇవ్వాలని తెలంగాణ సర్కార్ టీఎస్పీఎస్సీకి ఆదేశాలు జారీ చేసింది. కాగా గ్రూప్-1లో 19 విభాగాల్లో 503 పోస్టులను ఇంటర్వ్యూలు లేకుండానే భర్తీ చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రిలిమ్స్, మెయిన్స్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయాలని టీఎస్పీఎ స్సీ అప్పట్లో నిర్ణయించింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేసి గతేడాది జూన్ 11న ప్రిలిమ్స్ రాత పరీక్షను నిర్వహించింది. ఈ పరీక్షకు దాదాపు 2.32లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అయితే అనూహ్యంగా పేపర్ లీకేజీకి వ్యవహారం బయటపడటంతో పెద్ద ఎత్తున దుమారం రేగింది. గ్రూప్ 1తో సహా పలు పరీక్షల పేపర్లు రాత పరీక్షకు ముందే వివిధ వ్యక్తుల చేతుల్లోకి చేరినట్లు సీబీఐ ఆధారాలతో సహా నిరూపించింది. దీంతో గ్రూప్ 1తోపాటు పలు పరీక్షలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఆ తర్వాత హైకోర్టు ఆదేశాల మేరకు రెండో సారి గ్రూప్ 1 పరీక్షను టీఎస్సీయస్సీ నిర్వహించింది. ఆ పరీక్ష కూడా రద్దయిన విషయం తెలిసిందే. తాజాగా పెరిగిన పోస్టులతో కొత్తగా మరోమారు గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చి, సజావుగా పరీక్షలను నిర్వహించాలని యోచిస్తోంది.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న

మిగతా 2లో..

నీళ్లు, ప్రాజెక్టుల కోసం ఎందాకైనా పోరాడుతాం

ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం

- కృష్ణా ప్రాజెక్టుల కోసం మరో ఉద్యమం
- నల్లగొండ నుంచే మలి పోరాటం
- 13న భారీ బహిరంగ సభ
- కేంద్రం చేతికి జుట్లు ఇచ్చిన కాంగ్రెస్
- గతంలో మేము కేంద్రం ఒత్తిడికి తలొగ్గలే
- పోరాటాలు మాకు కొత్త కాదు
- ప్రతిపక్షనాయకుడు కేసీఆర్
- కృష్ణాపరివాహక ప్రాంత ప్రతినిధులతో సమావేశం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ప్రయోజనాలు కాపాడుకునేలా కృష్ణా ప్రాజెక్టుల కోసం పోరాటం చేసేందుకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు సిద్ధమయ్యారు. తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు నష్టం వాటిల్లేలా.. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబికి అప్పగిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడునేందుకు.. ఈనెల 13న నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్

మిగతా 2లో..

మేడిగడ్డ నాణ్యతపై మాట్లాడవెందుకు?

నీళ్ల పేరుతో నిధుల దోపిడీ జరిగింది

- కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ సర్వనాశనం
- కృష్ణా జలాలపై దమ్ముంటే బీఆర్ఎస్ చర్చకు రావాలి
- నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఫైర్

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి): కాళేశ్వరంతో తెలంగాణను మాజీ సీఎం కేసీఆర్ సర్వనాశనం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం నాడు సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 14 స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ఒక్క స్థానం కూడా రాదని చెప్పారు. నల్గొండలో సభ పెట్టడం కాదని.. కృష్ణా జలాలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. కేసీఆర్ తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు కేసీఆర్ ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ ఏపీ సీఎం జగన్‌తో ఎందుకు ఏకాంత చర్చలు జరిపారని నిలదీశారు. కేసీఆర్, జగన్ కలిసి తెలంగాణపై కుట్ర చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ వల్ల తెలంగాణకు తీవ్రమైన నష్టం కలిగిందని

మిగతా 10లో..

టీఎస్ ఈఏపీసెట్ షెడ్యూలు విడుదల

ఫిబ్రవరి 21న నోటిఫికేషన్

26 నుంచి ఏప్రిల్ 6 వరకు దరఖాస్తులు స్వీకరణ

మే 9 నుంచి 12 వరకు పరీక్షలు

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించనున్న 'టీఎస్ ఈఏపీసెట్ షెడ్యూలు విడుదలైంది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఫిబ్రవరి 21న ఈఏపీసెట్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఫిబ్రవరి 26 నుంచి ఏప్రిల్ 6 వరకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 9 నుంచి 12 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.మే 9 నుంచి 11 వరకు ఎంసెట్ ఇంజినీరింగ్ కోర్సులకు ఎంట్రెన్స్

మిగతా 2లో..

మూసీ రివర్ ఫ్రంట్‌పై పలు కంపెనీల ఆసక్తి

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయా సంస్థల ప్రతినిధుల భేటీ

నదీ అభివృద్ధిపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఇటీవల లండన్, దుబాయ్ పర్యటనలో ముఖ్యమంత్రి అక్కడి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులను పరిశీలించారు. దుబాయ్ లో పలు విదేశీ కంపెనీలు, డిజైన్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు, కన్‌స్టలెన్సీ నిపుణులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తదుపరి సంప్రదింపుల్లో భాగంగా హైదరాబాద్ అర్బన్ డెవెలప్మెంట్ అథారిటీ, మూసీ డెవెలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు వివిధ కంపెనీలతో చర్చలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా సింగపూర్ కు చెందిన మెయిన్హార్ట్ కంపెనీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. వివిధ దేశాల్లో తాము చేపట్టిన ప్రాజెక్టు డిజైన్లతో పాటు హైదరాబాద్లో మూసీ డెవెలప్మెంట్కు అనుసరించాల్సిన ప్రాజెక్టుల నమూనాలపై పవర్ పాయింట్ ప్రజంటెషన్ ఇచ్చారు. హైదరాబాద్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నమూనాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులకు సూచించారు. అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్

మిగతా 2లో..

అజిత్ పవార్‌దే అసలైన ఎన్సీపీ

కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

ఎన్నికల వేళ శరద్‌పవార్‌కు షాక్

న్యూఢిల్లీ(జనంసాక్షి): లోక్ సభ ఎన్నికలు దగ్గరకొస్తున్న వేళ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శరద్ పవార్ కు బిగ్ షాక్ తగిలింది. త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న వేళ.. ఈసీ నిర్ణయంతో శరద్‌పవార్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నికల సంఘం మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ వర్గాన్ని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ)గా అధికారికంగా గుర్తించింది. ఆరు నెలల పాటు ఇరు వర్గాల వాదనలు విన్న అనంతరం ఈ మేరకు నిర్ణయానికి వచ్చింది. శాసనసభలో మెజారిటీ నిరూపించుకున్న నేపథ్యంలో ఎన్సీపీ గుర్తు అజిత్ వర్గానికే

మిగతా 10లో..

ఇంధన రంగంలోకి భారీ పెట్టుబడులు

వచ్చే ఐదేళ్లలో 67 బిలియన్ డాలర్ల పెట్టుబడులు :మోదీ

గోవా(జనంసాక్షి): వచ్చే 5-6 ఏళ్లలో భారత ఇంధన రంగంలోకి 67 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. భారత ఇంధనరంగ వృద్ధిలో భాగస్వాములు కావాలని అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానించినట్లు చెప్పారు. భారత ఇంధన వారోత్సవాలను మంగళవారం ప్రారంభిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.భారత ఆర్థికవ్యవస్థ 7.5 శాతం వార్షిక వృద్ధి రేటుతో దూసుకెళ్తోందని మోదీ అన్నారు. త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఇంతకుముందెన్నడూ లేని స్థాయిలో ఇంధన రంగంలో

మిగతా 2లో..

బాణసంచా పరిశ్రమలో భారీ పేలుడు

- 11 మంది మృతి, 174 మందికి గాయాలు
- మధ్యప్రదేశ్‌లోని హర్దా జిల్లాలో ఘటన

బోపాల్(జనంసాక్షి):ఓ బాణసంచా కర్మాగారంలో పేలుడు సంభవించి 11 మంది మృతి చెందారు. సుమారుగా 174 మంది గాయపడ్డారు. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని హర్దా జిల్లాలో మంగళవారం జరిగింది. మరికొంత మంది కర్మాగారంలో చిక్కుకొని ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. ఇందౌర్, భోపాల్ నుంచి ఐదు అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలికి చేరుకొని

మిగతా 2లో..

కాంగ్రెస్‌లో చేరిన పెద్దపల్లి ఎంపీ

సీఎం రేవంత్ సమక్షంలో కండువా కప్పుకున్న వెంకటేశ్

మల్లు రవి, భట్టి విక్రమార్క తదితరుల హాజరు

న్యూఢిల్లీ(జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. వరుసగా నేతలు బాఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ ముఖ్య నేతల సమక్షంలో వెంకటేష్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అంతకుముందు ఢిల్లీలో రేవంత్ రెడ్డితో కలిసి కారులో కేసీ వేణుగోపాల్ నివాసానికి వెళ్లారు. అక్కడ

మిగతా 2లో..

మయన్మార్ సరిహద్దులో 1643 కి.మీ.ల కంచె

గస్తీ మార్గం కూడా ఏర్పాటు : అమిత్ షా



దిల్లీ(జనంసాక్షి): భారత్- మయన్మార్‌ల సరిహద్దులో మొత్తం 1, 643 కిలోమీటర్ల మేర కంచెను నిర్మించాలని నిర్ణయించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు.పటిష్ఠమైన నిఘాను మరింత సులభతరం చేసేందుకుగానూ సరిహద్దు వెంబడి గస్తీ మార్గాన్ని కూడా ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. అభేద్యమైన సరిహద్దుల నిర్మాణానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు."ఇరు దేశాల మధ్య సరిహద్దును పూర్తిగా కవర్ చేస్తూ.. 1,643 కిమీ పొడవునా కంచెను నిర్మిస్తాం. మణిపుర్‌లోని మోరేలో ఇప్పటికే 10 కిలోమీటర్ల మేర కంచె వేశాం. హైబ్రిడ్ నిఘా వ్యవస్థ ద్వారా మణిపుర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో కిలోమీటరు చొప్పున ఫెన్సింగ్

మిగతా 10లో..

'పరీక్షల్లో అక్రమాల కట్టడి' బిల్లుకు లోక్‌సభ ఆమోదం

10లో

హైదరాబాద్ లేకపోవడం వల్ల 1.30 లక్షల కోట్లు నష్టపోయాం

ఏపీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు

వార్త 2లో

రిలేషన్‌షిప్‌పై రిజిస్ట్రేషన్ తప్పనిసరి

యువతీయువకుల విచ్చలవిడి కాపురంపై ఉత్తరాఖండ్ కొరడా

వార్త 2లో

JANAMSAKSHI DAILY

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
07.02.2024

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఫిషిన్ ఇండియా కంపెనీ ప్రతినిధులు జాయ్ ఫోక్, మనీష్ కుమార్, అల్తాఫ్ అలీ ఖాన్, వందన కుమార్

నీళ్లు, ప్రాజెక్టుల కోసం ఎందాకైనా పోరాడుతాం

అధినేత కేసీఆర్ ప్రకటించారు. కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంతకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. నాడు ఉద్యమం నడిపించి తెలంగాణను సాధించి తెలంగాణ హక్కులను కాపాడుకున్న స్ఫూర్తితోనే.. నేడు మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి హక్కులు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలది.. తెలంగాణ ఉద్యమకారులదేనని కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్‌లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలి పెట్టులా మారిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేఆర్ఎంబికి సాగర్ శ్రీశైలం సహా కృష్ణా నదిమీద ప్రాజెక్టులను అప్పజెప్పి కేంద్రం చేతికి మన జుట్టు అందించిందని కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ వ్యవసాయ రైతాంగ వ్యతిరేక నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తూన్నామని.. ప్రజా క్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమాదకర ధోరణిని ఎండగడుతామని బీఆర్ఎస్ అధినేత ప్రకటించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో కృష్ణా బేసిన్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రముఖులతో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణా నదిపై ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం కేఆర్ఎంబి కి అప్పగించడం వల్ల రాష్ట్ర రైతాంగానికి తలెత్తే నష్టాలు పర్యవసానాలు పై చర్చ నిర్వహించారు. కృష్ణా ప్రాజెక్టులు నదీ జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడుకునేందుకు.. రాష్ట్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేఖ వైఖరిపై చేపట్టవలసిన తదుపరి కార్యాచరణపై కేసీఆర్ నేతలందరికీ దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సాగునీరు తాగునీటి హక్కులకోసం పోరాడమే కాకుండా.. 'మా నీళ్లు మాకే' అనే ప్రజా నినాదాన్ని స్వయంపాలన ప్రారంభమైన అనతికాలంలోనే నిజం చేసి చూయించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాని

దేనని స్పష్టం చేశారు. కేఆర్ఎంబి పేరుతో కృష్ణా నదీ ప్రాజెక్టులపై తెలంగాణ కున్న హక్కులను కైవసం చేసుకునేందుకు కేంద్రం వేసే ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ కేంద్రం వత్తిళ్ళను తట్టుకుంటూ పదేండ్లపాటు బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేసి కాపాడిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యంతో సంతకాలు చేసి తీసుకున్న నిర్ణయం వల్ల భవిష్యత్తులో ప్రాజెక్టుల కట్టలమీదికి కూడా పోలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేసారు. దీన్ని ప్రజా మద్దతుతో తిప్పికొడుతామన్నారు. తద్వారా హైదరాబాద్ రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల ప్రజలకు సాగునీరు తాగునీరు అందక తిరిగి కరువుకోరల్లో చిక్కుకునే ప్రమాదం పొంచివున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాదకర మూర్ఖపు వైఖరిని తిప్పికొట్టి కృష్ణా జలాలపై ప్రాజెక్టులపై తెలంగాణకు రావలసిన వాటాను హక్కులను నూటికి నూరుశాతం కాపాడేందుకు ఎందాకనైనా పోరాడాల్సిందేనని కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఉన్నత స్థాయి సమావేశం తీర్మానించింది. ఈ క్రమంలో కృష్ణా ప్రాజెక్టుల కోసం పోరాటం చేయాలని మాజీ సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ నెల 13న నల్గండలో భారీ బహిరంగ సభ నిర్వహించి, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలివి లేదని విమర్శించారు. బీఆర్ఎస్ కు పోరాటం కొత్తకాదని, రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ప్రాజెక్టులను కేంద్రం ఆధీనంలోకి వెళ్లేలా చేస్తున్నారంటూ గులాబీ నేతలు మండిపడుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ఈ అంశానికి సంబంధించి కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ఎంత ఒత్తిడి తెచ్చిన 10 ఏళ్లలో ఏనాడూ తెలంగాణ ప్రాజెక్టులు అప్పగించలేదని అన్నారు. ప్రాజెక్ట్‌లు మాకు అప్పగించాలని లేదంటే మేమే నోటిఫై చేస్తామని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ శకావత్ నన్ను బెదిరించారు. కావాలంటే తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెట్టుకో... నా ప్రభుత్వాన్ని రద్దు చేస్తా... తెలంగాణకు అన్యాయం చేస్తా అంటే అస్సలే ఊరుకోను.. ప్రాజెక్టులు అప్పగించే ప్రసక్తే లేదని ఆనాడే చెప్పిన. నన్ను వ్యక్తిగతంగా, బీఆర్ఎస్ పార్టీని కొత్త సీఎం ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారు.

నల్లగొండ నుంచే మా ఉద్యమం

ఎవరు అడ్డువచ్చినా సభ జరిపితీరుతాం
ఎస్సీ మాటలను లెక్కచేయబోం
మాజీమంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి6(జనంసాక్షి): నల్గొండ నుంచి మరో ఉద్యమానికి పూనుకుంటున్నామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. 13వ తేదీన నల్గొండ కేంద్రంలో భారీ బహిరంగ సభ ఉంటుందని వెల్లడించారు. నల్గొండ ఎస్పీ మాటలను తాము పట్టించుకోమని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పిన మాటలనే ఎస్పీ చెప్పారని గుర్తుచేశారు. కోమటిరెడ్డి గురువు దివంగత సీఎం వైఎస్సారే తమను ఏం చేయలేక పోయారని అన్నారు. కాంగ్రెస్ మెడలు వంచి కేసీఆర్ తెలంగాణ తెచ్చారని తెలిపారు. అలాంటి కేసీఆర్‌కు ఏం చేయాలో తెలుసునని అన్నారు. నల్గొండ సభ జరిగి తీరుతుందని తేల్చిచెప్పారు. కోర్టుకు వెళ్లయినా అనుమతి తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పార్టీ కీలక నేతలతో తెలంగాణ భవన్‌లో మంగళవారం నాడు సమావేశం అయ్యారు. ఈ సమావేశం దాదాపు రెండు గంటల పాటు సాగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సంబంధించిన విషయాలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మీడియాకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేఆర్ఎంబీ సమావేశాన్ని చాలా తేలికగా తీసుకుందని చెప్పారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకు అప్పగిస్తామని రేవంత్ ప్రభుత్వం ఒప్పుకోవడం రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని చెప్పారు. చేసిన తప్పుకు సీఎం రేవంత్ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని కోరారు. కృష్ణా నీటి వాటాను తేల్చే దాకా తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. తమ పోరాటం ఒక్క నల్గొండకు పరిమితం కాదని.. తెలంగాణలో గడప గడపకు తీసుకెళ్తామని.. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరిస్తామని తెలిపారు. రేవంత్ ప్రభుత్వ అనాలోచితంగా చేసిన తప్పిదం వల్ల తాగు నీరు, విద్యుత్ ఉత్పత్తికి కేఆర్ఎంబీ దయా దాక్షిణ్యాల మీద ఆధార పడాల్సి వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పాలన వల్ల కృష్ణా నీటిని కృష్ణార్పణం చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత బాధ్యతారహిత్యంగా ఉంటుందా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ నేతలు ప్రతిపక్షాలను తిట్టడమే ఎజెండాగా పెట్టుకుని ముందుకు వెళుతున్నారని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు.

రిలేషన్‌షిప్‌పై రిజిస్ట్రేషన్ తప్పనిసరి

– యువతీయువకుల విచ్చలవిడి కాపురంపై ఉత్తరాఖండ్ కొరడా

డెహ్రాడూన్(జనంసాక్షి):ప్రస్తుతం మన దేశంలో పాశ్చాత్త సంస్కృతి విస్తృతంగా వ్యాపిస్తోంది. ఇప్పటికే దుస్తుల దగ్గర నుంచి జీవనవిధానం వరకు.. చాలా మార్పులొచ్చాయి. యువతీ యువకులైతే.. పెళ్లిళ్లపై పెద్దగా ఆసక్తి చూపించట్లేదు. సహజీవనం చేసేందుకే మొగ్గు చూపుతున్నారు. ఈ బంధంలో తమకు ఇష్టం వచ్చిన వ్యక్తితో నచ్చినట్టుగా జీవించొచ్చు కాబట్టి.. తల్లిదండ్రుల అభిప్రాయాల్ని సైతం లెక్క చేయకుండా లివ్-ఇన్ రిలేషన్‌షిప్ ట్రెండ్‌ని అనుసరిస్తున్నారు. దీంతో మన భారత సంస్కృతి దెబ్బతింటోందన్న ఉద్దేశంతో, యువతలో మార్పు తీసుకురావడం కోసం సహజీవనంపై ఉత్తరాఖండ్ కొన్ని కీలక నిబంధనల్ని తీసుకొచ్చింది. మంగళవారం యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ) బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పుష్కర్ సింగ్ ధామ్ సర్కార్.. లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ బిల్లు ప్రకారం.. ఎవరైతే లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్నారో, అలాగే ఎవరైతే సహజీవనం చేయాలని ప్లాన్ చేస్తున్నారో వాళ్లు తమ రిలేషన్‌ని జిల్లా అధికారుల వద్ద తప్పకుండా రిజిష్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ సహజీవనం చేయాలనుకునే వారి వయసు 21 ఏళ్ల కంటే తక్కువగా ఉంటే.. వారి బంధానికి తల్లిదండ్రుల సమ్మతి కచ్చితంగా అవసరం అవుతుంది. ఈ నిబంధనల్ని తప్పకుండా పాటించాల్సిందేనని, లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని ఈ బిల్లు హెచ్చరించింది. ఎవరైతే నిబంధనల్ని పాటించరో వాళ్లు ఆరు నెలల జైలు శిక్షను ఎదుర్కోవాలి, లేదా రూ.25 వేలు జరిమానా కట్టాలి. కొన్ని సందర్భాల్లో ఈ రెండు శిక్షలు కూడా అమలవ్వొచ్చని ఈ బిల్లు చెప్తోంది. అంతేకాదు.. తమ బంధాన్ని రిజిష్టర్ చేసుకోకుండా ఒక నెల లేదా అంతకంటే ఎక్కువ కాలం సహజీవనం చేసిన వాళ్లకు కూడా శిక్ష తప్పదు. మూడు నెలల వరకు జైలు శిక్ష లేదా రూ. రూ. 10,000 జరిమానా లేదా రెండూ విధించబడ తాయి. ఒకవేళ తప్పుడు స్టేట్‌మెంట్ ఇస్తే.. మూడు నెలల జైలు లేదా రూ.25 వేలు జరిమానా లేదా రెండూ శిక్షలూ ఎదుర్కోవాల్సి వస్తుందని యూసీసీ బిల్లులో పొందుపరిచారు. ఒకవేళ సహజీవనంలో మనస్పర్థలు ఏర్పడి తన పార్ట్నర్ నుంచి విడిపోయినా, తనకు అన్యాయం జరిగిందని భావించినా.. సదరు మహిళలు కోర్టును ఆశ్రయించవచ్చు. మెయింటెనెన్స్ ÷-లకెయిమ్ చేయడానికి అర్హత కూడా పొందుతారు. లివ్-ఇన్ రిలేషన్‌షిప్ ఉన్నప్పుడు ఆ జంటకు బిడ్డ పుడితే.. అప్పుడు ఆ బిడ్డను ఆ జట చత్తబద్ధమైన బిడ్డగా ప్రకటిస్తారు. అయితే.. ఈ యూసీసీలో సహజీవనం రిజిస్ట్రేషన్‌కు కొన్ని మినహాయింపులు కూడా ఉన్నాయి. భాగస్వాములు నిషేధిత సంబంధంలో ఉంటే.. వారి మధ్య లైవ్-ఇన్ బంధం నమోదు చేయబడదు. భాగస్వామ్యుల్లో ఒక మైనర్ అయితే.. వారి బంధం చల్లదు. వ్యక్తుల్లో ఒకరు పెళ్లి చేసుకున్నా.. ఇతర వ్యక్తులతో లివ్-ఇన్ రిలేషన్‌లో ఉన్నా.. ఆ బంధం రిజిష్టర్ చేయబడదు. ఒక భాగస్వామి సమ్మతి లేకుండా సహజీవనం కోసం బలవంతం చేసినా.. ఆ బంధం కూడా తిరస్కరించబడుతుంది. ఒకవేళ లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌ను ముగించాలని అనుకుంటే.. అప్పుడు రద్దు ప్రకటన కాపీని ఇవ్వాల్సి వస్తుంది. మొత్తంగా చెప్పాలంటే.. సహజీవనాన్ని కూడా పెళ్లి తరహాలోనే చట్టబద్ధం చేయాలన్నదే ఈ బిల్లు ఉద్దేశమని తెలుస్తోంది.

బాణసంచా పరిశ్రమలో భారీ పేలుడు

మంటలను అదుపు చేస్తున్నాయి.ఈ ఘటన బైరగర్ పట్టణంలోని మగర్ధ రోడ్డులో అక్రమంగా నిర్వహిస్తున్న బాణసంచా ఫ్యాక్టరీలో మంగళవారం ఉదయం 11:30 గంటల సమయంలో జరిగింది. పేలుడు అనంతరం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ భారీ పేలుడు ధాటికి చుట్టుపక్కల ఉన్న ఇళ్లు, దుకాణాల కిటికీల అద్దాలు కూడా పగిలిపోయాయని స్థానికులు తెలిపారు. అలానే, పేలుడు తీవ్రతకు పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చినట్లు స్థానికులు వెల్లడించారు.

మృతుల కుటుంబాలకు పరిహారం

బాణసంచా పేలుడు ఘటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అధికారులను ఆరా తీశారు. అగ్నిప్రమాద బాధితులకు చికిత్స అందించేందుకు ఇందౌర్, భోపాల్‌లోని ఆస్పత్రులతో పాటు ఎయిమ్స్‌లో ఏర్పాట్లు చేయాలని సూచించారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. "ఘటనాస్థలికి 50 అంబులెన్స్?లను పంపారు. మంత్రి ఉదయ్ ప్రతాప్ సింగ్, హోంగార్డ్ డీజీ అరవింద్ తో పాటు 400 మంది పోలీసు అధికారులు అక్కడి వెళ్లారు. మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తాం. క్షతగాత్రులకు ఉచితంగా చికిత్స అందిస్తాం" అని సీఎం మోహన్ యాదవ్ ప్రకటించారు.ఈ ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్? వేదికగా స్పందించారు. మృతులకు సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాని అన్నారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందన్నారు

నెలాఖరున ముంబయిలో 'ఇండియా' భారీ ర్యాలీ

దిల్లీ(జనంసాక్షి): ఈ నెలాఖరున ముంబయిలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించేందుకు ప్రతిపక్ష ఇండియా కూటమి సన్నాహాలు చేస్తుంది. భాజపాకు వ్యతిరేకంగా ప్రతిపక్ష బలాన్ని, తమ ఐక్యతను చూపేందుకే భారత కూటమి ఉమ్మడి ర్యాలీకి ప్రణాళికలు వేస్తోంది.వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, ఆప్, డీఎంకే, తృణమూల్, ఇతర ప్రతిపక్ష పార్టీలు కలిసి గత ఏడాది భారత కూటమిని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.ఇండియా కూటమి పెద్దఎత్తున చేపట్టబోయే ఈ ర్యాలీలో కీలక నేతలు ఎవరెవరు పాల్గొంటారనేది ఇంకా ప్రకటించలేదు. కాగా ఇటీవల బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఇండియా కూటమిని వీడి అధికార భాజపాతో జట్టు కట్టారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రపైనా మమత విమర్శలు చేశారు.

గ్రూప్ -1 అభ్యర్థులకు శుభవార్త

తాజా నిర్ణయంతో గ్రూప్-1 పోస్టుల సంఖ్య 563కి చేరాయి. 2022 ఏప్రిల్ లో 503 పోస్టులకు టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ సమయంలో 3,50,000 మంది దరఖాస్తు చేసుకున్నారు. 2022 అక్టోబర్‌లో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించగా.. 2,80,000 మంది హాజరయ్యారు. అయితే, ప్రిలిమ్స్ ఫలితాలు విడుదలైనా.. పేపర్ లీకేజ్ కారణంగా ఆ పరీక్ష రద్దైంది. దాంతో 2023 జూన్‌లో మళ్లీ పరీక్షలు నిర్వహించారు. దీనిపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించగా.. పరీక్షల నిర్వహణలోని లోపాల నేపథ్యంలో పరీక్షలను రద్దు చేయాలని కోర్టు తీర్పునిచ్చింది. మరోవైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించింది. కానీ, కోర్టులో ఇంత వరకు వాదనలు జరుగలేదు.

మూసీ రివర్ ఫ్రంట్‌పై పలు కంపెనీల ఆసక్తి

రోడ్డు, సిటీ చుట్టూ రాబోయే రైలు మార్గాల విస్తరణతో రాబోయే రోజుల్లో హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని అన్నారు. వాటికి అనుగుణంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్మెంట్ నమూనాలు రూపొందించాలని సూచించారు. మెయిన్ హార్ట్ గ్రూప్ సీఈవో ఒమర్ షహజాద్, సురేష్ చంద్ర తో పాటు ప్రతినిధి బృందం సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్మెంట్ అథారిటీ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్, మూసీ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ అమ్రాపాలి ఈ భేటీలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి పెద్దపల్లి ఎంపీ

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ నేతలు మల్లు రవి, హస్తం పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు. అందరి సమక్షంలో ఎంపీ వెంకటేష్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు వేణుగోపాల్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరికొంతమంది వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం వెంకటేష్ పెద్దపల్లి ఎంపీగా ఉన్నారు. ఆయనతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ నేత మన్నె జీవన్ రెడ్డితోపాటు పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత.. పార్లమెంట్ ఎన్నికలపై బీఆర్ఎస్ దృష్టి పెట్టింది. మెజార్టీ లోక్‌సభ స్థానాలు గెలుచుకోవాలని బలమైన అభ్యర్థులను బరిలో దింపాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఇందులో భాగంగా పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్‌ను మారుస్తారన్న చర్చ పార్టీలో మొదలైంది.

భారత ఇంధన రంగంలోకి భారీ పెట్టుబడులు

భారత్ పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోందని వెల్లడించారు. 2045 నాటికి దేశ ఇంధన అవసరాలు రెట్టింపవుతాయన్నారు. ప్రపంచంలో భారత్ మూడో అతిపెద్ద ముడిచమురు, ఎల్‌పీజీ వినియోగదారు అని గుర్తుచేశారు. అలాగే ఎల్ఎన్‌జీ వినియోగంలో నాలుగో స్థానంలో ఉందని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం కొనసాగుతున్నప్పటికీ.. భారత్ మాత్రం దాన్ని సమర్థంగా ఎదుర్కోగలిగిందని మోదీ అన్నారు. పైగా గత రెండేళ్లలో పెట్రోల్, డీజిల్ ధరల్ని తగ్గించినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల వల్ల దేశీయ సహజవాయువు ఉత్పత్తి పెరుగుతోందన్నారు. భారత ఇంధన వినియోగంలో గ్యాస్ వాటాను 2030 నాటికి 15 శాతానికి పెంచుతామన్నారు. గత పదేళ్లలో పెట్రోల్‌లో ఇథేనాల్ వాటాను 1.5 నుంచి 12 శాతానికి పెంచామన్నారు. 2025 నాటికి దాన్ని 20 శాతానికి చేర్చుతామని తెలిపారు.ప్రపంచ ఉద్గారాల్లో భారత్ వాటా నాలుగు శాతమేనని గుర్తుచేశారు. 2070 నాటికి శూన్య ఉద్గారాల స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా నిర్దేశించు కున్నట్లు గుర్తు చేశారు. ఇటీవల ప్రకటించిన సూర్యోదయ యోజనలో భాగంగా ఇళ్లల్లో అదనంగా ఉత్పత్తయ్యే విద్యుత్తును గ్రిడ్‌కు అనుసంధానం చేస్తామని ప్రకటించారు.

టీఎస్ ఈఏపీసెట్ షెడ్యూలు విడుదల

ఎగ్జామ్ నిర్వహించనున్నారు. అలాగే మే 12న అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ప్రవేశ పరీక్ష జరగనుంది. ఉన్నత విద్యామండలి ఇటీవలే ఎంసెట్ పేరును ఈఏపీసెట్‌గా మార్చిన సంగతి తెలిసిందే. జేఎన్టీయూ హైదరాబాద్ పరీక్షలు నిర్వహించనుంది. ఇతర ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూలు ఇలా..ఉన్నాయి.టీఎస్ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 6న నిర్వహించనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరీక్ష జరగనుంది. బీఈడీ కోర్సులో ప్రవేశాలకు ఉద్దేశించిన టీఎస్ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష మే 23న జరగనుంది. నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఈ పరీక్షను నిర్వహించనుంది. రాష్ట్రంలోని లా కాలేజీల్లో 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే 'టీఎస్ లా సెట్ 2024 పరీక్షను జూన్ 3న నిర్వహించనున్నారు. అదే విధంగా పీజీ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎల్ఎల్ఎం ఎంట్రెన్స్ టెస్టును కూడా అదేరోజు నిర్వహించనున్నారు. లాసెట్, పీజీ ఎల్‌సెట్‌లను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్దేశిరచిన 'టీఎస్ ఐసెట్' ప్రవేశ పరీక్షను జూన్ 4, 5 తేదీల్లో నిర్వహించనున్నారు. కాకతీయ యూనివర్సిటీ నిర్వహణలో ఈ కామన్ ఎంట్రెన్స్ టెస్టు జరగనుంది. ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సుల్లో ప్రవేశం కోసం ఉద్దేశించిన టీఎస్ పీజీఈసెట్ పరీక్ష జూన్ 6 నుంచి 8 వరకు నిర్వహించనున్నారు. హైదరాబాద్ జేఎన్టీయూ పరీక్ష నిర్వహించనుంది. బీపీఎడ్, డీపీఎడ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే 'టీఎస్ పీఈసెట్' పరీక్షను జూన్ 10 నుంచి 13 మధ్య నిర్వహించ నున్నారు. శాతవాహన యూనివర్సిటీ పరీక్ష నిర్వహణ బాధ్యతలు చేపట్టింది.

హైదరాబాద్ సహా 17 ఎంపీ స్థానాలు లక్ష్యం

అసెంబ్లీ ఎన్నికల్లో లక్షలాది బోగస్ ఓట్లు పడ్డాయి : బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 06 (జనంసాక్షి) : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను సాధించడమే బీజేపీ లక్ష్యమని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ తమ జాగీరని ఎంఐఎం భావిస్తోందని, పాతబస్తీలోని హిందువులంతా ఓటు బ్యాంకుగా మారి బీజేపీని గెలిపించబోతున్నారని తెలిపారు. మంగళవారం రోజు కరీంనగర్ లోని 48వ డివిజన్ లోని బ్రాహ్మణవాడలో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం 58వ డివిజన్ లో ఎంపీ లాడ్స్ నిధులకు సంబంధించి రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యంగా పనిచేస్తోందని ఇప్పటి వరకు హైదరాబాద్ ఎంఐఎం జాగీరని భావించారని కానీ పాతబస్తీలోనూ హిందువులంతా ఓటుబ్యాంకుగా మారబోతున్నరని హైదరాబాద్ పై కాషాయ జెండాను ఎగరేయబో తున్నమన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ సహా రాష్ట్రంలో లక్షలాది భోగస్ ఓట్లున్నట్లు ఆధారాలు సేకరించామని అట్లాగే పెద్ద ఎత్తున ఓట్లు కూడా గల్లంతయ్యయని ఓటర్లను సుదూర ప్రాంతాల్లోని పోలింగ్ బూత్లకు కేటాయించడంతో ఓటింగ్ శాతం కూడా తగ్గిందని వీటికి సంబంధించి బీజేపీ నేతలు మర్రి శశిధర్ రెడ్డి, ఆంటోనీరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బ్రుందం అన్ని ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. దీనికితోడు కొత్త ఓటర్లను నమోదు చేయిస్తున్నామని రాష్ట్రంలోని ప్రజలంతా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఒక నిర్ణయానికి వచ్చారు. అన్ని సర్వేలు, జాతీయ మీడియా సంస్థలు సైతం బీజేపీ తెలంగాణలో అత్యధిక సీట్లను గెలవబోతోందని నివేదికలు ఇచ్చాయని తెలిపారు. అయోధ్య దర్శనానికి వెళ్లే భక్తుల కోసం రైల్వే శాఖ ప్రత్యేకంగా రైళ్లను ప్రకటించిందని బీజేపీకి సంబంధం లేదు. భక్తులు అయోధ్య వెళ్లి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే రైలు ప్రయాణం సహా అన్ని రకాల వసతి సౌకర్యాలను కల్పిస్తూ భక్తులను ఒక్కో పార్లమెంట్ సెగ్మెంట్ నుండి రైళ్లను ప్రత్యేకంగా వేసిందన్నారు.గావ్ ఛలో అభియాన్ లో భాగంగా ప్రతి నాయకుడు ఒక్కో గ్రామానికి వెళ్లి పల్ల

నిధులేమో పక్కదారి.. విధులేమో గాడితప్పి..

- మిషన్ భగీరథ ట్యాంకుల్లో శుభ్రతలేమి!
- రోగాల బారిన పడుతున్న గ్రామీణ ప్రజలు

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : జిల్లా ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించే లక్ష్యంతో గ్రామాల్లోని రక్షిత మంచినీటి ట్యాంకులకు కనెక్షన్లు ఇచ్చారు. సర్పంచులకు బిల్లులు రాలేదని, నిధులు లేవని నెలల తరబడి ట్యాంకులను శుభ్రం చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేస్తుండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు సర్పంచుల పదవీకాలం ముగిసింది. ప్రత్యేక అధికారుల రక్షత మంచినీటి ట్యాంకులను శుభ్రం చేస్తారని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజారోగ్యం గాడి తప్పక ముందే జిల్లాలోని రక్షిత మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయాలని డిమాండ్ వినిపిస్తోంది.

జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండలం డబ్బా గ్రామంలో ట్రీట్మెంట్ ప్లాంట్ నెలకొల్పారు. ఇక్కడి నుంచి కోరుట్ల, జగిత్యాల,ధర్మపురి నియోజకవర్గాల ప్రజలకు మిషన్ భగీరథ నీరందుతుంది డబ్బా గ్రామం నుంచి నియోజకవర్గాలకు 1276 కిలోమీటర్ల మెయిన్ పైప్ లైన్ వేశారు. ప్రతిరోజు 9.7 కోట్ల మిలియన్ లీటర్ల నీటిని సరాఫరా చేస్తారు. డబ్బా ట్రీట్మెంట్ ప్లాంట్లో క్లోరినేషన్ తో సరఫరా అయ్యే నీరు కొన్ని కిలోమీటర్లు ప్రయాణించగానే క్లోరినేషన్ కోల్పోతుంది. దీంతో మళ్లీ క్లోరినేషన్ చేయడం కోసం గ్రామాల్లో ఉన్న రక్షిత మంచినీటి ట్యాంకులకు మిషన్ భగీరథ నీరును ఎక్కిస్తున్నారు. జిల్లాలోని 487 గ్రామాల్లోని 921 రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ట్యాంక్ ల ద్వార మిషన్ భగీరథ నీరందుతుంది. నెలల తరబడి మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయకపోవడంతో కేవలం డబ్బా ట్రీట్మెంట్ ప్లాంట్లో క్లోరినేషన్ గురైన నీటిని జిల్లా ప్రజలు తాగుతున్నారు. రక్షిత మంచినీటి ట్యాంకులు నెలల తరబడి శుభ్రం చేయకపోవడంతో ఫంగస్‌లాంటి వాటితో నిండిపోయిందని గతంలో సర్పంచులకు ఎన్నిసార్లు చెప్పినా నిధులు లేవని

దాటవేస్తూ వచ్చారని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 487 గ్రామాల్లో 3వేల 248 కిలోమీటర్ల ఇంటర్నల్ పైప్ లైన్ తో 2,లక్ష ల 66 వేల 105 ఇండ్లకు మిషన్ భగీరథ నిరంధిస్తున్నారు. మరికొన్ని గ్రామపంచాయతీలో అరకురగా క్లీనింగ్ చేపట్టిన వీటిని పర్యవేక్షించే అధికారులు కరువయ్యారు. ట్యాంకులు ప్రారంభించే సమయంలో ఆర్భాటాలు చేసిన వాటిపై పూర్తి నియంత్రణ కరువైంది. జిల్లా ప్రజలకు మంచినీరు అందించాల్సిన ప్రాథమిక నిబంధనలు కూడా పాటించడం లేదని విమర్శలున్నాయి.

నిబంధనలు ఇలా..

రక్షిత నేటి ఓవరాట్ ట్యాంకులను ప్రతినెల 15 నుంచి 30 రోజుల్లో శుభ్రం చేయాల్సి ఉంది. పంచాయతీ కార్యదర్శి లాగ్ బుక్ ఒకటి పెట్టుకోవాలి. థాంక్స్ శుభ్రం చేసిన తేదీని మళ్లీ శుభ్రం చేయాల్సిన తేదీని విధిగా రాయించాలి. ట్యాంకును ఆ నెలలో శుభ్రం చేసినట్లు అంగన్వాడి వర్కరు ఏఎన్ఎం పంచాయతీ కార్యదర్శి విధిగా సంతకాలు చేయాలి. కానీ ట్యాంకర్ ను శుభ్రం చేసినట్లు కొన్నిచోట్ల పంచాయతీ సర్పంచులు వీటితో సంతకాలు చేయించారన్న విమర్శలు ఉన్నాయి. మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయడానికి వచ్చే నిధులు సర్పంచ్ ఇతర అవసరాలకు ఉపయోగించినట్లు తెలుస్తుంది. ప్రతి పంచాయతీ పరిధిలో 20 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి ఓపెన్ లెవెల్ మోతాదుకు మించకుండా బ్లీచింగ్ చేయాలి. ప్రతి వారం పక్షం రోజులకు ఒకసారి క్లోరినేషన్‌లో భాగంగా వీటిని కెమికల్ లేదా బ్లీచింగ్ వేయాలి. క్షేత్రస్థాయిలో ఇవి జరగడం లేదు వీటితో పాటు అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైంది

ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేక డ్రైవ్

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7వ తేదీ నుంచి రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ పై ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నాం. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలో ఓరే ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేస్తాం.

– ఓ దేవరాజ్, జిల్లా పంచాయతీ అధికారి

గజినీలయ్యారా? పచ్చబొట్లు వేయించాలా?

- జిల్లా స్థాయి అధికారులపై కలెక్టర్ సీరియస్

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : మతిమరుపులో గజనీలను తలపిస్తున్నారు. పచ్చబొట్లు వేయించమంటారా? జిల్లా అధికారులపై కలెక్టర్ యాస్మిన్ భాష సీరియస్ అయ్యారు. ప్రతి సోమవారం అందరికీ బొట్టు పెట్టి చెప్పాలా ప్రజావాణి కి హాజరు కాకుండా తమ సహాయకులను పంపడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో పండుతున్న పంటలపై సమగ్రమైన అవగాహన లేకుండా అప్పగించిన బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించడం లేదన్నారు. ఇటీవలే మంత్రి దామోదర రాజనర్సింహ ధర్మపురి పర్యటనలో భాగంగా జిల్లాలో సిజేరియన్ ఆపరేషన్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని వాటిని కచ్చితంగా తగ్గించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించిన ఇప్పటివరకు చలనం లేదన్నారు. జిల్లాలో రైతులు పండిస్తున్న పంటలకు ప్రభుత్వం తరఫున ఎలాంటి ఫ్యాక్టరీ ఫుడప్రాసేసింగ్ యూనిట్లు పెట్టచో వాటిపై అధ్యయనం చేసి ఒక నివేదిక ఇవ్వాలని సూచించారు. ఆ పని కూడా చేయడం లేదని అధికారులను మందలించారు. ప్రజావాణికి సహాయకులను పంపి జిల్లా అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సోమవారం ప్రజావాణికి సివిల్ సప్లై. అధికారి ఆలస్యంగా రాగా జిల్లా సహకార విభాగానికి ఇన్చార్జి అధికారిని పంపారు పంచాయతీరాజ్డి, డి టీ సి పి,మున్సిపల్ విభాగాల్లో సహాయకులు హాజరయ్యారు. వీరి వద్ద నుండి సంజాయిషీ తీసుకొని సంతృప్తికరంగా లేకపోతే మెమోలు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు . జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పై అసహనం వ్యక్తం చేశారు. విద్యాశాఖ పనితీరు కూడా మెరుగుపరుచుకోవాలని సూచించారు జిల్లాలో60ప్రభుత్వ విభాగాలు ఉండగా ప్రతి

సోమవారం ప్రజావాణికి సహాయకులు హాజరవుతున్నట్లు ఇకపై చెల్లదని హెచ్చరించారు.

కలెక్టర్ తీరుపై అధికారులు అంతర్మధనం!

కలెక్టర్ అధికారులపై సీరియస్ కావడంతో అధికారుల్లో అంతర్ మదనం మొదలైంది. అత్యవసర ఫైల్స్ ఉంటే క్యాంప్ ఆఫీస్‌లోకి అనుమతి లేదని. ఎప్పుడు కార్యాలయంలో ఉంటారో తెలియదని ఎలా వివరించాలో కూడా అవకాశం ఇవ్వరని కొంతమంది జిల్లా స్థాయి అధికారులు బహిరంగంగానే చెప్తున్నారు. పెత్తనం చెలాయించడం ఒకటే సరికాదని మార్గదర్శనం కూడా చేయాలని మరి కొంత మంది అధికారులు మనసులో మాట ఆఫ్ దీ రికార్డు అంటూ చెబుతున్నారు. ఎప్పుడు ఎలా ఉంటారో ఎప్పుడు మందలిస్తారో కొన్ని సందర్భాల్లో అకారణంగా సీరియస్ అవుతారని నిరసన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని విభాగాల అధికారులను ప్రతిరోజు తిట్టడమే పనిగా పెట్టుకున్నారని. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీంతో అధికారులకు కలెక్టర్‌కు మధ్య పోసగడం లేదనేది స్పష్టమవుతుంది.

టీఆర్‌నగర్ సమస్యలు పరిష్కరిస్తాం

- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, జగిత్యాల పట్టణంలోని టీఆర్‌నగర్ డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని టి ఆర్ నగర్ లో పలు అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్‌నగర్‌లోని అర్బన్ కాలనీ లో డ్రైనేజీ వీధి దీపాలు తాగునీరు సమస్య పరిష్కారం అయ్యే విదంగా చూడాలని అధికారులకు సూచించారు. జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ వార్డులలో టీఆర్‌నగర్ రెండు 47, 48 వార్డులు అభివృద్ధిలో వెనుకబడి ఉన్నాయని గతంలో టి ఆర్ నగర్ గ్రామపంచాయతీలు నూతనంగా మున్సిపల్ లో కలవడంతో 47, 48 వార్డులుగా రూపొందాయి అని

అన్నారు.మున్సిపల్ అనుమతులతో నిర్మాణం చేపడుతున్న గృహాలకు పౌర సరఫరా సదుపాయాలు అందించాలి అని అధికారులకు సూచించారు.అధికారులకు టీఆర్ నగర్ అర్బన్ కాలనిలో డ్రైనేజీ పనులకు అంచనా వ్యయం రూపొందించాలి వర్ష కాలం లోపు పనులు పూర్తి కావాలని అధికారులకు సూచించారు ఇండ్లు లేని నిరుపేదలు అర్హులు అందరికి ఇండ్ల నిర్మాణం చేపడతాం అని తెలిపారు.వచ్చే నెల నుండి అర్హులు అందరికీ 500 రూపాయలకు సిలిండర్ 200 యూనిట్ల లోపు విద్యుత్ ఉచిత పథకాలు అమలు అవుతాయని తెలిపారు.2016 పింక్షన్ 4000 రూపాయలు ఉగాది నుండి వస్తాయి అని తెలిపారు2014 తర్వాత ప్రావిడెంట్ ఫండ్ కట్ అయినవారికి పెన్షన్ రావడంలేదని కాంగ్రెస్ ప్రభుత్వం 2014 తర్వాత ప్రావిడెంట్ ఫండ్ కట్ అయిన వారికి కూడా 4000 రూపాయల పెన్షన్ ఇస్తామని తెలిపారు.అధికారులకు టీఆర్ నగర్ డ్రైనేజీ వీధి దీపాలు తాగునీటి సమస్య పలు అభివృద్ధి పనులపై అంచనా వ్యయాన్ని రూపొందించాలని సూచించారు.టి ఆర్ నగర్ లో పూర్తికాని పలు కుల సంఘ భవనాలకు నిధులు కేటాయించారు.టి ఆర్ నగర్ లోని గురు నానక్ స్వామి కమ్యూనిటీ నిధులు మంజూరు చేశారు.

మొదట టి ఆర్ నగర్ అర్బన్ కాలనీలో డ్రైనేజీ వీధి దీపాలు తాగునీటి సమస్య అంచనా వ్యయాన్ని రూపొందించి వర్షాకాలంలోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

వేములవాడలో తిరుమల తరహాలో
వీఐపీ బ్రేక్ దర్శనం ఏర్పాటు చేయాలి

- సాధారణ భక్తులకు ఇబ్బందులు కలగవద్దు
- విఐపి బ్రేక్ దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయండి
- వీలైతే శివరాత్రి జాతరలోగానే ఏర్పాట్లు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి/ వేములవాడ ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : మార్చి నెలలో రానున్న మహాశివరాత్రి జాతర విజయవంతంకు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందించాలని,ఆధ్యాత్మికత ఉట్టిపడేలా, భక్తిభావం ఉట్టిపడేలా మహా శివరాత్రికి న్యూ గ్రాండ్ లుక్ తలపించేలా ఏర్పాట్లు ఉండాలని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆధ్వర్యంలో

ఆలయ ఓపెన్ స్లాబ్ పై నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సాధారణ భక్తుల దర్శనలకు ఇబ్బందులు కాకుండా తిరుమల తరహాలో విఐపి బ్రేక్ దర్శనంకు ఏర్పాట్లు చేయాలనీ ఆలయ అధికారులకు సూచించారు.విఐపి బ్రేక్ దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి ప్రతి రోజూ ఉదయం,సాయంత్రం గంట చొప్పున విఐపిలకు బ్రేక్ దర్శనానికి అవకాశం ఇవ్వాలన్నారు. వీఐపీ బ్రేక్ దర్శనానికి సాధ్యాసాధ్యాలపై ఆలయ అధికారులు క్షేత్ర అధ్యయనం చేయాలన్నారు. వీలైతే శివరాత్రి జాతరలోగానే బ్రేక్ దర్శనంనకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా, భక్తీభావం ఉట్టిపడేలా మహా శివరాత్రికి న్యూ గ్రాండ్ లుక్ తలపించేలా, భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. భక్తుల కోసం తెల్లని వస్త్రంతో కూడిన చలువ పందిళ్ళు వేయాలని ఆలయ అధికారులకు సూచించారు. ప్రస్తుతం భక్తుల కోసం రెండు క్యూ లైన్ల సిస్టం ఉన్న దృష్ట్యా విఐపిల కోసం మూడో క్యూ లైన్ శివరాత్రి లోగా ఏర్పాటు చేయాలని చెప్పారు. బద్ది పోచమ్మ వద్ద కూడా భక్తులకు త్రాగునీరు, కూర్చునేందుకు కుర్చీలను,పందిల్ల సౌకర్యం కల్పించాలన్నారు. గతంలో జోన్ ల స్థానంలో మానిటరింగ్ పెంచేందుకు పిన్ పాయింట్ లొకేషన్ లుగా విభజించి ప్రతీ పాయింట్లో ఒక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలన్నారు. ఒక యూనిట్ చొప్పున తీసుకొని దానికి ఒక ఇంచార్జి నియమించి దాని నిర్వహణపై పర్యవేక్షణ ఉంచాలన్నారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ మహా శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సౌకర్యాలు కల్పించాలని ఛైర్మన్, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.

పలిమెల ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరణకు
ప్రతిపాదనలు రూపొందించాలి

- నీటిపారుదల ఇంజనీర్లను ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) : మంథని నియోజక వర్గం పరిధిలోని పలిమెల ఎత్తిపోతల పథకం పునరుద్ధరించి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే దిశగా అవసరమైన పనుల ప్రతిపాదనలు రూపొందించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. సోమవారం రాత్రి పలిమెల మండల కేంద్రంలో పల్లెనిద్ర నిర్వహించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంగళవారం ఉదయం వివిధ గ్రామాల ప్రజల నుంచి వారి సమస్యల పై దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం పలిమెల ఎత్తిపోతల పథకం పై మంత్రి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో 6 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 900 ఎకరాలకు పైగా ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా ఐడిసి ద్వారా పలిమెల ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ట్రయల్ రన్ పూర్తి చేశామని, తర్వాత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని, రైతులకు ఆశించిన ఫలితం లభించలేదని మంత్రి తెలిపారు. ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వంలో పలిమెల రైతులకు సాగునీరు అందించే దిశగా ఐడిసి ద్వారా పలిమెల ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని, దీనికి అవసరమైన ప్రతిపాదనలను తయారు చేయాలని మంత్రి ఇంజనీర్లను ఆదేశించారు. అంబట్టిపల్లి కింది వరకు సాగునీరు అందించే విధంగా మరో నీటి సోర్స్ కోసం ప్రయత్నించాలని, చిన్న సన్న కారు రైతులకు ప్రయోజనం కలిగించే విధంగా ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించి, ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని, ప్రాధాన్యత క్రమంలో ఆ పనులకు నిధులు మంజూరు చేసి త్వరితగతిన రైతులకు ఫలాలు అందే విధంగా కృషి చేస్తానని మంత్రి పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన

పలిమల మండల కేంద్రంలో 65 లక్షల రూపాయల నిధులతో సమీకృత మండల కార్యాలయాల భవనం, కోటి 43 లక్షలతో ప్రాదమిక ఆరోగ్య కేంద్రం, 32 లక్షలతో 2 అంగన్వాడి బిల్డింగ్ ల పనులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, నేటిపారుదల శాఖ ఈఈ తిరుపతి రావు , జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి సత్యం.. విద్యార్థుల గుండెల్లో నిత్యం

- తొలి జీతం విద్యార్థుల అల్పాహారానికి విరాళం
- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు

చొప్పదండి ,ఫిబ్రవరి 6 (జనం సాక్షి) : చొప్పదండి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులలో వారికి ప్రోత్సాహకరంగా అల్పాహారం అందించడం కోసం కరీంనగర్ జిల్లా కలెక్టర్ అమేలా సత్పతి కి తన మొదటి నెల జీతం నుండి 1,50,000 విరాళం ఇచ్చిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి చొప్పదండి, కాట్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. చొప్పదండి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ మాట్లాడుతూ తన మొదటి జీతంలో నుండి పెద్దమనసు తో పదవ తరగతి విద్యార్థుల అల్పాహారం కోసం ఒక లక్ష యాభై రూపాయలు విరాళంగా ఇచ్చి విద్యార్థులపై తనకున్న ప్రేమను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చాటుకున్నారని తెలిపారు . అదేవిధంగా కాట్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మోహన్ , పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ శ్రీ వెంకట రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గుర్రం రమేష్ గౌడ్ కౌన్సిలర్ మానస గంగయ్య గౌడ్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కడారి శంకర్ వ్యవసాయ సహకార సొసైటీ వైస్ చైర్మన్ ముద్దు మల్లేశం గౌడ్ మాజీ సర్పంచ్ మునగాల సుధాకర్ గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న ,సంబోజి సునీల్ ,నాయకులు మునిగాల చందు ,మావురపు రాములు, మాజీ సర్పంచ్ గుంటి మల్లయ్య, నిజనాపురం చందు ,పట్టణ కిసాన్ సెల్ బొడిగే తిరుపతి, కనుమల్ల రాజశేఖర్, గుర్రం హనుమంత రెడ్డి, కలపెల్లి కనకయ్య, నూనె చందు, మారు తిరుపతిరెడ్డి, పిట్టల వెంకటేష్, తోడేటి విద్యాసాగర్ , ఎలిగేటి సురేష్, జహంగీర్ కళ్యాణపు శ్రీనివాస్, మంద తిరుపతి పాల్గొన్నారు.

బంకుల్లో 'పెట్రో' మాయాజాలం!

ముస్తాబాద్ ఫిబ్రవరి 6 (జనం సాక్షి) : ముస్తాబాద్ మండల కేంద్రంలోని పలు పెట్రోల్ బంక్ కేంద్రాలలో మోసాలు జరుగుతున్నాయి ఎవరు కనిపెట్టలేక పోతున్నారు అధికారుల తనిఖీలు శూన్యం పెట్రోల్ నిత్యావసరంగా మారిపోయింది. ప్రతి ఇంట్లో ఒక వాహనం ఉంటోంది. దీంతో పెట్రోల్ లేదా డీజిల్ కొనుగోలు చేస్తుంటారు. అయితే పెట్రోల్ కొట్టించుకోవడానికి ప్రతి ఒక్కరూ బంకులకు వెళ్లాల్సిందే. కొన్ని పెట్రోల్ బంకులు న్యాయంగా పెట్రోల్ ను అమ్ముతూ డబ్బులు తీసుకుంటారు. కానీ కొందరు ట్రిక్స్ ప్లే చేసి అదనంగా వసూలు చేస్తున్నారు. ఇంకొందరు పెట్రోల్ పోసే మిషన్ లో ఏదో మాయ చేసి తక్కువ పెట్రోల్ పోసి ఎక్కువ డబ్బులు లాగేసుకుంటున్నారు. ఇంతకీ ఆ మోసం ఎలా జరుగుతుందో మీకు తెలుసా? అయితే కథనం పూర్తిగా చదవాల్సిందే..

వాహనాల వినియోగం రోజు రోజుకు పెరిగిపోతుండడంతో ప్రతిరోజు పెట్రోల్ బంకులు రద్దీగా ఉంటున్నాయి. కొన్నిప్రత్యేక రోజుల్లో క్యూలో ఉన్నా. పెట్రోల్ దొరకని పరిస్థితి. దీంతో కొందరు స్పీడ్ గా పెట్రోల్ వచ్చే విధంగా సెట్ చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల పెట్రోల్ మీటర్ తొందరగా పూర్తవుతుంది. కానీ వాహనాల్లో మాత్రం ఇంధనం కనిపించదు. ఇలా కొందరు వాహనాల్లో పెట్రోల్ పోసుకున్న కొద్దిదూరం వెళ్లగానే ఆయిపోయిన సంఘటనలు ఉన్నాయి. మరికొందరికి అనుకున్న మైలేజ్ రాకపోవడంతో పెట్రోల్ బంకులను నిలదీశారు.

అయితే కొన్ని పెట్రోల్ బంకు నిర్వాహకులు చేసే ట్రిక్ ఏంటంటే.. లీటర్ పెట్రోల్ పూర్తికావడానికి మీటర్ 5,10, 15 లను కలుపుతూ ముందుకు వెళ్లాలి. ఇలా తిరిగితే సాధారణంగా పెట్రోల్ పోస్తున్నారని అర్థం. కానీ 10,20,30 కలుపుతూ మీటర్ తిరిగితే మాత్రం ఇందులో మోసం ఉందని గ్రహించాలి. కొందరు ఇలా సెట్ చేసి తక్కువ పెట్రోల్ పోసి అనుకున్న విధంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అయితే ఇది ఎక్కువగా పాత పెట్రోల్ బంకుల్లో మాత్రమే జరుగుతుంది. దీనిపై అవగాహన ఉన్న వారు పెట్రోల్ బంకులను నిలదీస్తున్నారు. కానీ అవగాహన లేని వారు మాత్రం నష్టపోతున్నారు. పెట్రోల్ పోసుకునేటప్పుడు మీటర్ ఎలా తిరుగుతుందో గమనించాలి. అంతేకాకుండా పాత పెట్రోల్ బంకుల్లోకి కాకుండా అప్డేట్ అయిన పెట్రోల్ బంకుల్లోకి మాత్రమే పెట్రోల్ కొనుగోలు చేయడానికి వెళ్లాలి. పెట్రోల్ కొనుగోలు చేసేటప్పుడు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే బంకు నిర్వాహకులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలి.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
07 ఫిబ్రవరి 2024

ప్రతీకాత్మక చిత్రం

ముస్లింలు-బహుభార్యాత్వం

నేడు ముస్లిం సమాజం పట్ల అనేక అపోహలు వ్యాపించి ఉన్నాయి.వాటిలో బహుభార్యాత్వం ఒకటి.ముస్లింలు ఎన్ని వివాహాలైనా చేసుకోవచ్చని చాలామంది భావిస్తుంటారు.అది సత్యదూరం.కేవలం కొన్ని ప్రత్యేక సందర్భాలలో,అనేక నిబంధనలతో మాత్రమే అందుకు అనుమతి లభిస్తుంది.నాటి అరబ్ సమాజంలో ఇస్లాం వ్యాప్తి చెందక మునుపు స్త్రీ కి భద్రత ఉండేది కాదు.పురుషుడు చాలా పెళ్లిళ్ళు చేసుకునే వాడు.వ్యభిచారం సర్వ సాధారణమై ఉండేది.నాటి అరబ్ తెగల మధ్య చిన్న విషయాలకే యుద్ధాలు జరిగేవి.అనేక మంది యువకులు ప్రాణాలు కోల్పోయి వారి భార్యలు వితంతువులుగా,సంతానం అనాధలుగా మారి సమాజం అస్తవ్యస్థంగా ఉండేది.ఈ స్థితిలో దైవ ప్రవక్త ముహమ్మద్(స)అనేక సంస్కరణలు చేశారు.స్త్రీ వస్తువు కాదని,ఆమెకూ హృదయం ఉందని చెప్పారు.స్త్రీలను కొనడం, అమ్మడం, వ్యభిచరించడం మహా పాపమని బోధించారు.నాటి కాలంలో జరిగిన ఉహద్ యుద్ధంలో పురుషులు ఎక్కువ సంఖ్యలో చనిపోవటం వల్ల స్త్రీ,పురుష జనాభా నిష్పత్తిలో తీవ్ర వ్యత్యాసం ఏర్పడింది.ఎటుచూసినా అనాధ పిల్లలు,వితంతువులు కన్పించేవారు. ప్రవక్త హృదయం తల్లడిల్లిపోయింది.ఈ పరిస్థితుల్ని అధిగమించి సంక్షోభాన్ని నివారించేందుకు అనాధలకు న్యాయం చేయలేమనే భయం కలిగితే బహుభార్యాత్వం పాటించవచ్చనే అనుమతి ఇచ్చారే గానీ తప్పనిసరి చేయలేదు.ఆ కాలంలో అపరిమితంగా ఉన్న వివాహాల సంఖ్యను ఇస్లాం నాలుగుకు కుదించింది.పురుషుడు ఆర్థికంగా,శారీరకంగా సమాన స్థాయి న్యాయం పాటించాలని,అలా పాటించటం కష్టం కనుక ఏకపత్నీ వ్రతమే శ్రేయస్కరమని ఇస్లాం బోధించింది.ఇస్లాం కనుక బహుభార్యాత్వాన్ని నిషేధించి వుంటే నాటి సమాజంలోని స్త్రీలు,పిల్లలు అభాగ్యులుగా మిగిలి పోయేవారు.లైంగిక నేరాలు,వ్యభిచారం ప్రబలి సమాజం నైతికంగా పతనమయ్యేది.కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే అనుమతించబడ్డ బహుభార్యాత్వాన్ని కొందరు పురుషాహంకారులు దుర్వినియోగం చేయడం వల్లే ముస్లిం సమాజంపై అపోహాలు వ్యాపించాయి.నిజానికి ఏ మతం బహుభార్యాత్వం నిషేధించలేదని మనం గ్రహించాలి.హిందువులు ఆరాధించే పురాణ పురుషులు,బైబిల్ లోని ప్రవక్తలు బహుభార్యాత్వం పాటించినట్లు స్పష్టమౌతుంది.

ముఖ్యంగా భారతీయ ముస్లిం సమాజంలో 95%మంది పాటించడం లేదని మనం గ్రహించాలి.ప్రభుత్వ లెక్కల ప్రకారం గిరిజనుల్లో 15.25%,బౌద్ధుల్లో 7.97%,జైనుల్లో 6.72%,హిందువుల్లో 5.8%బహుభార్యాత్వం పాటిస్తే ముస్లింలలో కేవలం 5.7%మాత్రమే ఉంది.దీనిని బట్టి మన దేశంలో అన్ని సామాజిక వర్గాల కన్నా ముస్లింలే తక్కువ బహుభార్యాత్వాన్ని కలిగి ఉన్నారు.కానీ ప్రచారం మాత్రం ఇందుకు భిన్నంగా వుంది. ఆర్థికంగా చితికిపోయి దైన్యంగా బతుకుతున్న ముస్లింలకు ఒక కుటుంబాన్ని పోషించే స్థోమతే లేదు.ఇక బహుభార్యాత్వానికి అవకాశమే లేదు.ఆధునికులమని చెప్పుకునే వారు నేటికీ వితంతు వివాహాలకు దూరంగా ఉన్నారువిధి వంచితులైన వితంతువుల పట్ల సరియైన ఆదరణ ఉండదు.కానీ 1500 సం. క్రితమే దైవ ప్రవక్త ముహమ్మద్(స) వితంతు వివాహం చేసుకుని ఆదర్శంగా నిలిచారు.పైగా వితంతు వివాహం పుణ్య ప్రదమైనదని బోధించారు.ఈ కారణం వల్లే ముస్లిం సమాజంలో వితంతు వివాహం సలభతరమైంది.ఎన్నో మానవీయ విలువలు ఆచరణలో చూపే ముస్లిం సమాజం పై కమ్ముకున్న అపార్థాల కారు మబ్బుల్ని తొలిగించాల్సిన బాధ్యత ముస్లిం ఆలోచనాపరులపై ఉంది.

- కవి కరీముల్లా

ఆదివాసీలు పవర్ చూపిస్తారా!

దేశంలోని పీడిత, తాడిత జనం, ముఖ్యంగా ఆదివాసీలు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తమ పవర్ ఏమిటో చూయించే పరిస్థితి కనిపిస్తున్నది. గత పది ఏండ్లలో దేశంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఆదివాసీల మీద దాష్టికాలు జరిగిన దాఖలాలు ఉన్నాయి. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు టార్గెట్ గా చేసుకున్నారు. దాడులు చేశారు. ఫేక్ కేసులు నమోదు చేసి ఇబ్బందులు పెట్టారు.ఉత్తర్ ప్రదేశ్, రాజస్తాన్, మధ్యప్రదేశ్, చత్తిస్ గడ్,మణిపూర్, హర్యానా, అటు గుజరాత్ రాష్ట్రాలలో ఎక్కువ క్రైమ్స్ జరిగాయి.మహిళలు, బాలికల మీద అత్యాచారాలకు లెక్కే లేదు. బుల్డోజర్ లు పెట్టి ఒక వర్గం ప్రజల మీద ప్రభుత్వం ఏక పక్షం గా చేసిన దాష్టికం ఇంతా, అంతా కాదు, పీడిత, తాడిత ప్రజల పక్షాన బీజేపీ ఎన్నడూ నిలబడింది లేదు. యూపీ లో ఒక దళిత యువతి పై అత్యాచారం చేసి, చంపి, ఆమె శవాన్ని కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా ప్రభుత్వం కాల్చేసినపుడు, ఇద్దరు మైనారిటీ యువకులను గోవు లను దొంగిలించారనే ఫేక్ కేసులో జీపు లోనే ఉంచి సజీవ దహనం చేసిన సందర్భంగా,మధ్యప్రదేశ్ లో ఒక ఆదివాసీ యువకుడిని కొట్టి మూత్రం పోసినపుడు, చత్తిస్ గడ్ లో గోమాంసం తిన్నారని ఇద్దరు ఆదివాసీలను కొట్టి చంపినప్పుడు, ఇలా చాలా కేసులలో బీజేపీ, బజరంగ్ దళ్ కార్యకర్తలు ఉన్నారని తేలినా చర్య లు లేవు!. మొన్నటికి మొన్న యూపీ లోని ఒక యూనివర్సిటీ లో యువతి పై బీజేపీ కి చెందిన ఐటి సెల్ భాద్యులు అత్యాచారం చేసిన సంఘటన, బీజేపీ ఎంపీలు నిషికాంత్ దూబే,బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లాంటి వారు మహిళలు అంటే గౌరవం లేకుండా మాట్లాడడం,లైంగిక ఆరోపణలు ఉన్న బ్రిజ్ భూషణ్ లాంటి వారి మీద చర్యల బదులు పీఎం ఆయనను వెంటేసుకుని తిరగడం ను ఏమనాలి?.అటు మణిపూర్ లో రెండు వర్గాల మధ్యన ఘర్షణల్లో వందలాది చర్చిల, ఇండ్ల దహనం కావడం, వేలాది మంది ఇండ్లు వదలడం, మహిళల నగ్న ఊరేగింపు, అత్యాచారాలు, ఇవన్నీ పట్టలేదు. ఆరు నెలలు దాటినా ఆరని

విద్వేష మంటలు! అయినా ఇప్పటి దాకా కనీసం మణిపూర్ కు ప్రధాన మంత్రి వెళ్ళ లేదు. ఝార?ండ్ సీఎం ఆదివాసీ అయిన హేమంత్ సోరైన్ ను ఒక కేసులో ఈడీ అరెస్ట్ చేయడం జరిగింది. అక్కడి జెఎంఎం, కాంగ్రెస్ ప్రభుత్వం ను మహారాష్ట్ర లో మాదిరి, కూల్చే ప్రయత్నం విఫలం అయిపోయింది.బీజేపీ వ్యూహం బెడిసి కొట్టింది.మాజీ సీఎం హేమంత్ సొరెన్ ను అరెస్ట్ చేయడం ను ఆదివాసీ లు చాలా సీరియస్ గా తీసుకునే పరిస్థితి కనిపిస్తున్నది. పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. తాను కంట తడి పెట్టేది లేదు! భయ పడేది లేదని అసెంబ్లీ లో హేమంత్ మాట్లాడడం ను ఆదివాసీ సమాజం సమర్దిస్తున్నది!అటు లద్దాక్ లో 6 షెడ్యూల్ ను అమలు చేయాలని పెద్ద ఎత్తున ఆదివాసీలు, ఇతరులు పెద్ద ఎత్తున లెహ్హ్ లో ఆందోళన చేస్తున్నారు. ఈనెల మూడున భారీ ప్రదర్శన, సభ నిర్వహించి తమ ప్రాంతం హక్కులకోసం నినదించారు. తమ ప్రాంతం సంపదను అదాని కి అప్ప జెప్పే కుట్ర సాగుతున్నదని పేర్కొన్నారు.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

కేంద్రం మీద ఇంత పెద్ద ఎత్తున నిరసన గా జనం కదిలి రావడం ఇటీవల కాలంలో జరుగలేదు.పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలోని పది కోట్లకు పైగా ఉన్న ఆదివాసీలు,19 కోట్ల మైనారిటీ లు,(ముస్లిం, సిక్కు, ఇసాయిలు) 17 కోట్ల పై చిలుకు మంది దళితులు, భారీగా ఉన్న బిసి లు ఐక్యంగా ఒక దిక్కు నిలబడాల్సి న సమయం ఆసన్నం అయ్యింది. ఆదివాసీలు ఝార్ ఖండ్ మాజీ సీఎం హేమంత్ సొరెన్ అరెస్ట్ పై దేశం అంతా స్పందించిన తీరు తో బీజేపీ ఖంగు తిన్నది లా కనిపిస్తున్నది. మరో వైపు పీడిత, తాడిత ప్రజల వైపు తాను ఉన్నానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేస్తున్న న్యాయ్ యాత్ర ఫలితాలను ఇస్తున్నది. రాహుల్ అందరితో మమేమేకం అవుతున్న పరిస్థితి ఇప్పుడు కేంద్రానికి, బీజేపీ కి జీర్ణించుకోలేని పరిస్థితి ఉందంటే అతిషయోక్తి కాదు! పార్లమెంట్ ఎన్నికల్లో 370 సీట్లు ఖాయం, అనే ధీమాలో ఉన్న బీజేపీ ని కాంగ్రెస్ పార్టీ కలిసి ఉన్న ఇండియా కూటమి ఏ మేరకు నిలువరింప జేయగలదో వేచి చూడాల్సిందే!

మధ్యతరగతుల వద్దకు 'భారత్ రైస్'

దేశంలో బహిరంగ మార్కెట్ లోకి 'భారత్ రైస్' పేరిట బియ్యంను కేంద్రం ప్రభుత్వం మంగళవారం ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామం. బియ్యాన్ని ఐదు, పది కేజీల సంచుల్లో రూ.29కే కేజీ అందివ్వడం మధ్యతరగతి ప్రజలకు ధరల విషయంలో భారీ ఊరట కలిగిస్తుంది. దేశంలో సన్నబియ్యం తినలేని స్థితిలో మధ్య తరగతి ప్రజలు ఎంతో మంది ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రేషన్ బియ్యంతోనే ఏళ్లుగా పొట్ట నింపుకుంటున్నారు. తాజాగా 'భారత్ రైస్'ను అందుబాటులోకి తీసుకువచ్చి.. సన్న బియ్యం తినాలనే వారి ఆకాంక్షను కేంద్రం నెరవేర్చినట్లయింది. అదేవిధంగా బియ్యం ధరలు పెరిగాయని ఆందోళన చెందుతున్న వాళ్లకి ఇది శుభవార్తగా చెప్పవచ్చు. అయితే గతేడాదిలో వివిధ రకాల ఎగుమతులపై పరిమితులున్నప్పటికీ బియ్యం సహా ఇతర రిటైల్ ధరలు దాదాపు 15 శాతం పెరిగాయని ఓ నివేదిక తెలిపింది.

తలారి గణేశ్
తెలంగాణ సామాజిక రచయితల సంఘంజిల్లా అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా

నాణ్యత ముఖ్యం..

అందులో భాగంగా పెరిగిన బియ్యం ధరలను భారత్ రైస్ తో నియంత్రించవచ్చు. భవిష్యత్తులో పెరగకుండా చర్యలు చేపట్టవచ్చు. ఇకపోతే భారత్ రైస్ ద్వారా భవిష్యత్ లో నాణ్యత గల బియ్యం మార్కెట్ లోకి వచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యవేక్షించాలి. ప్రారంభించిన కొన్నాళ్లకు, భవిష్యత్ లో బియ్యం తూకం, నాణ్యతలపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలి. ప్రారంభ దశలో ఎలాంటి బియాన్నైతే అందిస్తున్నారో.. అదేవిధంగా ఎప్పుడూ అందించాలి. ప్రజల్లో భిన్నాభిప్రాయాలు, వ్యతిరేకత రాకుండా జాగ్రత్త వహించాలి. బియ్యంపై ఎక్కడైనా ఫిర్యాదులు అందితే.. ఆయా శాఖలు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి. మార్కెట్ లోకి దొడ్డి దారిలో మళ్లించ కుండా, అవక తవకలు జరగకుండా పర్యవేక్షించాలి.

పోకిరి

తనది
వద్దను కోడు
పరులది
ముద్దంటాడు
వాడు ఉప్పులేని
సముద్రపు దిబ్బ
కాడిబరువు తెలియని
బలసిన గిత్త
నీరు లేని దుత్త...
కాలం తో పాటు
కరిగి పోని ప్లాస్టిక్ ముక్క
శ్రమనెత్తురు మరిగిన నక్క
జనం చేతుల్లో చిక్కి
చితికి పోయె పోకిరి
అందలం ఎక్కించకు
అన్నా అని పిలవకు
సిగ్గుతో తలవంచు కుంటాడు
మొగ్గలేసె పిల్లికూన కాగలడు
మౌన యుద్ధం
జయ దుందుభి
నిత్య సత్యం

రేడియమ్
9291527757

కొన్ని కవితలు

కొన్ని కవితలు
పేపర్లో వచ్చాయి
కొన్ని రాలేదు
కొన్ని కవితలు
అనువాదమయ్యాయి
కొన్ని కాలేదు కొన్ని
కవితలు బహుమతులు
గెల్చుకున్నాయి

కొన్ని గెల్చుకొలేదు
కొన్ని కవితలు
రేడియోలో
ప్రసారమయ్యాయి

కొన్ని కాలేదు
కొన్ని కవితలు చదివితే
జనం చప్పట్లు కొట్టారు

కొన్ని స్పందనకి
గురికాలేదు
కారణం తెలిసింది
ప్రజాక్షేమంతో రాసిన
కవితలు నిలిచాయి
కాలక్షేపంకై నేసిన
కవితలు
నీడల్లో నిట్టూర్చాయి

కోటం చంద్రశేఖర్
9492043348

బాధ్యతలకు నిలబడితేనే.. హక్కులకోసం కలబడే అర్హత, అధికారం!

సమర్థవంతంగా, నిరర్థకంగా, అజ్ఞానంగా, బాధ్యతారాహిత్యంగా జీవితాన్ని గడుపుకోవడం అనేది వారి వారి చొరవ, పట్టుదల, ప్రతిభ, మూర్ఖత్వం , అజ్ఞానం పైన ఆధారపడి ఉంటుందనేది విశాల ప్రపంచాన్ని పరిశీలించి జీవితాలను అధ్యయనం చేసి ఒక అంచనాకు వస్తే కానీ తెలియదు. "పేదవాళ్లుగా పుట్టడాన్ని తప్పు పట్టలేము కానీ పేదవారీ గానే చనిపోవడం మాత్రం బాధ్యతారాహిత్యమే" అని బిల్ గేట్స్ అన్నమాట ఒక్కసారి అవలోకించడం కూడా అవసరమే .జీవిత సారాన్ని, జీవనయానాన్ని, ఎంచుకున్న గమ్యాలు, ఆ వైపుగా చేసే గమనాలు, ఆటుపోట్లు, అవాంతరాలు, అడ్డంకులు వీటన్నింటిపైనా సమగ్రమైన అవగాహన ఉండడం చాలా అవసరం . అక్షరాస్యత నిరక్షరాస్యత అనే అంశాలు పెద్ద ప్రతిబంధకాలు కాకపోవచ్చు కానీ జీవితాన్ని సమర్థవంతంగా వ్యూహాత్మకంగా గడపడానికి కొంతవరకు హేతువు అవుతుందనడంలో సందేహం లేదు. అయితే నిరక్షరాస్యత అజ్ఞానానికి కొలమానమని చెప్పడానికి ఆస్కారం లేదు. వ్యవహారిక జ్ఞానంతో కుటుంబాలను రాజ్యాలను దేశాలను చక్కదిద్దిన వాళ్ళు కూడా లేకపోలేదు. కనుక సామాజిక జీవితానికి అలవాటు పడి, ప్రాపంచిక పరిజ్ఞానాన్ని పునికి పుచ్చుకొని మానవుడు సంఘజీవి అనే నానుడిని సార్థకం చేయడానికి తన వంతు కృషి చేసే ప్రతి వాళ్లు కూడా కొంతవరకైనా సార్థక జీవితాన్ని గ డపడానికి అవకాశం ఉంటుంది. ఈ సార్థకత అనేది బ్రతికినంత కాలం సందర్భోచితంగా దృష్టికి వస్తే మరణించిన సందర్భంలోనూ ఆ తర్వాత కూడా వారి యొక్క వ్యక్తిత్వం, ఆచరణ, మానవత్వం, ఆలోచన సరలి చర్చకు వచ్చే అవకాశం ఉన్నది. ఆయా వ్యక్తుల స్థాయిని బట్టి కుటుంబాలలో, బంధువర్గంలో, రాజకీయాల్లో, జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో ఒక వ్యక్తి గురించి చనిపోయిన తర్వాత కూడా చర్చించే అవకాశం ఉంటుంది. అందుకు ఎన్నో ఉదాహరణలను మనం చెప్పుకోవచ్చు. చావు పుట్టుకలు సహజమని కొందరు అనుకుంటే చావును బాధాకరంగా అంగీకరించడానికి సిద్ధంగా లేక మనసొప్పక ఆవేదనతో ప్రశ్నించే వాళ్లు కూడా దుఃఖ సాగరంలో మునిగినప్పుడు ఏడుపులో స్పష్టంగా ఆ భావాలను చూడవచ్చు. నిండు జీవితం గడిపిన వారి విషయంలో కొంత మినహాయింపు ఉండవచ్చు కానీ బాల్య, యవ్వన, మధ్యస్థ వయసులో మృత్యువు కబలించుకపోతే మాత్రం కుటుంబ సభ్యులు బంధువుల రోదనలు మిన్న%శీ%టె అవకాశం ఉన్నది . చారిత్రక వ్యక్తుల ఫోటోలు విగ్రహాలు స్మారక కేంద్రాలుగా మనకు దర్శనమిస్తుంటే ప్రజలను ప్రభావితం చేసిన వాళ్ల విగ్రహాలు చరిత్రలు మాత్రం నిరంతరం ప్రజలను ప్రభావితం చేస్తూనే ఉన్నవి. అందం, కులం, సంపదలను బట్టి కాక వారి యొక్క వ్యక్తిత్వాన్ని , పోషించిన పాత్ర, సమాజానికి చేసిన సేవ ఆధారంగా ఈ గుర్తింపు ఉంటుందనేది నగ్నసత్యం. .సామాజికంగా ఎదిగి మెరుగైన సమాజం కోసం త్యాగాలను చేసిన వాళ్లు కొందరైతే , అత్యంత నికృష్ట పరిస్థితుల్లో జీవించి కూడా తమ కుటుంబాలను చక్కదిద్దుకుంటూ దేశ ఉత్పత్తిలో భాగస్వాములవుతున్నటువంటి సామాన్య పేద వర్గాలను కూడా నిజంగా ప్రజా సేవకులుగానే భావించాలి. ఉత్పత్తి లేకుండా సంపద లేదు, సంపద లేకుండా జీవనం లేదు, జీవనం లేకుండా ప్రజలు లేరు, ప్రజలు లేకుంటే దేశమే లేదు . అందుకే సామాన్యుడు, ప్రశ్నించేవాడు, ఆలోచించే వాడే నాకు ఆరాధ్యుడని కాలోజీ చెప్పినట్టు దేశ ఉత్పత్తిలో భాగస్వాములై సామాన్య జీవితం గడిపి జీవిత విలువలను సార్థకం చేయగలిగినటువంటి సామాన్య వ్యక్తుల కూడా ఈ దేశంలో చారిత్రక వ్యక్తులు గానే గుర్తించవలసిన అవసరం ఉన్నది . ఇక చావు పుట్టుకల గురించి ప్రధానంగా చర్చ జరుగుతున్న సందర్భంలో మన చేతిలో ఉన్న జీవితాన్ని సమర్థవంతంగా ముగించుకోవడానికి ఎత్తుగడలు, ప్రయత్నాలు, పట్టుదల, కార్యసిద్ధి వంటి అంశాలను ఆచరించవలసిన అవసరం ఉన్నది. చనిపోయిన సందర్భంలో కొనసాగుతున్న తంతును ముఖ్యంగా గ్రామీణ చిన్న పట్టణాలు మధ్యతరగతి కార్మిక రైతు కుటుంబాల వ్యక్తులను పరిశీలనలోకి తీసుకుంటే అనేక రకాలైన సన్నివేశాలు, సందర్భాలు, సమీక్షలు, చర్చలను మనం చూడవచ్చు. కన్నీరు కార్చినా, ఆవేదన కన్నీళ్ళ మధ్యన కాటికి చేర్చినా, చితికి నిప్పంటించి కుండను పగలగొట్టి కట్టిన తాళ్లను తెంపివేసి స్మశానంలోనే ఒంటరి చేసి వచ్చినా భౌతికంగా ఆ వ్యక్తి దూరం కావచ్చు కానీ అనుభవాలు జ్ఞాపకాలు ఆలోచనలు వ్యూహాలు అన్ని చర్చకు వస్తూనే ఉంటాయి .అందుకే కాబోలు దుఃఖంలోనూ హాస్యం పరిహాసపు మాటలు, ధైర్యంతో దుఃఖాన్ని దిగమింగుకొని బాధను మరిచిపోవడానికి చేసే కొన్ని ఎత్తుగడల సందర్భంగా జోకులు కూడా నాలుకల మీద నడయాడుతుంటాయి . గత దశాబ్దానికి పైగా పట్టణాలలో ప్రారంభమైన ఫ్లెక్సీల ప్రదర్శన విధానం కు గ్రామాలకు కూడా పాకి జనావాసాల మధ్యన చర్చకు థా వివ్వడం అనేది జీవితం పైన విస్తృతంగా చర్చ జరగడానికి ఆస్కారం ఇస్తున్నది . బంధువులు స్నేహితులు సామాన్య ప్రజానీకం కూడా స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేయడాన్నీ మనం గమనిస్తే వ్యక్తిగత జీవితమైనా ఒక దశలో అది ప్రజలకు పౌర సమాజానికి సంబంధించినది గానే చూడవలసి ఉంటుంది .చారిత్రక వ్యక్తులకు సంబంధించి విశాలమైన పరిధి ఉండవచ్చు కానీ సామాన్య ప్రజలకు, రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలకు, చదువు లేని అమాయకులకు, లోకం పోకడ తెలవకుండా తమ వృత్తినే నమ్ముకుని బ్రతుకుతున్నటువంటి వాళ్లకు కూడా అందరిలాగే ఉన్నతమైన జీవితం ఉన్నదని ఆనందంగా గడపాలని బంధాలు సంబంధాలు సజీవంగా కొనసాగాలని ఆశించడమైతే తప్పు కాదు. ఆర్థిక పరిస్థితులు, అక్షరాస్యత, నాగరికత కు అతీతంగా ప్రతి వ్యక్తికి కూడా ఒక చరిత్ర ఉంటుందని ప్రజలతో మమేకమైనప్పుడు మాత్రమే సంపూర్ణంగా మిగిలిపోతుందని గుర్తించడం అవసరం. సమీక్ష ప్రతి వ్యక్తి చనిపోయిన సందర్భంలో చేయాల్సినటువంటి అవసరం ఉంది. ఇప్పటికీ ముఖ్యంగా పల్లెటూర్లు మధ్యతరగతి గ్రామాలు చిన్న పట్టణాలు ఇతరత్రా కొన్ని చోట్ల కూడా ప్రదర్శించిన ఫ్లెక్సీ ని చూచి కన్నీరు కార్చేవాళ్ళు, స్మశాన వాటికలో కాలిపోతుంటే కూలి బూడిద అయిపోతుంటే తమ వంతుగా ఒక కర్రను చితిపై పెడుతూ ఉంటే అవ్యక్తమైన అనుభూతికి లోను కావడాన్నీ మనం అనుభవపూర్వకంగా గమనించి ఉన్నాం.తప్పులను సవరించు కోవడానికి వేదిక అయితే బాగుండు'ఇప్పటికీ కుటుంబ బంధాలను తీక్షణంగా పరిశీలించినప్పుడు కుటుంబ సభ్యులచే తీవ్రమైన అణచివేత వివక్షతకు గురవుతున్నటువంటి వృద్ధులైన తల్లిదండ్రులు, ఒంటరి మహిళలు, కుటుంబంలో ఒంటరిగా మిగిలిపోయిన అంగవైకల్యం గలవాళ్లు, అనారోగ్య పీడితులు , మానసిక వికలాంగులు, ఉత్పత్తిలో భాగస్వాములు కాలేక కుటుంబానికి భారంగా పరిణమించిన వాళ్లు ఉన్న ప్రతి చోట ఘర్షణ భారీగా కొనసాగుతున్నది. ఆదాయాలు పరిమితంగా ఉండడం, నా అనే వాళ్ళు లేకపోవడం, అహంకారం, స్వార్థం వంటి అనేక కారణాల వలన కుటుంబ బంధాలకు పగుల్లు ఏర్పడుతున్న విషయం దాని పర్యవసానం చనిపోయిన నాడు చర్చకు వచ్చే అవకాశం ఉన్నా అదే చావు నీతి నిజాయితీకి , ప్రేమకు ,ఆత్మీయతకు నిదర్శనం గా ఉన్న సందర్భాలు కూడా లేకపోలేదు. కొన్ని సందర్భాల్లో సంస్మరణ సభలుగా మార్చుకొని, మంచి చెడులను బేరీజు వేసుకొని, వారి గురించి మనసులో తలుచుకుంటూ ,నాలుగు మాటలు వ్యక్తం చేయడం అనే సంస్కారపూరిత మైనటువంటి సంఘటనలు కూడా ఇటీవల కాలంలో చోటు చేసుకోవడం హర్షించదగినది. ఇలాంటి సందర్భాలు భవిష్యత్తులో కుటుంబాలలో ఒత్తిడి వివక్షత లేకుండా, ప్రేమపూరితంగా వ్యవహరించడానికి, ఆత్మీయతను విశాల ప్రేమ తత్వాన్ని పంచడానికి, కలుపుగోలు తనంతో బాధ్యతాయుతంగా వ్యవహరించడానికి ఉపయోగపడితే బాగుండు . చనిపోయిన వేల ఆడబిడ్డలు ఒకరోజు, ఆత్మీయులు మరొక రోజు , దగ్గరి బంధువులు ఇంకో రోజు , కుటుంబ యజమాని పక్షాన మిగతా రోజులలో విందు భోజనాలు ఏర్పాటు చేయడం అనేది రివాజు గా మారిపోయింది . తమ ఆత్మీయులను పిలుచుకొని, ఉన్నంతలో భోజన సౌకర్యాలను సమకూర్చి, అదే సందర్భంలో మన నుండి దూరమైన వాళ్లను ఆరాధించుకోవడం, అర్థించుకోవడం, జ్ఞాపకం చేసుకోవడం, పక్షికి పెట్టే కార్యక్రమం ద్వారా మననం చేసుకొని స్మృతులను అలవాట్లను ఇష్టమైన పదార్థాల పట్టికను ఉచ్చరించడం కూడా మామూలుగా మారిపోయింది. మాట్లాడుకోవడం , చర్చించుకోవడం , జ్ఞాపకం చేసుకోవడం ద్వారా ఒక అవ్యక్తమైన అనుభూతికి లోనయ్యే అవకాశం మాత్రం ఉంటుంది. దానికి ఎవ్వరూ అతీతులు కారు. కన్నీరు కల్ల వెంట కదలాడుతూ ఉంటే, అనుభూతులు ఆత్మీయతలు మదిలో తోనికి సలాడుతూ ఉంటే పొరపాట్లూ, తప్పులు ఒకవేళ ఉంటే వాటిని కూడా అధిగమించే ప్రయత్నం చేస్తూ ఉంటాం. ఉన్నవారిలో కోల్పోయిన వారి అనుభూతులను చూసుకోవడం ద్వారా 3రోజు, 5 రోజు 9, రోజు, 11వ రోజు, చివరికి 30 రోజుల తర్వాత మాస ఉత్సవాన్ని నిర్వహించుకొని ప్రతి మాంసం కూడా జ్ఞాపకం చేసుకునీ తిథి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఏడాది పూర్తి అయిన తర్వాత ప్రథమ వర్ధంతిని బంధువులు స్నేహితులు మిత్రులు ప్రజల మధ్యన జరుపుకొని మన నుండి దూరమైన వ్యక్తికి పూర్తిస్థాయిలో నివాళి అర్పించే కార్యక్రమం పేదరికంలో ఉన్నప్పటికీ ఇటీవల కాలంలో పెద్దరికంగా పదిమందిని పిలుసుకొని ఆతిథ్యం ఇవ్వడం అంటే ఆర్థికంగా ఎదగడం కాకపోవచ్చు కానీ ఆత్మీయతను పంచుకోవడానికి ఆమాత్రం అవకాశాన్ని అయినా ఉపయోగించుకోకపోతే ఎలా అని భావోద్వేగానికి గురి కావడం జరుగుతున్న మహా తంతు . చావు తర్వాత కుటుంబంలో కొనసాగించే చర్యలకు శాస్త్రీయ పునాది పెద్దగా లేకపోవచ్చు కానీ సంస్కారం, మానవత్వం, ప్రేమ, అనుభూతులు మాత్రం నిండుగా ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు . ఈ సందర్భంగా రాబోయే లోపాలను అరికట్టే విధంగా పరస్పరం ప్రేమానురాగాలను పెంపొందించుకునే విధంగా తోడ్పడాలని మాత్రం అందరం కోరుకుందాం. అలాంటి చర్చలు చేద్దాం, ఎవరికి వారిమి బతికున్న నాళ్ళు పొరపాటు చేయకుండా ఉంటే భవిష్యత్తులో విమర్శకు ఆస్కారం ఉండదు అని గ్రహిస్తే మంచిదే అదే సార్థకమైన జీవితం .!

2.బాధ్యతలకు నిలబడితేనే హక్కులకై కలబడే అర్హత అధికారం ఎవరికైనా ఉంటుంది. ఈ నినాదం ముఖ్యంగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలు తమ నిబద్ధతను పెంచుకోవడానికి, బాధ్యతను గుర్తింప చేయడానికి, కర్తవ్యాలను విస్మరించకుండా ఉండడానికి చాలా తోడ్పడుతూ ఉంటుంది. వ్యవస్థలో ఏ స్థాయిలో పనిచేసినా వ్యక్తిగత జీవితంతో పాటు సామూహిక జీవిత లక్ష్యాలలో కూడా ప్రతి మనిషి కొన్ని విలువలకు కట్టుబడి ఉండవలసి ఉంటుంది . మంచి చెడుల విచక్షణ ప్రధానంగా ప్రతి చోట ప్రతి సందర్భంలోనూ చర్చకు వస్తుంది . అది తర్వాత కాలంలో వ్యక్తి గురించి అంచనా వేయడానికి, వ్యక్తి స్థానాన్ని నిర్ధారించడానికి, వ్యక్తిత్వాన్ని కొలవడానికి, తోటి మనిషిని సాటి మనిషిగా చూసే క్రమంలో ఒక కొ లమానంగా పనిచేస్తుంది . కుటుంబంలోనూ, సంబంధిత కమ్యూనిటీలోనూ, బంధుత్వంలోనూ, ప్రజా జీవితంలోనూ సజీవ మానవ సంబంధాలు కలిగి ఉండడం అనేది ఆదర్శ జీవితానికి తార్కానం. కానీ దానికి భిన్నంగా అనేకమంది సంకుచిత ప్రయోజనాలతో, స్వార్థపు ఆలోచనలతో, అసూయా ద్వేషాలు, కుట్ర కుతంత్రాలతో తమ పరిధిని గిరిగీ సుకొని ఇతరులకు ద్రోహం చేసే ప్రయత్నం చేస్తారు. చెడుకు బాసటగా నిలబడి సామాజికంగా గుర్తింపు కోల్పోయినా సరే కానీ తన స్వార్థం నెరవేరినందుకు ఆనంద పడుతూ జీవిస్తారు.మనిషి జీవిత కాలంలో వ్యవహరించే విధానం, నడవడిక, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, బాధ్యతల నిర్వహణ, మానవ సంబంధాలలో చూపే చొరవ విధానాలను బట్టి ప్రధానంగా వ్యక్తిని అంచనా వేస్తారు. బ్రతికున్న కాలంలోనూ అదే లక్షణాలను ఆధారంగా చనిపోయిన తర్వాత కూడా వ్యక్తి గురించిన ప్రస్తావన చర్చ సందర్భంలో నిక్కచ్చిగా విమర్శల పాలు కాక తప్పదు. భౌతికంగా లేకపోయినప్పటికీ మానవ మంచి చెడులను ప్రస్తావించడం, వేరు చేయడం, మానవుడు సంఘజీవి గనుక ఒక వ్యక్తి గురించి మరొక వ్యక్తి మాట్లాడడం అనివార్యమైన సందర్భంలో మంచి ఎంత గౌరవించబడుతుందో అంతకు మించిన స్థాయిలో చెడు కూడా పదిమంది నోళ్ళలో నిరంతరం విమర్శించబడుతూనే ఉంటుంది. విమర్శించబడినా, గౌరవించబడినా నిరంతరము గమనిస్తూ ఉన్నటువంటి తోటి వాళ్ళు బంధువులు ప్రజలు స్నేహితులు మి

ఆర్థిక క్రమశిక్షణతో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

- ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం
- త్వరలో మరో రెండు గ్యారెంటి పథకాల అమలు
- ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు చేరువకావలనే ఉద్దేశ్యంతోనే పల్లె నిద్ర
- పలిమెల మండల కేంద్రంలో 3.5 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

పలిమెల, ఫిబ్రవరి 06 (జనంసాక్షి)
ఆర్థిక క్రమశిక్షణతో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, నిర్ణిత సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ తప్పనిసరిగా నెరవేరుస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రాత్రి పలిమెల మండల కేంద్రంలో బస చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి 3.5 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.పలిమెల మండల కేంద్రంలో రూ.65 లక్షల నిధులతో సమీకృత మండల కార్యాలయాల భవనం, రూ. కోటి 43 లక్షల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అంతే కాకుండా పలిమెల మండల వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు, ఇదివరకు ఉన్న అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తులకు రూ.90 లక్షల నిధులు కేటాయించగా రూ.32 లక్షల నిధులతో 2 అంగన్వాడి బిల్డింగ్ ల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన అందించేందుకు తమ ప్రభుత్వం ఏర్పడిందని, మారు మూల ప్రాంతమైన పలిమెల అభివృద్ధికి కట్టుబడి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఒక వైపు మహారాష్ట్ర మరోవైపు చత్తీస్ ఘడ్ సరిహద్దు ప్రాంతాలుగా ఉన్న పలిమెల మండలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మండల కార్యాలయాలు ఒకే చోట ఏర్పాటు చేస్తూ సమీకృత మండల కార్యాలయాల భవనాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో కోటి నలభై లక్షల పైగా ఖర్చు చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మండల వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలకు 90 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని 32 లక్షలతో రెండు అంగన్వాడి కేంద్రాలు నిర్మిస్తున్నామని, మరో రెండు కేంద్రాలను త్వరలోనే నిర్మిస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళా సాధికారత సాధ్యమైందని, మారుమూల ప్రాంతాలలో ఉన్న మహిళలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితి ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచామని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మరో రెండు గ్యారెంటీలను త్వరలో అమలు చేస్తామని, ఇటీవల నిర్వహించిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాలను ఆమోదించామని, పేదలందరికీ త్వరలో ఈ పథకాలను అందజేస్తామని మంత్రి తెలిపారు. గతంలో ప్రభుత్వం ఏర్పడిన 36 రోజుల తర్వాత అసెంబ్లీ నిర్వహించిన వారు నేడు చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వం పట్ల అనవసరపు వదంతులు సృష్టిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, అదేవిధంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామని, ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ ను ప్రజలకే ఖర్చు చేస్తామని గత ప్రభుత్వం లాగా కాకుండా వృధా ఖర్చులను నివారిస్తామని మంత్రి తెలిపారు.మారుమూల ప్రాంతమైన పలిమెల మండల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఒక ప్రణాళిక బద్ధంగా పలిమెల మండలాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. అంతకుముందు పలిమెల మండలం నుంచి హన్మకొండకు ఎక్స్ప్రెస్ బస్సు నైట్ హాల్ట్ సర్వీసునుమంత్రి ప్రారంభించారు. అనంతరం పంకెన గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలల సందర్శించి విద్యా బోధన పద్ధతులను గురించి అడిగి తెలుసుకున్నారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించి, ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యా బోధన, డిజిటల్ తరగతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మరమ్మత్తులు చేసి, ప్రిన్సిపాల్ గది స్టాఫ్ రూమ్ గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జీపీల్లో విధులను సక్రమంగా నిర్వహించాలి..

- 7నుండి 15 వరకు పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలి..
- గ్రామాలన్ని పరిశుభ్రంగా మారేలా కృషి చేయాలి.. ● అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):
గ్రామ పంచాయతీ విధులను ప్రత్యేక అధికారులు సక్రమంగా నిర్వహిస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని, నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం విధులను ప్రత్యేక అధికారులు నడుచుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం గ్రామ పంచాయతీలకు నియమించిన ప్రత్యేక అధికారులతో జీపీల విధులు, నూతన పంచాయతీరాజ్ చట్టం, ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహణ తదితర అంశాలపై అడీషనల్ కలెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడీషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాల్లో మళ్లీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, గ్రామాలలో మంచి పరిపాలన అందించే అవకాశం మనకు లభించిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమితులైన ప్రభుత్వ అధికారులు సిబ్బంది నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన పెంచుకొని విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, పంచాయతీ నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపు అభివృద్ధి పనులు, అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. నూతన పంచాయతీ రాజ్ చట్టం విధి విధానాలు ముఖ్యమైన అంశాలతో కూడిన వివరాలను అదనపు కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ను ప్రతి అధికారికి అందించామని, ఇందులోని అంశాలను అధికారులు ఒకటికి రెండుసార్లు చదువుకోవాలని తెలిపారు. ప్రత్యేక అధికారులు ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత కల్పించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రస్తుత పారిశుధ్య పరిస్థితిని గమనించాలని, చెత్త సేకరణ, ఇంటి వద్ద తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, గ్రామాలలో రోడ్డుపై చెత్త వేయకుండా ఉండడం వంటి వాటి పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి త్రాగునీటి సరఫరా చేయడం జరుగుతుందని, గ్రామాల్లో నూతనంగా కట్టుకున్న ఇండ్లు, ఎత్తయిన ప్రాంతాల్లోని ఇండ్లతో పాటు, వివిధ కారణాల వల్ల నీటి సరఫరా లేని ఇండ్లను మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఈ నెల 7 నుంచి 15 వరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 7న ప్రత్యేక అధికారులు గ్రామాలలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత, ఉద్యోగులు, మహిళలతో పాదయాత్ర నిర్వహించి చేయాల్సిన పనులను గుర్తించాలని, రోడ్లను శుభ్రం చేయాలని అన్నారు. 8న గ్రామంలో ఉన్న గుంతలను పూడ్చి వేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, 9న గ్రామ పంచాయతీలోని ప్రతి ఇంటిలో శుక్రవారం డ్రైడేగా పాటించాలని, 10న గ్రామంలోని మురికి కాలువలను శుభ్రం చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న నీటిని తొలగించి పూడ్చివేయాలని, దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో విసరడం, యాంటి లార్వా చల్లడం , ఫాగింగ్ వంటి నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. 11న మార్కెట్ స్థలాలు, అంగన్వాడీలు ఆరోగ్య కేంద్రాలు, బస్ స్టాప్ లు, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయాలని, స్వయం సహాయక బృందాల సభ్యులను యువతను భాగస్వామ్యం చేయాలని, స్వచ్ఛభారత్ క్లీనింగ్ యాత్ర నిర్వహించాలని అన్నారు. 12న పాడైన బహిరంగ బావులను మట్టితో నింపాలని, పనికిరాని బోరు బావులు మూసివేయాలని, జరిగిన వారం కార్యక్రమంపై ప్రజలు, ప్రజాప్రతినిధులతో ర్యాలీ నిర్వహించాలని అన్నారు. 13న గ్రామంలోని ఇంటి స్థాయిలో కిచెన్ గార్డెన్, సోప్ పెట్, మ్యాజిక్ పిక్స్ ద్వారా వాటర్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, వేస్ట్ స్టెబిలైజేషన్ పాండ్స్ ద్వారా నీటి నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. 14న త్రాగునీటి వనరుల తనిఖీ, శుభ్రపరచడం క్లోరినేషన్ చేయాలని, పైప్ లైన్లు కులాయిల లీకేజీలు అరికట్టాలని తెలిపారు. 15న ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేసి మద్యం, మాదక ద్రవ్యాలు, గుట్కా మొదలైన వాటి వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం కల్పించాలని అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం విజయవంతం చేయడం కోసం స్వయం సహాయక బృందా సభ్యులను, యువతను చురుగ్గా పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులను ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి ఆహ్వానించి వారు పాల్గొనే విధంగా చూడాలని అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహణకు ముందు ఉన్న పరిస్థితి, తరువాత పరిస్థితి ఫోటోలు తీసి గూగుల్ డ్రైవ్ లో పొందుపరచాలని, వీటిని ఫిబ్రవరి 15 జిల్లా స్థాయిలో నిర్వహించే ఫోటో ఎగ్జిబిషన్లో ప్రదర్శించాలని ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి , డిఆర్ డిఓ పురుషోత్తం, ఆర్ డబ్ల్యుఎస్, పిఆర్, మిషన్ భగీరథ అధికారులు, 241 జిపిల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

పలిమెల ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలి

- ఐడిఎస్ ద్వారా పలిమెల ఆయకట్టుకు సాగునీరు అందించే ప్రతిపాదనలు రూపొందించాలి
- పలిమెల మండలంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి పర్యటించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి

పలిమెల, ఫిబ్రవరి 06 (జనంసాక్షి):
పలిమెల ఎత్తిపోతల పథకం పునరుద్ధరించి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే దిశగా అవసరమైన పనుల ప్రతిపాదనలు రూపొందించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. సోమవారం రాత్రి పలిమెల మండల కేంద్రంలో పల్లెనిద్ర నిర్వహించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంగళవారం ఉదయం వివిధ గ్రామాల ప్రజల నుంచి వారి సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం పలిమెల ఎత్తిపోతల పథకం పై మంత్రి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలో 6 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 900 ఎకరాలకు పైగా ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా ఐడిసి ద్వారా పలిమెల ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ట్రయల్ రన్ పూర్తి చేశామని, తర్వాత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని, రైతులకు ఆశించిన ఫలితం లభించలేదని మంత్రి తెలిపారు.ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వంలో పలిమెల రైతులకు సాగునీరు అందించే దిశగా ఐడిసి ద్వారా పలిమెల ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని, దీనికి అవసరమైన ప్రతిపాదనలను తయారు చేయాలని మంత్రి ఇంజనీర్లను ఆదేశించారు. అంబటిపల్లి కింది వరకు సాగునీరు అందించే విధంగా మరో నీటి సోర్స్ కోసం ప్రయత్నించాలని, చిన్న సన్న కారు రైతులకు ప్రయోజనం కలిగించే విధంగా ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించి, ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని, ప్రాధాన్యత క్రమంలో ఆ పనులకు నిధులు మంజూరు చేసి త్వరితగతిన రైతులకు ఫలాలు అందే విధంగా కృషి చేస్తానని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, నీటిపారుదల శాఖ ఈఈ తిరుపతి రావు, జడ్పిటిసి హేమలత, ఎంపీపీ కుర్సం బుచ్చక్క, ఎంపీటీసీ దందెర కళ్యాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, సంభందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తాం..

- ఎన్నికలప్పుడు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం..
- త్వరలోనే మరో రెండు గ్యారెంటి పథకాల అమలు..
- అభివృద్ధి, సంక్షేమంపై సర్కారు ప్రత్యేక దృష్టి..
- ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే పల్లె నిద్ర..
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు..
- పలిమెల మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, పలిమెల, (జనంసాక్షి):
ఎన్నికల్లో చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీల పథకాలను పక్కాగా అమలు చేస్తాం... ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సమయానుకూలంగా తప్పకుండా నెరవేరుస్తాం.. తొందరలోనే మరో రెండు గ్యారెంటి పథకాలను అమలు చేయబోతున్నామని..., అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంపై కూడా సర్కారు ప్రత్యేక దృష్టి సారించిందని, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు... పల్లెలు, పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సమస్యలు లేకుండా చేస్తూ ముందుకెళ్తామని, మారుమూల ప్రాంత ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే మూడురాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన పలిమెలలో పల్లెనిద్ర చేసినట్లు మంత్రి వెల్లడించారు...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో సోమవారం రాత్రి బస చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి రూ. 3.5కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.పలిమెల మండల కేంద్రంలో రూ.65 లక్షల నిధులతో సమీకృత మండల కార్యాలయాల భవనం, రూ. కోటి 43 లక్షల నిధులతో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పలిమెల మండలంలో ఇదివరకు అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తులకు రూ.90 లక్షలు కేటాయించారు. రూ.32 లక్షల నిధులతో మరో రెండు అంగన్వాడి భవణాల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా, సమర్ధవంతమైన ప్రజాపాలన అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, మారుమూల ప్రాంతమైన పలిమెల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఒక వైపు మహారాష్ట్ర, మరోవైపు చత్తీస్ ఘడ్ సరిహద్దు ప్రాంతాలుగా ఉన్న పలిమెల మండలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మండల కార్యాలయాలు ఒకే చోట ఏర్పాటు చేస్తూ సమీకృత మండల కార్యాలయాల భవనాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో కోటి నలభై లక్షల పైగా ఖర్చు చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. మండల వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలకు నిధులు కేటాయించి, వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని,మహిళలకు ఆర్టీసీ బస్సులో కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళా సాధికారత సాధ్యమైందని, మారుమూల ప్రాంతాలలో ఉన్న మహిళలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితి ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచామని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మరో రెండు గ్యారెంటీలను త్వరలో అమలు చేస్తామని, ఇటీవల నిర్వహించిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాలను ఆమోదించడం జరిగిందని, పేదలందరికీ త్వరలో ఈ పథకాలను అందజేస్తామని చెప్పారు. గతంలో ప్రభుత్వం ఏర్పడిన 36 రోజుల తర్వాత అసెంబ్లీ నిర్వహించిన వాళ్లు, నేడు చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వం పట్ల అనవసరపు వదంతులు సృష్టిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, అదేవిధంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామని, ప్రజల నుంచి వచ్చే రెవెన్యూను ప్రజలకే ఖర్చు చేస్తామని గత ప్రభుత్వం లాగా కాకుండా వృధా ఖర్చులను నివారిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, ఒక ప్రణాళిక బద్ధంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామి ఇచ్చారు.

– పలిమెల ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించేందుకు కృషి :మంత్రి..

పలిమెల ఎత్తిపోతల పథకం పునరుద్ధరించి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని, అందుకు అవసరమైన పనుల ప్రతిపాదనలు రూపొందించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. పలిమెల మండల కేంద్రంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంగళవారం ఉదయం వివిధ గ్రామాల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం పలిమెల ఎత్తిపోతల పథకం పై మంత్రి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో 6 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, 900 ఎకరాలకు పైగా ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా ఐడిసి ద్వారా పలిమెల ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ట్రయల్ రన్ పూర్తి చేశామని తెలిపారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని, రైతులకు ఆశించిన ఫలితం లభించలేదని తెలిపారు.

ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వంలో పలిమెల రైతులకు సాగునీరు అందించే దిశగా ఐడిసి ద్వారా పలిమెల ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని, దీనికి అవసరమైన ప్రతిపాదనలను తయారు చేయాలని ఇంజనీర్లను చెప్పారు. అంబటిపల్లి కింది వరకు సాగునీరు అందించే విధంగా మరో నీటి సోర్స్ కోసం ప్రయత్నించాలని, చిన్న సన్న కారు రైతులకు ప్రయోజనం కలిగించే విధంగా ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించి, ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని, ప్రాధాన్యత క్రమంలో ఆ పనులకు నిధులు మంజూరు చేసి త్వరితగతిన రైతులకు ఫలాలు అందే విధంగా కృషి చేస్తానని మంత్రి హామి ఇచ్చారు. అంతకుముందు పలిమెల మండలం నుంచి హన్మకొండకు ఎక్స్ప్రెస్ బస్సు నైట్ హాల్ట్ సర్వీసును ప్రారంభించారు. అనంతరం పంకెన గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి, విద్యా బోధన పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించి, ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యా బోధన, డిజిటల్ తరగతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మరమ్మత్తులు చేసి, ప్రిన్సిపాల్ గది, స్టాఫ్ రూమ్, గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం కాటారంలో పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, నీటిపారుదల శాఖ ఈఈ తిరుపతి రావు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

- రోడ్డు వెడల్పు బాధితులందరికీ న్యాయం జరుగుతుంది
- పెబ్బేరు మున్సిపాలిటీలో పర్యటించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, స్థానిక సంస్థల కలెక్టర్ గాంగ్వర్

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి06 (జనంసాక్షి)

ఈనెల 11, 12వ తేదీల్లో పెబ్బేరు పట్టణంలో జరిగే చౌడమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల మౌలిక వసతులను కల్పించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పెబ్బేరు పట్టణ మున్సిపల్ కమిషనర్ ఆదిశేషును ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మంగళవారం వనపర్తి స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డిఈ దానయ్య, లతోపాటు పెబ్బేరు పట్టణ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లతో పట్టణంలో పర్యటించారు. పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చౌరస్తా నుంచి పిజెపి సెంటర్ వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, జూనియర్ కాలేజ్ దారిని సిసి రోడ్డు చేయాలని, రోడ్డు వైండింగ్లో ఇళ్లను కోల్పోయిన బాధితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయించాలని,కొందరు పట్టణంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారని జరిపించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలంటూ పట్టణ ప్రజలు ఎమ్మెల్యేను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు పట్టణంలోని రోడ్డు వెడల్పులో వ్యాపార సముదాయాలను ఇండ్లను కోల్పోయిన వారిని గుర్తించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బాధితులకు సరైన న్యాయం చేస్తామని ఆయన సూచించారు. చౌడమ్మ జాతరలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

పెబ్బేరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండును మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పరిశీలించారు. బస్టాండ్ ఆవరణలో సిసి నిర్మాణం బస్టాండ్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పరుస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రిని సందర్శించిన ఆయన జాతీయ రహదారికి సమీపంలో ఉన్న ఈ ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేసేందుకు ప్రభుత్వంతో మాట్లాడి తగిన ఏర్పాట్లు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఉన్న మౌలిక ఏర్పాట్ల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినిత్యం ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్యను ఆయన అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు వహించాలని ఆయన వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల స్టాఫ్ నర్సులుగా నియమితులైన వారిని సన్మానించారు. కరాటేలో ఉత్తమ ప్రొద్దుట కనబరిచిన విద్యార్థులను సైతం ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు.అనంతరం ఆయన పట్టణంలోని ప్రెస్ క్లబ్ ను సందర్శించి విలేకరులతో మాట్లాడూతూ గత బిఆర్ఎస్ పాలనలో ఆంధ్ర పాలకులు నాగార్జునసాగర్ నుంచి నీటిని తరలించిన ఆనాటి కేసిఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు పై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచదివ్యక్తులపై ఎమ్మెల్యే మేఘా రెడ్డి మండిపడ్డారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రండ మాటలు నేర్పింది కేసీఆర్ కదా అని అలాంటి రండ మాటలు నేడు రిటన్ గిఫ్ట్ ఇస్తున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిపై కాంగ్రెస్ ప్రభుత్వం గురించి అనుచితి వ్యాఖ్యలు చేస్తే బిఆరెస్ నాయకులకు రోడ్లపై తిరిగేందుకు కూడా ఇబ్బంది ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడం ఎవరి తరం కాదని పక్కనే ఉండి బాల్కా సుమంత్ మాట్లాడించిన వనపర్తి మంత్రికి ఈ విషయం తెలియాలని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా కాళీ అవబోతుందని, నాయకులు కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాల్సిందిగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మునిసిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒళ్లు దగ్గర పెట్టుకోండి..

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్

శ్రీ రంగపుర్ జెడ్పీటీసీ డీసీసీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 06 (జనం సాక్షి)

బీఆర్ఎస్ నేతలు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని రాజేంద్ర ప్రసాద్ యాదవ్ హెచ్చరిం చారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చెప్పులతోని కొట్టినా బీఆర్ఎస్ నేత లకు బుద్ధి రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే గులాబీ నేతలు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. ఫ్రస్టేషన్‌లో ఏది పడితే అది మాట్లా డుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వాన్ని విమర్శించే నేతలను తన్ని తరిమేసే పరిస్థితి తెచ్చుకోవద్దని వార్ని ంగ్ ఇచ్చారు. ఇలాంటి చిల్లర గాళ్లా గతంలో తెలంగాణను పాలించి ందని ప్రశ్నించారు. ఈ చిల్ల రగాళ్ల మాటలను ప్రజలు పట్టించుకోవద్దని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అండ్ టీం ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. రెచ్చగొట్టే మాటల ద్వారా తమను అభాసుపాలు చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ అవినీతిని మొత్తం బయ టికు తీస్తామని హెచ్చరించారు. గులాబీ నేతలు విద్వేషం, విషం చిమ్మే పనులు చేస్తున్నారని.. వారి పై తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. కేసీఆర్, కేటీఆర్ బలుపుతోనే బీఆర్ఎస్‌ను ఎన్నికల్లో ఓడి ంచారని ఇప్పటికైనా కేటీఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని రాజేంద్ర ప్రసాద్ యాదవ్ హెచ్చరించారు.

కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కృష్ణ ఫిబ్రవరి 06 (జనం సాక్షి)

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మఖ్య అతిథిగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, తాసిల్దార్ దయాకర్ రెడ్డి మరియు ఎంపీడీవో యశోద ,ఎంపీపీ పూర్ణిమ వెంకటరెడ్డి పాటిల్ వారి చేతుల మీదుగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న మొత్తం 72 లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు మాసాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులు వేగం పెంచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతుందని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలో కచ్చితంగా నెరవేరుస్తామని ఇచ్చిన ప్రతి ఒక్క ఆమలు కూడా నెరవేరుస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు. అందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు. మక్తల్ ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు అందరికీ ధన్యవాదాలు అని వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష రాజప్ప గౌడ్, మరియు ఆనంద్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, యువకులు, రైతులు, తదితరులు మహిళలు, పాల్గొన్నారు.

వంకేశ్వరం గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

అచ్చంపేట ఆర్సి 6, ఫిబ్రవరి, జనం సాక్షి :

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వంకేశ్వరం గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల మంగళవారం నాడు గ్రామ ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలోని పదర మండలం వంకేశ్వరం గ్రామం అభివృద్ధి కోసం సుమారు 20 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భవనం, మరో 20 లక్షల రూపాయలతో ఆరోగ్య ఉపకేంద్రం, 8 లక్షల రూపాయలతో రాజీవ్ గాంధీ మినీ స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణంతో పాటు నాలుగు సీసీ రోడ్లు మంజూరు చేయడం గ్రామస్తులు యువత కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల ఆనంద్ హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టెప్ప, మాజీ సర్పంచ్ దశరథ నాయక్, మాజీ ఉప సర్పంచ్ బి బియ్యని చంద్రమౌళి, గ్రామ ప్రత్యేక అధికారి నరసింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటమారి శ్రీనివాసులు, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

డిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి , మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ , మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు నర్సింహ రెడ్డి ,మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చలువ గాలి రాఘవేంద్ర రాజు , కాంగ్రెస్ పార్టీ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సి జె బెన్ హర్ , వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ ప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలిశారు .

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు.

మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మఖ్తల్ ఫిబ్రవరి 06 (జనం సాక్షి)

రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సంక్షేమ ఫలాలు అందుతాయని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మఖ్తల్ మండల పరిధిలో 151, క్రిష్ణ మండల పరిధిలో 72 కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను జడ్పీ చైర్ పర్సన్ వనజా ఆంజనేయులు గౌడ్ తో కలిసి లబ్దిదారులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. అంతకు ముందు మాగనూరు మండలం ఓబ్లాపూర్ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేలా మినీ రేషన్ షాపును ప్రారంభించారు. కార్యక్రమంలో మఖ్తల్ తహసిల్దార్ సువర్ణరాజ్, ఆర్ ఐ భూపాల్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ గోలపల్లి శంకరమ్మ, ఎంపీటీసీ తిమ్మప్ప, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గణేశ్ కుమార్, రాజప్పగౌడ, ఆనంద్ గౌడ్, మఖ్తల్ టౌన్ ప్రెసిడెంట్ రవికుమార్, నేతలు కోళ్ళ వెంకటేష్, కట్టా సురేశ్ గుప్తా, వల్లంపల్లి లక్ష్మణ్, కుర్మయ్య గౌడ్, బి.వెంకటేశ్, శివరాం రెడ్డి, నగేశ్, నూరుద్దీన్,రెహమాన్, ఫయాజ్, కావలి రాజేందర్, వాకిటి శ్యామ్, పెద్దింటి మల్లేశ్, కల్లూరి గోవర్ధన్, సురేందర్ గౌడ్, గుంతలి రవి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ, రవాణా, అర్ అండ్ బీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలోని యాక్సిడెంట్స్ జోన్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలోని మక్తల్, కృష్ణ రోడ్లపై ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటితో పాటు జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్న గ్రామాల వద్ద కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఆయా ప్రాంతాల్లో రోడ్డు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అలాగే జిల్లా కేంద్రంలో ఏమైనా రోడ్డు ప్రమాద ప్రాంతాలు ఉన్నాయా ? అని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో రోడ్డు భద్రత సామాగ్రి, రేడియం స్టిక్కర్లు అమర్చాలన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్‌ను నియంత్రించాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ ఏటా సంభవిస్తున్న మరణాలలో రోడ్డు ప్రమాద మరణాలే జిల్లాలో ఎక్కువ ఉంటున్నాయని, రోడ్డు ప్రమాద మరణాల గ్రాఫ్ తగ్గాలంటే రోడ్డు భద్రతను , ట్రాఫిక్ నియమాలను వేగ నియంత్రణను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ ల వారీగా 49 లొకేషన్ లను (హాట్ స్పాట్) రోడ్డు ప్రమాద ప్రాంతా లుగా గుర్తించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జాతీయ రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం కుదరదని, ఆయా రహదారులకు ఇరువైపులా ఉండే గ్రామాల ప్రజలు అప్రమ త్తంగా ఉండి, రోడ్డు జాగ్రత్త లు పాటించాల న్నారు. జిల్లాలో ఇంత వరకు రోడ్డు ప్రమాదాలు పగటి వేళలలోనే జరిగాయని ఎస్పీ తెలిపారు. హెల్మెట్లు ధరించక పోవడం, మద్యం తాగి వాహనాలు నడపడం కూడా రోడ్డు ప్రమాదాల కు ప్రధాన కారణాలు అవుతున్నా యన్నారు. రోడ్డు మలుపుల వద్ద కూడా తరచూ ప్రమా దాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇక ఇంటర్నల్ రోడ్లలో జిల్లా కేంద్రానికి సమీపం లోని ద్వారక స్కూల్, ఎర్ర గుట్ట, లింగంపల్లి, అంత్వార్ గేట్, మద్దూరు, నిర్జింత, పల్లెర్ల రూట్ల లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అర్ అండ్ బి ,పంచాయతీరాజ్ అధికారులు ప్రమాదాలు జరగ కుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలోని ద్వారక స్కూల్, ఎర్రగుట్ట వద్ద భారీ కేడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లాలోని కాచ్ వార్ వద్ద టోల్ ప్లాజా ఎప్పుడు పూర్తి అవుతుందని కలెక్టర్, ఎస్పీ మహబూబ్ నగర్ జాతీయ రహదారి ఏ ఈ సురేందర్ ను అడిగి తెలుసుకున్నారు. జిల్లాకేంద్రంలో వాహనదారులు రాంగ్ రూట్లలో వస్తుండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆర్టీవో వీరా స్వామి సమావేశంలో తెలపగ, వాహనదా రులకు అవగాహన కల్పించాలని, గూడ్స్ వాహనాలలో ప్రయాణికుల రవాణాలను అరికట్టాలని ఎస్పీ సూచించారు. జిల్లా కేంద్రం లోని బస్టాండ్ లోపలికి ప్రైవేట్ వాహనాలు ఎక్కువగా వస్తున్నాయని, సాయంత్రం వేళల్లో బస్టాండ్ వద్ద పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కోరారు.ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ. బస్టాండ్ వద్ద సాయంత్రం వేళలో ఈవ్ టీజింగ్ జరుగుతున్న ట్లు తన దృష్టికి వచ్చిందని, బస్టాండ్ వద్ద నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ఇకపై ప్రతి నెలా రోడ్డు భద్రత కమిటీ సమావేశాలు నిర్వహించ డం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెబ్ సైట్‌లో కమిటీ సమావేశం, చర్చించిన అంశాలను పొందుపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీఎస్పీలు సత్య నారాయణ, వెంకటేశ్వర్లు, ఆర్టీవో మౌనిక గాం ధీ, ఆర్ అండ్ బి అధికారి రాములు, మున్సిపల్ కమిషనర్ సునీత, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్

ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్,విద్యార్థులు ఈ వయసులో జీవిత లక్ష్యంపై దృష్టి సారించి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృందం, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ప్రణాళికా ప్రకారం ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా చదు వుతూ ముందుకు వెళ్లాలన్నారు. జీవితంలో లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎన్నో ప్రాబ్లమ్స్ వస్తూ ఉంటాయని వాటిని లెక్కచేయకుండా మన లక్ష్యంపై దృష్టి సారించి విజయం సాధించాలన్నారు.జిల్లాలో ప్రతి కళాశాలలో యాంటీ ర్యాగింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని ప్రతి స్కూలు కళాశాలలో ఫిర్యాదుల బాక్స్‌లు ఏర్పాటు చేయడం జరి గిందని విద్యార్థులు ఎలాంటి ఫిర్యాదులు ఉన్న ఆ బాక్స్‌లో వేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచి అట్టి ఫిర్యాదులపై ఎంక్వయిరీ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు కళాశాలకు వచ్చిపోయే సమయంలో ఆకతాయిలు వేధిస్తే వెంటనే 100 డయల్‌కు లేదా జిల్లా షి టీమ్ నెంబర్‌కు 8712670398 సమాచారం ఇవ్వాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని వారిపై ఎంక్వయిరీ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్క పౌరుడు యూనిఫామ్ లేని పోలీసే అని గుర్తించుకోవాలని అన్నారు. ప్రజలు, మహిళలు ఎక్కువగా సంచరించే ప్రదేశాల్లో మఫ్టీలో షి టీమ్

పోలీసులు తిరుగుతూ మహిళల అగ్యాత్యాలు జరగకుండా చూస్తుంటారని తెలిపారు.ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు ఆన్లైన్ మోసాలు, బ్యాంకు సేవల మోసాలు, లోన్స్ అప్స్,వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, ఫేక్ విడియో కాల్స్ మొదలగు వాటి పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో గుర్తు తెలియని వారితో చాటింగ్ చేయవద్దని ఇతరులు పెట్టే మెసేజ్లకు స్పందించవద్దని సూచించారు. ఆన్లైన్ వేధింపులు బ్లాక్మెయిల్ చేయడం వంటి ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించి అడ్డుకట్ట వేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అలాగే సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడిపి తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండ కెరీర్ పై దృష్టి సారించాలని ఎస్పీ తెలిపారు. విద్యార్థులు రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని ముఖ్యంగా విద్యార్థులు బైక్స్ నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని, రాష్ డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కే సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి రంగారెడ్డి, నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు పోలీస్ కళాబృందం సురేందర్, శేఖర్, లింగన్న, కళ్యాణి,షీటీం పోలీసులు శ్రీదేవి,బల్ రాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఖబడ్దార్ బాల్క సుమన్

నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు

కోహెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద ధర్మయ్య

కోహెడ ఫిబ్రవరి 06 జనం సాక్షి:

కెసిఆర్ దగ్గర ప్రతినిత్యం ఊడిగం చేసే మోసే ఓ పనికిమాలిన బాల్క సుమన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి నీది కాదు బిడ్డ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని కాంగ్రెస్ పార్టీ కోహెడ మండల అధ్యక్షుడు ధర్మయ్య మండిపడ్డారు. వెంటనే క్షమాపణ చెప్పకపోతే తెలంగాణలో నిన్ను తిరగనివ్వమని మర్యాదగా ఉండదు ఆయన అన్నారు. బాల్క సుమన్ మా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనుసైగా చేస్తే చాలునిన్ను పాతాళనికి తోక్కడం ఖాయం అని ఆయన అన్నారు. నువ్వు కేసీఆర్, కేటీఆర్ పేరు చెప్పుకొని ఎన్ని కుంభకోణాలు చేశావో అన్ని బయటపెడతాం అని అన్నారు. త్వరలోనే తెలంగాణలో నువ్వు ఎక్కడ తిరిగిన అడ్డుకుంటాం అన్ని హెచ్చరించారు. వెంటనే ముఖ్యమంత్రి, మా నాయకుడు రేవంత్ రెడ్డికీ క్షమాపణ చెప్పు, ఇప్పటి కైనా నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడు లేదంటే నిన్ను రాష్ట్రంలో ఎక్కడ నిన్ను తిరగనియ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వింజపల్లి మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, గొరిట్యాల లక్ష్మణ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి, నాయకులు బందెల బాలకిషన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూలం శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షు లు చింతకింది శంకర్,మైనార్టీ అధ్యక్షులు అంకూస్, ముంజ తిరుపతి, గూడ స్వామి, సనత్ రెడ్డి, ముంజ ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, బైరి సుధాకర్, కరివేద చంద్ర రెడ్డి, తిరుపతి రెడ్డి, ముంజ శివ, తుటి చంద్రరెడ్డి, చెప్యాల రవీం దర్, చాంద్ బాయ్, పద్మరెడ్డి, బొబ్బల కనకరెడ్డి, చిగురు కొము రయ్య, లింగాల కుమార్, గర్రెపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులలో సృజనాత్మకత శక్తి, బిజినెస్ డెవలప్ మెంట్ స్కిల్స్‌ను వెలికి తీయాలి

ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి

విజయవంతమైన ఫుడ్ ఫెస్టివల్

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 6(జనం సాక్షి):

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శ్రీపురం రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ, పిజి (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది. ఫెస్టివల్‌లో దాదాపుగా 50 స్టాల్‌లో 100 రకాల వివిధ ఆహార పదార్థాలు మరియు 20 రకాల గేమ్స్‌ను కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి పాల్గొని వివిధ రుచులను ఆస్వాదించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ శర్మ కళాశాల సమస్యలను కూచుకుల్ల రాజేష్ రెడ్డి కి విన్నవించగా కచ్చితంగా విద్యాభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇస్తూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత శక్తి మరియు బిజినెస్ డెవలప్ మెంట్ స్కిల్స్ వెలికి తీస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్ల ఈశ్వర్ రెడ్డి, జక్క రాజుకుమార్ రెడ్డి, తీగల సునేంద్ర వివిధ వార్డుల కౌన్సిలర్లు, వివిధ కళాశాలల అధ్యాపక బృందం, కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ విజయ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

భువనగిరి ఎస్సీ హాస్టల్ సందర్శించిన కవిత

మా డిమాండ్‌కు తలొగ్గి విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

భువనగిరి,ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : భువనగిరిలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినుల ఆత్మహత్యపై అలస్యంగానైనా.. తమ డిమాండ్‌కు స్పందించి దర్యాప్తునకు విచారణ అధికారిని నియమించినందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'ఎక్స్' ట్విటర్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. నిష్పక్ష పాతంగా, లోతుగా విచారణ జరిపించి కాలయాపన చేయకుండా ఇద్దరు బాలికల మరణానికి కారకులైన దోషులను త్వరగా గుర్తించి కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హబ్సిగూడకు చెందిన భవ్య (15), వైష్ణవి (15) భువనగిరిలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో ఉంటూ భువనగిరి పట్టణంలోని బీచ్ మహల్లా ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నారు. అయితే శనివారం సాయంత్రం ఆ ఇద్దరు విద్యార్థినిలు వారు ఉండే హాస్టల్ గదిలో ఫ్యాన్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. భువనగిరి ఎస్సీ బాలికల హాస్టల్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మంగళవారం ఉదయం సందర్శించారు. పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ఎస్సీ హాస్టల్లోని ఒకే గదిలో ఆత్మహత్య చేసుకున్న ఘటనపై కవిత ఆరా తీశారు. ఘటన జరిగి మూడు రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని కవిత మండిపడ్డారు. కవిత హాస్టల్‌ను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం కమిటీ వేస్తున్నట్లు ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా కవిత ట్వీట్ చేశారు. ఇద్దరు బాలికలు ఆత్మహత్య చేసుకున్న ఘటనపై తమ డిమాండ్‌కు స్పందించి.. ఆలస్యంగానైనా దర్యాప్తునకు విచారణ అధికారిని నియమించినందుకు ధన్యవాదాలు అని కవిత తన ట్వీట్‌లో పేర్కొన్నారు. నిష్పక్షపాతంగా, లోతుగా విచారణ జరిపించి కాలయాపన చేయకుండా ఇద్దరు బాలికల మరణానికి కారకులైన దోషులను త్వరగా గుర్తించి కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

కులగణన తరవాతే స్థానిక ఎన్నికలు

బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే : ఎమ్మెల్సీ కవిత డిమాండ్

వరంగల్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి): రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన మేరకు 6 నెలల్లో కులగణన చేపట్టడానికి తక్షణమే పక్రియ ప్రారంభించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఆగమాగం నిర్వహించాలనుకుంటే ఊరుకోబోమని ఆమె హెచ్చరించారు. మంగళవారం వరంగల్ లో బీసీ హక్కుల సాధన కోసం భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిహార్ లో కుల గణన చేసినా కోర్టుల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని, కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తామని హామీ ఇచ్చి చేయలేదని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలని, అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచినా ముందడుగు వేయలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కొత్తగా దాదాపు 24 వేల మంది బీసీలు ఎంపీటీసీలు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లు, జడ్పీటీసీలు అవుతాయని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని గుర్తు చేశారు. ఈ రీత్యా పరిపాలనలో బీసీ భాగస్వామ్యం ఉండాలంటే తక్షణమే జనగణన పక్రియను ప్రారంభించాలని పునరుద్ఘాటించారు. అలాగే, బీసీల సంక్షేమ కోసం ప్రతి ఏటా రూ. 20 వేల కోట్లు బ్జడెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కాబట్టి ఈ 2024-25 బ్జడెట్ లో ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు కేటాయించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సబ్ ఎ÷-లాన్ కి చట్టబద్ధత కల్పించాలని, ఎంబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనగామా జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని అన్నారు. అంతేకాకుండా, అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, దీనిపై ఏప్రిల్ 11 లోపు ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని కవిత డిమాండ్ చేశారు.

రేవంత్ అసభ్యపదజాలంపై కవిత ఆగ్రహం

పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. 'ఎక్స్' వేదికగా సీఎం వైఖరిపై మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై అసభ్య పదజాలం ప్రయోగించిన సీఎం రేవంత్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై పోలీసులు కేసు నమోదు చేయకపోతే న్యాయస్థానాలను ఆశ్రయి స్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే, దళిత బిడ్డ బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబించిన విధానాలనే ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తోందని విమర్శించారు. తెలంగాణలో ఢిల్లీ రిమోట్ కంట్రోల్ పాలన రాచరిక వ్యవస్థను తలపిస్తోందన్నారు. సూర్యునిపై ఉమ్మేస్తే అది తిరిగి మీ మీదే పడుతుందన్న విషయం రేవంత్ రెడ్డి మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను సాధించిన కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని కవిత వ్యాఖ్యానించారు.

డుమ్మా టీచర్లపై కఠిన చర్యలు: డిఇవో

జనగామ, ఫిబ్రవరి 6 (జనంసాక్షి): పాఠశాలకు సక్రమంగా రాని టీచర్లపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారి హెచ్చరించారు. కొందరు విద్యారంగాన్ని భ్రష్టు పట్టించేలా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆశయాన్ని అమలు చేయని వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన చదువు చెప్పి వారి భవిష్యత్తు బంగారుబాట వేయాలని ఆయన సూచించారు. కొన్నిచోట్ల పాఠశాలకు రాకున్నా సంతకాలు చేసుకుంటూ వ్యవహారం నడిపిస్తున్నారని పలువురు డిఇవో దృష్టికి తీసుకుని వచ్చారు. పాఠశాలకు రాని వ్యవహరంపై పూర్తి విచారణ జరిపి శాఖా పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సర్కార్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలే తప్పా ఇలా హాజరు రిజస్టర్‌లో సీఎల్ అని రాసుకుంటూ ఇష్టారాజ్యంగా విధులకు డుమ్మా కొట్టడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వారసత్వ ఉద్యోగాల్లో నిబంధనలు వద్దు

ఆదిలాబాద్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి): సింగరేణి వారసత్వ ఉద్యోగాల్లో సర్వీస్‌తో నిమిత్తం లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. వివిధ విభాగాల్లో విధులు నిర్వహించి అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న సంవత్సరం కాలం ఉన్న కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా వారసత్వ ఉద్యోగాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే దశలవారీ ఆందోళనలు చేపడతామన్నారు. ప్రభుత్వం ఉద్యోగ ప్రకటన చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఒక్క రోజు సర్వీసు ఉన్న కార్మికుల వారసులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘ కాలంగా సింగరేణిలో విధులు నిర్వహిస్తూ సంస్థకు రూ.కోట్ల లాభాలను ఆర్జించేందుకు భాగస్వాములైన తమకు వారసత్వ ఉద్యోగాల్లో అవకాశం లేదని పేర్కొనడం అన్యాయమన్నారు. భూగర్భ గనుల్లోపనిచేస్తూ ఇంతకాలం సంస్థకు వీరు ప్రాణం పోశారని అన్నారు.

అడవుల రక్షణకు కఠిన చర్యలు

భద్రాద్రి కొత్తగూడెం,ఫిబ్రవరి 6 (జనంసాక్షి): జిల్లాలో అటవీ భూములను ఆక్రమించే వారిని, అటవీ జంతువులను వేటాడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు. ఇలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోబోతున్నారు. ఇందు కోసం పోలీస్, అటవీశాఖలు సంయుక్తంతో పనిచేసి అటవీ సంపదను కాపాడాలన్న లక్ష్యంతో కార్యాచరణ సిద్ధం చేశారు. అటవీ, పోలీస్ శాఖలు సమ న్వయంతో జిల్లాలో అటవీ సంపదను కాపాడుకోవాలని అన్నారు. అటవీ సంపద ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఒక్కటైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ సంపద అక్రమార్కుల పాలు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అటవీ సంపదను కాపాడుకునేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న చెక్‌పోస్టులతో పాటు అదనంగా ఆరు చెక్‌పోస్టుల ఏర్పాటునకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. కలప అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏజెన్సీ గ్రామాల్లో అటవీ సంపదను దోచుకునే వారిపై ఇకనుంచి సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.అటవీ భూముల ఆక్రమణ దారులపై చట్టపరంగా చ ర్యలు తీసుకునే విధంగా పోలీస్ శాఖ, అటవీ శాఖ సమన్వయంతో పనిచేసే విధంగా ప్రణాళికను రూపొందిస్తున్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, ఫిబ్రవరి 6 (జనంసాక్షి): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్నేహా భావాన్ని పెంపొందిస్తాయని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని హైస్కూల్ ఎదురుగా ఉన్న గ్రౌండ్లో కేపీఎల్ సీజన్ క్రికెట్ టోర్నమెంట్ ను బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో పట్టుదల, కృషి ఉంటే దేనినైనా సాధించవచ్చన్నారు. క్రీడల వలన శారీరక దార్యుఢంతో పాటు స్నేహాభావాన్ని పెంపొందించ వచ్చన్నారు. క్రీడల ద్వారా సమాజంలో మంచి గుర్తింపు క్రీడాకారుడికి ఉంటుందన్నారు. ఈనెల 15 వరకు జరిగే క్రికెట్ టోర్నమెంట్ లో మొత్తం 41 జట్లు తలపడనున్నాయని తెలిపారు. కోరం కనకయ్య ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ కార్యక్రమంలో స్థానిక ఎస్సై గన్ రెడ్డి రమణారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, టోర్నమెంట్ నిర్వాహకులు బోడా మంగీలాల్ నాయక్, మూడు గణేష్ నాయక్, కత్తుల అఖిల్, సంజయ్, ఇస్లావత్ రెడ్డి నాయక్, భద్రు, సర్దార్, మోకాళ్ళ పోషాలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్..

దమ్మపేట ఫిబ్రవరి 6 (జనంసాక్షి): దమ్మపేట మండల కేంద్రం లో ప్రజా ప్రెస్ క్లబ్,గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ క్యాంప్ ని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించరు.ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో భవిష్యత్తులో చేయాలని ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకొవలి అన్నారు. ఆరోగ్య శిబిరానికి సత్తుపల్లి నగరానికి చెందిన సురక్ష విజేత హాస్పటల్ డాక్టర్లు వచ్చి ఉచితంగా ప్రజలకు పరీక్షలు నిర్వహించ మందులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ ఇక్కడే పరీక్షలకు వచ్చిన వారు ఎవరైనా ఆరోగ్యపరంగా గా ఏవైనా అవసరం ఉంటే సత్తుపల్లి సురక్ష విజేత హాస్పిటల్ కి రాగలరు అని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది ఇలాంటి గొప్ప కార్యక్రమంలో మేము పాలు పంచుకోవటం మాకు ఎంతో ఆనందంగా ఉంది భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ప్రెస్ క్లబ్ వారు మరెన్నో చేయాలి.ఇలాంటి కార్యక్రమాలకి మా వైద్యశాల వైద్యులు పూర్తి సహకారం ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్ కే దస్తగిర్ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులు సంఘం అధ్యక్షులు ఎండీ వహబ్, కెమిస్ట్ అండ్ డ్రగెస్ట్ మండల అధ్యక్షులు కొణిజర్ల ఉమ మహేశ్వరరావు,దారా సతీష్,ల్యాబ్ టెక్నీషియన్స్ నాగేశ్వర రావు, గోపి,ఆర్ఎంపీ యూనియన్ సెక్రటరీ దొడ్డకుల పృథ్వీరాజ్,దారా సతీష్, సహకారం తో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు,ఎంపీపీ సోయం ప్రసాద్,మండల కాంగ్రెస్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్,కక్కిరాల రమేష్,పగడాల రాంబాబు,సాయిల నర్సి,ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు,గ్రామీణ వైద్యులుతో పాటు రక్త పరీక్ష కేంద్ర నిపుణులు పాల్గొనటం జరిగింది.

ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యత ఉంది

ఓటరు జాబితా పరిశీలకురాలు బాల మాయాదేవి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని, ఆరోగ్యవంతమైన ఓటర్ జాబితా తయారు చేయాలని జాబితా పరిశీలకురాలు సీనియర్ ఐఏఎస్ అధికారి బాల మాయాదేవి తెలిపారు. మంగళవారం ఐడిఓసి సమావేశపు హాలులో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం, తుది ఓటరు జాబితా ప్రకటన తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో బాగంగా వచ్చిన ఫారం క్లెయిమ్స్ ను పరిశీలించారు. తొలగింపుల జాబితా, చేర్పుల జాబితా సిద్ధం చేయాలన్నారు. ఈ నెల 8 న లోక్ సభ ఎన్నికల ఓటరు తుది జాబితా విడుదల చేయనున్నందున అర్హులైన యువత ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు,మరణించిన ఓటరు ను తొలగింపుకు వచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలించాలన్నారు. అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కు కలిగి ఉండాలని అన్నారు. తుది జాబితా విడుదల చేయుటకు చర్యలు తీసుకోవాలని, ఓటరు జాబితా రూపకల్పనపై నియోజకవర్గాల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి బుధవారం సమావేశం నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐ టి డి ఏ పి ఓ ప్రతిక్ జైన్, అదనపు కలెక్టర్ పి రాంబాబు, కొత్తగూడెం ఆర్డీవో శిరీష, ప్రత్యేక ఉప కలెక్టర్ కాశయ్య, ఎన్నికల విభాగం తాసిల్దార్ దారా ప్రసాద్, నియోజకవర్గ కేంద్ర తాసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : జిల్లా కేంద్రంలో హేమచంద్రాపురం జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ నందు 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ రవి ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లలో సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారని ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు ఎస్పీకి వివరించారు. అనంతరం ఆయన మట్లాడుతూ.. పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు. అద్భుతంగా చేసిన పరేడ్ ను చూస్తే తమ శిక్షణ రోజులు గుర్తొస్తున్నాయని ఈ సందర్భంగా తెలియజేసారు.అనంతరం పెరేడ్ లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబ, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు.ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు,ఎస్బీ సిఐ నాగరాజు, అడ్మిన్ ఆర్ఐ రవి,,హెూంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

పూలే గురించి ఇప్పుడు గుర్తొచ్చిందా

● పదేళ్ల పాటు ఎక్కడ పోయారో చెప్పాలి ● ఎమ్మెల్సీ కవితకు కాంగ్రెస్ నేతల ఘాటు ప్రశ్న

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి): మహాత్మా జ్యోతిరావు పూలే గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గులాబీ నేతలు ఒక చెప్పు చూపిస్తే.. తాము వెయ్యి చెప్పులు చూపిస్తామని హెచ్చరించారు. బాల్క సుమన్ ఎవడో తెల్వదని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబ అరాచకాలకు ఎంతో మంది బలయ్యారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పల్లె జీవితం నుంచి, ప్రజల్లో నుంచి వచ్చిన నాయకుడని తెలిపారు. ప్రగతిభవన్ గడీలను కూల్చి ప్రజలు తమ సమస్యలను చెప్పుకుంటున్నారని అన్నారు.అందెశ్రీ రాసిన గేయాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించిన ఘనత కాంగ్రెస్‌దని అన్నారు. సెప్టెంబర్ 17వ తేదీపై మాజీ సీఎం కేసీఆర్‌కు కనీస అవగాహన లేదని చెప్పారు. సబ్ ప్లాన్ కింద వచ్చిన నిధులన్నీ కేసీఆర్ కుటుంబం మింగేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్‌పైనా ప్రజలకు విశ్వాసం పెరిగిందని తెలిపారు. కేసీఆర్ నియంత పాలనను ప్రజలు తొక్కి పాతరేశారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు చెప్పులు, చేతులు చూపించుడు మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ కోసం జీవితాలను త్యాగం చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని ఎమ్మెల్యే మందుల సామేలు పేర్కొన్నారు. పదేళ్లలో మహాత్మా జ్యోతిరావు పూలే కల్వకుంట్ల కవితకు గుర్తుకు రాలేదా.. అని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన సబ్ ప్లాన్, మూడెకరాల భూమి ఏమైందని నిలదీశారు. సలాంలు, గులాంలు చేసిన వారికే దళిత బంధు ఇచ్చారన్నారు. బీసీల గురించి, జ్యోతి రావు పూలే గురించి మాట్లాడే నైతిక హక్కు గులాబీ నేతలకు లేదన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సామాజిక వర్గాలు, కార్పొరేషన్లు అన్ని నిర్వీర్యం అయ్యాయని మండిపడ్డారు. ఓట్ల కోసమే కేసీఆర్ తెలంగాణలో సామాజిక వర్గాలను వాడుకున్నారని ఆరోపించారు. అధికారం కోల్పోయి కల్వకుంట్ల కుటుంబం మైండ్ బ్లాంక్ అయ్యిందన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కల్వకుంట్ల తరం సరిపోతదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మొన్నటి అసెంబ్లీలో తగిన గుణపాఠం చెప్పిన కల్వకుంట్ల కుటుంబానికి సిగ్గు రాలేదని దెప్పిపొడిచారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌కు ప్రజలు అదే గుణపాఠం చెబుతారని రాములు నాయక్ హెచ్చరించారు.

పత్తి కొనుగోళ్ల కోసం రైతుల ఆందోళన

భద్రాద్రి కొత్తగూడెం,ఫిబ్రవరి 6 (జనంసాక్షి): పత్తి పంటను కొనుగోలు చేయడం లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన రైతులు జిన్నింగ్ మిల్లు వద్ద మంగళవారం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. వివరాలిలా ఉన్నాయి. లక్ష్మీపురం తోపాటు ఇతర గ్రామాలకు చెందిన పత్తి రైతులు తమ పత్తిని జిన్నింగ్ మిల్లు వద్ద విక్రయించేందుకు వెళ్లగా.. దిగుమతి చేసుకోకుండా క్వింటాకు 10 కిలోల చొప్పున తారం తీస్తున్నారని ఆవేదనకు గురై ఆందోళనకు దిగారు. పత్తిని ఎలాంటి తారం లేకుండా పత్తిని కొనుగోలు చేయాల్సిన సిబ్బంది తారం పేరుతో క్వింటాకు 10 కిలోలు తగ్గించి తమకు నష్టం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని, తెచ్చిన పంటను కూడా కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. కాగా.. రైతులు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగడంతో సుమారు కిలోమీటర్ మేర రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

కేంద్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే

మాజీమంత్రి ఈటెల రాజేందర్ వ్యాఖ్య

వరంగల్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి): కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వమే వస్తుందని మాజీమంత్రి ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు నర్సంపేటలో ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏప్రిల్‌లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ సర్వసన్నద్ధమవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రజలందరూ ఈసారి కూడా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికే పట్టం కట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాట్లు లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేశారన్నారు. ప్రపంచంలో భారతదేశానికి అత్యంత గుర్తింపు తెచ్చిన ఘనత మోదీదేనని చెప్పారు. రాష్ట్రంలో దళిత బంధు, బీసీ బంధుతో ప్రజలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేశారని ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో ఓట్లు దండుకొని గద్దెనెక్కిందని.. వాటిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఈటల రాజేందర్ అన్నారు.

ఇంద్రవెల్లి పాపం నాటి కాంగ్రెస్ ప్రభుత్వానిదే

ఇప్పుడు రేవంత్ వచ్చి నివాళి అర్పించడం దారుణం

కెసిఆర్ వల్లనే గిరిజనుకలు మేలు : ఇంద్రకరణ్

నిర్మల్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి): దాదాపు 40 ఏళ్ల క్రితం అప్పటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా అంజయ్య ఉన్న సమయంలోనే ఇంద్రవెల్లిలో ఆదివాసులను బలి తీసుకున్నారని, నాటి ఇంద్రవెల్లి కాల్పుల పాపం ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్‌లోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్పట్లో సంచలనం సృష్టించిన ఇంద్రవెల్లి పోలీస్ కాల్పుల ఘటనను యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఖండించిందన్నారు. ఈ మారణకాండలో 250 మందికి పైగా ఆదివాసులు మరణించారన్నారు. గత చరిత్ర తెలియని ఇప్పటి కాంగ్రెస్ న

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
07 ఫిబ్రవరి 2024

ప్రత్యేక అధికారులు విధులను కట్టుదిట్టంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో,ఫిబ్రవరి 6 (జనంసాక్షి) :
గ్రామ పంచాయతీ విధులను ప్రత్యేక అధికారులు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు అందే సేవలలో ఇబ్బందులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని, నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం విధులను ప్రత్యేక అధికారులు కట్టుదిట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీలకు నియమించిన ప్రత్యేక అధికారులకు, గ్రామ పంచాయతీ విధులు, నూతన పంచాయతీ రాజ్ చట్టం, తదితర అంశాలపై ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో సర్పంచ్ ల పదవి కాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, గ్రామాలలో మంచి పరిపాలన అందించే అవకాశం మనకు లభించిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన పెంచుకొని విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, పంచాయతీ నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపు, అభివృద్ధి పనులు, తదితర అంశాలపై అవగాహన

పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామసభ, గ్రామ పంచాయతీ తీర్మానాలను స్కాన్ చేసి భద్రపరచాలన్నారు. నేడు గ్రామసభలు నిర్వహించాలని, నేటి నుండి ఈ నెల 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టాలని అన్నారు. డ్రై డే కార్యాచరణ చేయాలన్నారు. ఈ నెల 15న ప్రత్యేక గ్రామసభ చేపట్టి, పారిశుద్ధ్య కార్మికుల సన్మానం చేయాలని, యువతను పెద్దఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. ప్రత్యేక అధికారులు ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత కల్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ లో ప్రస్తుత పారిశుధ్య పరిస్థితిని గమనించాలని, చెత్త సేకరణ, ఇంటి వద్ద తడి, పొడి చెత్త వేరు చేయడం , గ్రామాలలో రోడ్డుపై చెత్త వేయకుండా ఉండడం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటి సరఫరా లీకేజీల లేకుండా చూడాలని, ఓపెన్ బావులను పూడ్చడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, మార్కెట్ లలో ప్రత్యేక శ్రద్ధ వహించి పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పచ్చదనం సంరక్షించే దిశగా మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, అలాగే నర్సరీలను పరిశీలించి అక్కడ ఉన్న మొక్కల సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు సైతం ప్రత్యేక అధికారుల పాలనలో స్పష్టమైన మార్పు కనిపించాలని, చిరకాలం ప్రజలు గుర్తుంచుకొనేలా సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, డిఆర్డీవో విద్యాచందన, డివిజనల్ పంచాయతీ అధికారులు ప్రభాకర్, పుల్లారావు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల పంటలపై రసాయన మందులు

తక్కువగా ఉపయోగించి సాగు చేయాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రఘునాధపాలెం, ఫిబ్రవరి 6 (జనంసాక్షి):
మంగళవారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వెంకటాయపాలెం గ్రామంలో గిరిజన రైతు బానోత్ కిషోర్ నాయక్ కూరగాయలు సాగు చేస్తున్న టమాట పొలాన్ని సందర్శించినరాష్ట్ర వ్యవసాయ, చేనేత మరియు మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు .ఈ సందర్భంగా స్థానిక రైతులతో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.కూరగాయల పంట లపై రసాయన మందులు తక్కువగా ఉపయోగించి సాగు చేయాలని కోరారు.వాణిజ్య పంటలలోని ఒకటైన పామాయిల్ సాగు వల్ల రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని అన్నారు.ఆకుకూరలు సాగు చేసే రైతులకు ఆకుకూరలు నిలువ చేయుటకు మార్కెట్లో కొత్తగా వచ్చిన ప్రత్యేకమైన సంచులు ఉపయోగించడం వలన ఆకుకూరలు ఎక్కువ సమయం నిలువ ఉంటాయని అన్నారు.వాణిజ్య పంటలైన కూరగాయలను నిలువ ఉంచి గిట్టుబాటు ధరలకు అమ్ముకునే విధంగా మరియు మరియు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి తరలించి అమ్ముకునే విధంగా కొత్తగా మినీ వ్యాన్లపై కేబుల్ ద్వారా ఏసిలను మార్చుకునే టందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా అందిస్తుందని, వాటిని రైతులు వినియోగించుకోవాలని అన్నారు.

ప్రతి ఉద్యోగి విధిగా ఐటి టిడిఎస్ చేయించుకోవాలి..

జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లాలో ఉన్న అన్ని శాఖల డిడిఓలు, సిబ్బంది విధిగా ఆదాయపు పన్ను చెల్లింపుతో పాటు టిడిఎస్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కోశాధికారి రవి కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆదాయపు పన్ను టిడిఎస్ వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఉద్యోగి ముందుగానే ఆదాయపు పన్నును 12 నెలలుగా విభజించి ప్రతినెల వేతనం ద్వారా ఆదాయపు పన్ను శాఖకు చెల్లించి, తదుపరి ప్రతి త్రైమాసానికి టిడిఎస్ 24 క్యూ చేయించుకోవాలని సూచించారు.ఆదాయపు పన్ను చెల్లించి టిడిఎస్ చేయించుకోక పోతే రోజుకు రూ.200 చొప్పున అపరాధ రుసుముకి సంబంధించిన నోటీసులు అధికారులకు అందుతాయని తెలిపారు.అదే విదంగా ఆన్లైన్ ద్వారానే డిడిఓలు ఫామ్ 16 ఇవ్వవలసి ఉంటుందని అన్నారు.ఆదాయపు పన్ను పరిధిలో ఉన్న ప్రతి ఉద్యోగి విధిగా ఫిబ్రవరి వేతనంలో పన్ను మినహాయింపు చేసి ఆదాయపు పన్ను శాఖకు అందజేయాలని సూచించారు.తదుపరి హైద్రాబాద్ నుండి వచ్చిన ఆదాయపు పన్ను అధికారులు మానస్ రంజన్ బెహ్రా, పౌలియన్ హాంగ్ ఆదాయపు పన్ను విది విధానాలపై , 24 క్యూ, టిడిఎస్ ట్రేస్ పోర్టల్ ఎలా వినియోగించాలనే అంశంపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో సిఈ.ఓ సురేష్, జిల్లా ఆదాయపు పన్ను శాఖ అధికారి ప్రకాష్ శర్మ, ఏటిఓలు అనిల్ కుమార్, శ్రీనివాస్, ఎస్టిఓలు, ఇన్స్పెక్టర్స్ వీరెందర్, కిరణ్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదిలో నూరు శాతం ఫలితాలు సాధించాలి

- ప్రత్యేక తరగతులు చేపట్టాలి
- అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి
- జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
పది పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి నూరు శాతం ఫలితాలు సాధించే విదంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు 10వ తరగతి పరీక్షల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో అన్ని పాఠశాలల్లో మెరుగైన విద్యానందిస్తున్నామని, నూరు శాతం ఫలితాలు సాధించాలని సూచించారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ప్రత్యేక తరగతులు చేపట్టాలని , కొన్ని సబ్జెక్టులలో వెనుకంజలో ఉన్న విద్యార్థులకు అర్థమయ్యే విదంగా విద్యానందించాలని

అన్నారు. జిల్లా, మండల స్థాయి విద్యా శాఖాధికారులు అన్ని పాఠశాలలు, వసతి గృహాలలో నిరంతరం తనిఖీలు చేపట్టి పర్యవేక్షణ చేయాలని సూచించారు. హైద్రాబాద్ రోబోటిక్స్ అకాడమీ కింద జిల్లాలో ఎంపికైన 10 పాఠశాలల్లో విద్యార్థులకు రోబోటిక్స్ అకాడమీ ద్వారా నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో డిఈ.ఓ అశోక్, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంటౌన్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) :
గ్రంథాలయ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మంత్రి గ్రంథాలయ స్థలాన్ని పరిశీలించారు.
గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరితగతిన నూతన భవన నిర్మాణానికి మంచి ప్లాన్ తో చర్యలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కార్పొరేటర్ కమర్తపు మురళి, గ్రంథాలయ కార్యదర్శి మంజువాణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్,వాట్స్ అప్, ఇన్స్టాగ్రం లాంటి వాటి పట్ల జాగ్రత్తా

- మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు..
- జిల్లా యస్.పి చందనా దీప్తి..
- జనవరి నెలలో మొత్తం 23 పిర్యాదులకు 12 కేసుల నమోదు..

నల్గొండటౌన్, ఫిబ్రవరి 06(జనంసాక్షి):
నల్లగొండ జిల్లా షి టీమ్ బృందాలు మహిళా రక్షణలో ముందుంటూ ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ రక్షణ కల్పిస్తుందని, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా యస్పి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో జనవరి నెలలో మొత్తం 23 ఫిర్యాదులకు రాగ వాటి విచారణ అనంతరం 12 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో షి టీమ్ బృందాలు జిల్లా వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా దేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ మన్ననలు అందుకుంటున్నాయి నల్లగొండ షీ టీమ్స్ బృందాలు, రక్షణ కల్పించే విషయంలోనే కాదు మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా, పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ.ఆర్ కోడ్ స్కానింగ్ పద్దతిలో, వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా పిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షీ టీమ్స్ వారి వెన్నంటి నిలిచేలా ముందుకు సాగుతున్నాయి అన్నారు.సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లలో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వాటి ద్వారా పరిచయం పెంచుకోవడం, ఫోటోలు తీసుకొని మోసం చేస్తున్న కేసులు, వాట్సప్ ఫోటోలను స్క్రీన్ షాట్ తీసుకొని వాటిని మార్ఫింగ్ చేసి వాటినే ఆ అమ్మాయికి పంపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, అందువల్ల మహిళలు, యువతులు, అమ్మాయిలు చాలా జ్రాగ్రత్తగా ఉండాలని, సామాజిక మాధ్యమాలలో ఫోటోలు షేర్ చేసేటప్పుడు ఆలోచించి పోస్టు చేయాలని సూచించారు. అదే విధంగా పోస్ట్ చేసే ఫోటోలు ప్రైవసీలో ఉండేలా చూసుకోవాలని, సామాజిక మాధ్యమాలలో తెలియని ఫోన్ కాల్స్ వస్తే వాటిని ఎత్తవద్దని సూచిస్తున్నారు.మైనర్ బాలికలపై,మహిళలపై లైంగిక వేదింపులు జరుగుతున్నా మీరు మొదటగానే మాకు తెలియ పరిస్తే మీకు ఇబ్బంధి లేకుండా చూడగలము.మీరు చెప్పకుండా బయపడుతూ ఉంటే సమస్య పరిష్కారము కాదు ఇంకా ఎక్కువగా అవుతుంది కాబట్టి మీరు ఒక్క ఫోన్ కాల్ చేసి చెప్పగలరు అని తెలిపారు.మహిళా సమస్యలపై పిర్యాదు చేయడానికి సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు నల్లగొండ జిల్లా షీ టీం నెంబర్బీ – 8712670235 జిల్లా ఎస్పీ 8712670200, నల్లగొండ జిల్లా షీ టీమ్స్ ఇంచార్జీ ఆర్.గోపి సిఐ ఆఫ్ పోలీస్, 8712596748 మిర్యాలగూడ ఇంచార్జీ యస్.ఐ కోటేష 8096004465 నెంబర్లకు నేరుగా పిర్యాదు చేయవచ్చు.

టమాటా తోటలో సందడి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రైతు బాణోత్ కిషోర్ తోటలో కొబ్బరికాయ కొట్టి కోతను ప్రారంభించిన వ్యవసాయ మంత్రి

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి):
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు టమాటా తోటలో సందడి చేశారు. వ్యవసాయాన్ని ప్రాణ సమానంగా భావించే తుమ్మల వి.వి.పాలెంలో రైతు, కాంగ్రెస్ గ్రామ శాఖ కార్యదర్శి అయిన బాణోత్ కిషోర్ ఆహ్వానం మేరకు ఆయన సాగు చేస్తున్న టమాటా తోటను సందర్శించారు. గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన సంద్ర సత్యనారాయణ, హనుమంతరావు కుటుంబాలను పరామర్శించడానికి వి.వి.పాలెంలో పర్యటించిన ఆయన కిషోర్, జ్యోతి దంపతుల కోరిక మేరకు టమాటా తోటను పరిశీలించిన ఆయన తోటలో కలియ తిరుగుతూ రైతులతో ముచ్చటించారు. తొలుత కొబ్బరికాయ కొట్టి మూడెకరాల్లో సాగు చేసిన టమాటా పంట కోతను ప్రారంభించారు. ఎంత విస్తీర్ణంలో సాగు చేసినదీ అడిగి తెలుసుకున్నారు. టమాటాలు చేత పట్టుకుని నాణ్యత పరిశీలించారు. వాణిజ్య పంటలు సాగు చేసే రైతులు ఆంధ్రాతో పోలిస్తే మన దగ్గర చాలా తక్కువ మంది ఉన్నారని, వాణిజ్య సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మెళకువలు పాటించి పంట పండించడం ఎంత ముఖ్యమో పంటను సరైన సమయంలో విక్రయించడం కూడా అంతే ముఖ్యమని

వివరించారు. కోసిన తర్వాత త్వరగా పాడయ్యే టమాటా వంటి పంటలను సుదూర ప్రాంతాలకు తరలించి విక్రయించుకునే ఏసీ ట్రావెలింగ్ వ్యాన్లను 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వం రైతన్నలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహాన్ని వినియోగించుకుని రైతులు ఎక్కువ లాభదాయకంగా ఉండే వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యారగర్ల హనుమంతరావు, మాజీ ఎంపీటీసీ పద్మ, మండల నాయకులు మలీదు జగన్, గ్రామ శాఖ నాయకులు కాపా ఆదినారాయణ, కిలారు రమణ, కుతుంబాక సీతారాం, మూడు శంకర్, పంకు నరసింహారావు, బాణోత్ లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

గులాం జిలానీ కథ- భారత మత సమ్మేళనం

మత సామరస్యం ప్రగతిశీల దేశానికి మూలస్తంభం

ఖమ్మంజిల్లా బ్యూరో / భవాని సింగ్ (జనంసాక్షి):
అయోధ్యలో రామ మందిరం యొక్క చారిత్రాత్మక ప్రారంభోత్సవం కోసం జరుగుతున్న సందడి, సన్నాహాల మధ్య, జార?ండ్‌లోని హజారీబాగ్ నడిబొడ్డు నుండి హస్తకళ, ఐక్యత యొక్క స్ఫూర్తిదాయకమైన గాథ ఒకటి వెలువడింది. ఈ కార్యక్రమం చుట్టూ ఉన్న ఉత్సాహం, మధ్య, మూడవ తరం టైలర్ అయిన గులాం జిలానీ యొక్క చేతులు 40-అడుగుల పొడవు, 42-అడుగుల వెడల్పు గల అద్భుతమైన జెండాను కుట్టాయి, ఆ జెండా త్వరలో అయోధ్య ఆలయం యొక్క ఎత్తైన శిఖరాలను అలంకరించనుంది.భక్తికి, శ్రద్ధ కి ప్రతీక అయిన ఈ జెండా పై, ఒక వైపు హనుమంతుడు, మరొక వైపు హనుమంతుని భుజాలపై శ్రీరామ-లక్ష్మణుల చిత్రాలను కలిగి ఉంది. మహావీరుడు హనుమంతుని జెండాలు కుట్టడం లో ఎంతో నైపుణ్యం కలిగిన జిలానీ కళాత్మకత, అంకిత భావానికి ఇది నిదర్శనం. '100 కోట్ల మంది ప్రజలు కలలు కంటున్న చారిత్రక రామాలయాన్ని నేనే కుట్టిన జెండా అలంకరించడం గర్వంగా భావిస్తున్నానని, అవకాశం దొరికితే తప్పకుండా అయోధ్య దర్శిస్తానని' జిలానీ అన్నారు. హస్తకళా నైపుణ్యం మతపరమైన సరిహద్దులను అధిగమించిన ఈ మధుర క్షణం భారతదేశం యొక్క సంస్కృతి సంప్రదాయాల యొక్క గొప్ప లక్షణాలలో ఒకటి. తన తండ్రి అబ్దుల్ షకూర్ నుండి కుట్టు కళను నేర్చుకున్న జిలానీ, తరాలుగా అందజేసిన నైపుణ్య వారసత్వాన్ని కొనసాగిస్తూ ముందు తరాలకు అందిస్తున్నారు. అతని నైపుణ్యం, అంకితభావం భారతదేశ సమకాలీన సంస్కృతికి ఆధారమైన ఐక్యత, సహకార సారాంశాన్ని సూచిస్తాయి. జిలానీ పనిచేస్తున్న 'వీర్ వస్త్రాలయ%శీ%' బహుళత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇది 1977లో స్థాపించబడి, రామ నవమి, శివరాత్రి వంటి పండుగల సమయంలో అంతర్జాతీయ ఆర్డర్‌లను కూడా స్వీకరిస్తూ, పండుగ సందర్భాల కోసం సంవత్సరానికి 2 లక్షలకు పైగా జెండాలను తయారు చేస్తుంది. జనవరి 22న అయోధ్య ఆలయంలో రామ్ లల్లా విగ్రహం 'ప్రాన్ ప్రతిష్ఠ'కు ప్రధాని నరేంద్ర మోదీ హాజరవగా, జిలానీ లాంటి గాథలు భారతదేశ సమయోచిత స్ఫూర్తికి ఉదాహరణగా నిలుస్తున్నాయి.జిలానీ కృషి భారతదేశ సాంస్కృతిక సమ్మేళన సమగ్రతను ప్రతిధ్వనిస్తుంది. మత సామరస్యం భారతదేశ గుర్తింపు లో అంతర్భాగమని జిలానీల వంటి కథనాలు గుర్తుకు తెస్తాయి. భారతదేశం యొక్క సమకాలీన సంస్కృతి కేవలం ఆదర్శం మాత్రమే కాదని, మతపరమైన మార్గాల్లో ఐక్యతను పెంపొందించే శక్తివంతమైన వాస్తవమని గులాం జిలానీ వంటి వ్యక్తులు వివరిస్తున్నారు. భారతీయ ముస్లింలు తమ కళాత్మకతను జాతీయ దృక్పథంతో విలీనం చేస్తూ ఆదర్శప్రాయులుగా నిలుస్తున్నారు. వారి అంకితభావం విభజనలను అధిగమించే కథనాన్ని తిప్పి కొటుతుంది , భారతదేశం యొక్క బహుళత్వ నేపథ్యం లో, మత సామరస్యం ప్రగతిశీల దేశానికి మూలస్తంభమని ధృవీకరిస్తుంది.

మేరాజ్ సందర్భంగా నైతిక విలువలను పాటిద్దాం:షేఖ్ అబ్దుల్ బాసిత్..

ఖమ్మంజిల్లా బ్యూరో, ఫిబ్రవరి 6 (జనంసాక్షి):
మానవ సమాజం నిజ దైవాన్ని మరచి, భూమి మీద అధర్మం, అన్యాయం ,అరాచకం పెరిగి పోయిన ప్రతి సారి సృష్టి కర్త అయిన దైవం తన దాసులలో ఉత్తములను సందేశహరునిగా ఎన్నుకుని వారి ద్వారా తిరిగి సమాజం లో ఎకేశ్వరవాదం, న్యాయం ధర్మం నెలకోనేలా చేస్తాడు.అలా ఈ భూమి మీద లక్ష ఇరువై నాలుగు వేల మంది ప్రవక్తలు వివిధ కాలాలలో, వివిధ ప్రాంతాల్లో ప్రభవింప బడ్డారని ఇస్లాం బోధిస్తుంది. అలా పంపబడిన ప్రవక్తలలో అంతిమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం.ప్రతి ప్రవక్త మానవాళికి అందించిన సందేశం ఒక్కటే .మానవులందరికీ సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే. మానవులందరూ ఒకే జంట ఆదాం హవ్వాల సంతానం. పరస్పర సోదరులు.ఈ జీవితం శాశ్వతం కాదు. శాశ్వత మైన జీవితం మరణానంతర జీవితం.ఆ శాశ్వత జీవితానికి, ఈ జీవితం ఒక పరీక్షా సాధనం.ఒక్కడైనా సృష్టి కర్తను ఆరాధిస్తూ, ఆయన ప్రవక్తలు చూపిన మార్గంలో జీవించే వారికి శాశ్వత జీవితం స్వర్గం.ఈ జీవితమే శాశ్వతం అనుకుని ఒక్కడైనా దైవాన్ని ఆయన ఆదేశాలను బేఖాతరు చేస్తూ జీవిస్తే మరణానంతర జీవితం శాశ్వతంగా నరకాగ్నికీ ఆహుతి కావాల్సి ఉంటుంది.ఈ జీవితం సత్యాన్ని మానవాళికి తెలియజేయడానికి ఎన్నుకోబడిన అంతిమ దైవ సందేశహరుడు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లా ఒక అలైహి వసల్లం జీవితం కాలం లో సంబవించిన అతి ముఖ్యమైన ఘటన మేరాజ్ సంఘటన.మేరాజ్ అనగా అరబ్బీ లో అధిరోహించడం, లేదా నిచ్చెన అని అర్థం. సృష్టి కర్త అయిన అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ఆకాశాల మీద కు రప్పించి సమాజ సంస్కరణ కోసం చేసిన హితబోధ ఈ సంఘటన ద్వారా తెలుస్తోంది.మేరాజ్ యాత్ర ఏ ఉద్దేశ్యం మేరకు జరిగిందో అల్లాహ్ తన ప్రవక్త ను పిలిచి ఏమని హితబోధ చేశాడో ఖురాన్ తెలుపగా, మేరాజ్ యాత్ర జరిగిన తీరును యాత్ర లో జరిగిన సంఘటనలను హాదీసులు తెలియజేశాయి. ఒక రోజు చీకటి పడిన తర్వాత కాబా గృహం లో గోడకుఆనుకుని కూర్చొని ఉన్నారు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం. అప్పటికే ప్రవక్తగా నియమించబడి పన్నెండేళ్ళు గడిచిపోయాయి. జిబ్రయీల్ దూత వచ్చి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను జమ్ జమ్ బావి వద్దకు తీసుకుని వెళ్ళి హృదయాన్ని జమ్ జమ్ నీటి తో కడిగారు.మెరుపు కన్న వేగం గా పయనించే ఒక తెల్లని గుఱ్ఱము లాంటి విచిత్ర వాహనం తెప్పించబడింది.దారిలో అనేక సంఘటనలు జరిగాయి. సైతాన్ దారి మళ్లించడానికి ప్రయత్నం చేశాడు. కాని ప్రవక్త స పట్టించుకోలేదు.మొదటి మజిలీ బైతుల్ మఖ్దీస్ . అక్కడికి చేరుకున్నాక ఇంతకు ముందు వచ్చిన ప్రవక్తలందరు నమాజ్ చేయడానికి వరుసల్లో బారులు తీరి నిలబడి ఉన్నారు.ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నాయకత్వం లో వారంతా నమాజ్ ఆచరించారు.ఆ తర్వాత ఒక నిచ్చెన తీసుకుని రాయబడింది. దాని అధిరోహించి మొదటి ఆకాశానికి చేరుకున్నారు.అక్కడ సమాజం లో జరిగే చెడులు వాటికి పడే శిక్షలను చూపించడం జరిగింది. తద్వారా సమాజం లోని మానవాళికి తెలిపి వారిని సంస్కరించి దైవ భీతి ఆదార సత్ సమాజ నిర్మాణం గావించడమే ఈ మేరాజ్ యాత్ర ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భం గానే ముస్లిం సమాజానికి రోజు అయిదు సార్లు తప్పని సరిగా నమాజ్ ఆచరించే ఆజ్ఞ ఇవ్వడం జరిగింది. అలాగే సమాజం లో పరస్పర ప్రేమానురాగాలు శాంతి సామరస్యాలు వెల్లివిరియాడాని మానవులు అనుసరించ వలసిన నైతిక విలువలను ఖురాన్ లోని సురే బనీఇస్రాయిల్ లోని కొన్ని వాక్యాలు ఇవ్వడం జరిగింది.అందులోని ఆజ్ఞలుఈ సృష్టికి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే. మానవులంతా ఆయననే ఆరాధించాలి. ఆయన ఆదేశాలకు అనుగుణంగా జీవించాలి.తల్లిదండ్రులతో మంచితనం తో వ్యవహరించాలి.వారిలో ఒక్కరు గాని ఇద్దరు గాని ముస్లిం వారై ఉంటే వారిని 'ఉప్ ' అని కూడా అనకండి. బంధువుల, అగత్యపరుల, బాటసారుల, పొరుగువారి హక్కులు చెల్లించాలి.అనాథల సొమ్ము తినే వారు అగ్ని తో కడుపు నింపుకున్నట్లు.వృధా ఖర్చు చేయకండి. వృధా ఖర్చు చేసే వారు సైతాను సోదరులు.మరి దుబారా గా ఖర్చు చేయరాదు. అలా అని పిసినారి తనం కూడా వలదు. మధ్యేయ మార్గం అనుసరించాలి.సంపాదించిన ధనాన్ని అగత్యపరుల, అనాథల, అవసరార్థుల అవసరాలు తీర్చి పుణ్యాలు మూట కట్టుకునే ప్రయత్నం చేయాలి.వ్యభిచారం దరిదాపుల్లోకి కూడా వెళ్ళకండి అది బహు చెడ్డ మార్గం. పేదరికానికి బయపడి సంతానాన్ని హత్య చేయకండి. మేము వారికిఉపాధిని ఇస్తాం.మీకు ఇస్తాం అన్యాయం గా ఒక మనిషి ప్రాణం తీస్తే యావత్ మానవాళి ప్రాణం తీసినట్లు, ఒక మనిషి ప్రాణం కాపాడితే యావత్ మానవాళి ప్రాణాలు కాపాడినట్లు. వాగ్దాన భంగం చేయకండి.వాగ్దాన భంగం మనుషుల మధ్య నమ్మకాన్ని వమ్ము చేస్తుంది.వ్యాపారం మానవ అవసరాలు తీర్చే ఒక సాధనం.అందుకే తూనికలలో, కొలతల్లో దండికి పాలు పడకండి.అతిగా అనుమానించకండి. కొన్ని అనుమానాలు మహా పాపాలు అవుతాయి.తెలియని విషయాలు వెంట పడకండి. కళ్ళు,చెవులు, మనసు , నాలుక విషయం లో దైవానికి సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది. భూమి మీద నిక్కుతూ, నీలుగుతూ, గర్వం గా నడవకండి.మీరు ఎంత గర్వించిన భూమిని చీల్చను లేరు ఆకాశం ఎత్తుకు చేరను లేరు. ఇలా ఈ మేరాజ్ యాత్ర ద్వారా సమాజ సంస్కరణ చేయడానికి అనుసరించ వెలసిన మార్గం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కు తెలియజేయడం జరిగింది.సకల చెడులకు ఆలవాలమైన విశ్వం ను కేవలం ఇరువై మూడు సంవత్సరాల స్వల్ప వ్యవధిలోనే నైతిక విలువలతో కూడిన దైవభీతి ఆదార సత్ సమాజానికి నిర్మించారు ప్రవక్త.నేటికీ 1450 సంవత్సరాలు గడిచినా ఇంకా ఆ నైతిక పునాదు మీద ప్రపంచం లోని మూడోవంతు మానవులు జీవనం సాగిస్తున్నారు.ఈ మేరాజ్ సందర్భంగా మనం కూడా ఆ నైతిక విలువలను అనుసరించి సమాజం లో మంచి వారిగా జీవిస్తూ, మంచిని వ్యాపింపజేస్తూ శాశ్వత పరలోక జీవితం స్వర్గ మయం చేసుకునేందుకు ప్రయత్నిద్దాం.



గోబర్‌గ్యాస్‌తో అంతరిక్షంలోకి..

'జీరో'తో సాధ్యంగోబర్ గ్యాస్ తెలుసుకదా.. అదేనండి వంట వండటానికి ఉపయోగిస్తుంటాం. దాంతో వంట చేసుకోవటం పాత విషయమే కానీ తాజాగా గోబర్‌గ్యాస్‌తో రాకెట్లనూ నడపొచ్చని పరిశోధకులు చెబుతున్నారు. జపాన్‌కు చెందిన ఒక అంతరిక్ష సంస్థ ఏకంగా గోబర్‌గ్యాస్‌తో పనిచేసే రాకెట్ ఇంజిన్‌ను రూపొందించింది. రాకెట్ ఇంజిన్లలో రకరకాల ఇంధనాలు వాడుతుంటారు. చాలావరకు బాగా శుద్ధి చేసిన కిరోసిన్‌ను ఉపయోగిస్తారు. దీనికి భిన్నంగా జపాన్‌కు చెందిన ఇంటర్‌స్టెల్లార్ టెక్నాలజీస్ అనే అంకుర సంస్థ పర్యావరణహిత రాకెట్ ఇంజిన్‌ను రూపొందించింది. దీని పేరు 'జీరో'. ఇది ఆవు పేడ నుంచి తీసిన బయోమీథేన్ వాయువు సాయంతో పనిచేస్తుంది. ఈమధ్యనే దీన్ని విజయవంతంగా పరీక్షించారు.చిన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించడమే 'జీరో' ఇంజిన్ ఉద్దేశం. వాతావరణంలోకి అదనంగా కార్బన్ డయాక్సైడ్‌ను వెదజల్లకుండా దీన్ని తయారుచేశారు. నిజానికి బయోమీథేన్ పూర్తిగా ఉద్గార రహితమేమీ కాదు. ఇది మండినప్పుడూ బొగ్గుపులుసు వాయువు విడుదలవుతుంది. కానీ సాధారణ శిలాజ ఇంధనాలతో పోలిస్తే ఇందులో వెలువడే కార్బన్ డయాక్సైడ్ మోతాదును చాలా పరిమితం. సహజంగా ఉత్పత్తి అయ్యే కార్బన్ డయాక్సైడ్‌కు ఇది అదనపు వాయువునేమీ జోడించదు. పెరుగుతున్న సాంకేతిక, వివిధ రిమోట్ సెన్సింగ్ వస్తువుల వాడకం, ఇతర కారణాల వల్ల రాకెట్ ప్రయోగాలు ఊపందుకుంటున్నాయి. పర్యావరణం మీద వీలైనంత తక్కువ దుష్ప్రభావం పడేలా చూడటానికి ప్రాధాన్యం పెరుగుతోంది. ముమ్ముందు అంతరిక్ష పర్యటనలు కొనసాగాలంటే ఇది మరింత అవసరం. ఈ నేపథ్యంలో వినూత్న జీరో రాకెట్ ఆసక్తి కలిగిస్తోంది. నిశ్చల ప్రయోగ పరీక్షలో మంచి సామర్థ్యాన్ని కనబరచింది. ఇది 10 సెకండ్ల పాటు నీలి మంటను వెలువరించింది.

నాదెళ్ల పదేళ్ల ప్రయాణం

ప్రపంచ ఐటీ టెక్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ షేర్ ధర గత పదేళ్లలో దాదాపు వెయ్యిశాతం పెరిగింది. ప్రస్తుత మార్కెట్ విలువ దాదాపు 3 ట్రిలియన్ డాలర్లకు చేరింది.

గడిచిన దశాబ్దకాలంలో ఎన్నో మార్పులు.. విజయాలు. కొన్ని విభాగాల్లోనైతే అనూహ్య వృద్ధి. వీటన్నింటికి మూలం భారత సంతతికి చెందిన సత్య నాదెళ్లేనని కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ సీఈఓగా ఆయన బాధ్యతలు ఇటీవల పదేళ్లు పూర్తి చేసుకున్నారు.

సత్య నాదెళ్ల సీఈఓగా బాధ్యతలు నిర్వర్తించడానికి ముందు మైక్రోసాఫ్ట్ కార్యకలాపాటు మందగమనంతో సాగాయి. ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ(ఏఐ)పై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి కార్యకలాపాలను పరుగు పెట్టించారు. దీంతో మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ కూడా శరవేగంగా పెరిగింది. గత పదేళ్ల కాలంలో మైక్రోసాఫ్ట్ వాటాదార్ల సంపద దాదాపు 3 ట్రిలియన్ డాలర్లకు చేరింది. సత్య నాదెళ్ల సీఈఓగా బాధ్యతలు చేపట్టిన నాడు 10,000 డాలర్లు పెట్టి మైక్రోసాఫ్ట్ షేర్లు కొనుగోలు చేస్తే, ప్రస్తుతం వాటి విలువ 1,13,000 డాలర్లు అయ్యేది.

ఐటీ పరిశ్రమ ఎప్పటినుంచో ఉన్న సంప్రదాయానికి బదులుగా సంస్కరణలను నమ్ముతుంది. అందులో భాగంగా పరిశోధనలను అందిపుచ్చుకుంటుదని సీఈఓగా బాధ్యతలు చేపట్టినప్పుడు సత్య మైక్రోసాఫ్ట్ ఉద్యోగులతో తెలిపారు. ఆయన బాధ్యతలు చేపట్టినప్పటికే 22 ఏళ్లుగా మైక్రోసాఫ్ట్‌లో పని చేస్తున్నారు. ఇన్నేళ్లుగా కంపెనీలోనే ఉన్నారు కదా..కొత్తగా ఏమి ఆవిష్కరిస్తారని చాలామంది అనుమానించారు. బిల్ గేట్స్, స్టీవ్ బామర్ తర్వాత మైక్రోసాఫ్ట్‌కు సీఈఓ కావడం అంటే పెద్ద సవాలే. సత్య నాదెళ్ల చేసే ప్రతి పనిని, ప్రతి కదలికను ఆ ఇద్దరితో పోలుస్తారు. కానీ అందరి అపనమ్మకాలను తుడిచేస్తూ మైక్రోసాఫ్ట్‌ను శరవేగంగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నారు.' అజూర్' క్లౌడ్ కంప్యూటింగ్ ప్లాట్ ఫామ్‌ను ఆవిష్కరించారు. ఒక చిన్న అంకుర సంస్థకు మైక్రోసాఫ్ట్‌తో అవసరం ఉండదు, కానీ అటువంటి సంస్థలన్నింటినీ ఓపెన్ ఏఐ ద్వారా అజూర్ ప్లాట్‌ఫామ్ మీదకు తీసుకురాగలిగారు. దీంతో గూగుల్, అమెజాన్‌లతో పోల్చితే మైక్రోసాఫ్ట్ పైచేయి సాధించే అవకాశం ఏర్పడింది. విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ మీద లభించే రాయల్టీ మీద ఆధారపడటాన్ని తగ్గించారు. సెల్‌ఫోన్ల వ్యాపారంలో రాణించాలనే ఆకాంక్షకు కళ్లెం వేశారు. నోకియా ఫోన్ల వ్యాపారాన్ని ఆయన కంటే ముందు సీఈఓగా ఉన్న స్టీవ్ బామర్ 7.3 బి.డాలర్లు వెచ్చించి కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. అప్పటిదాకా అంతర్గతంగా ఉత్తమ ఫలితాలు సాధించడం కంటే, ప్రజలు-పరిశ్రమలో బ్రాండ్ బిల్డింగ్ వైపు మైక్రోసాఫ్ట్ ఎక్కువగా మొగ్గుచూపేది. ఆ వైఖరిని ఆయన పూర్తిగా మార్చారు.

నెక్ గుడ్ల ధరలు	ఫామ్‌గేట్	డజన్
హైదరాబాద్	₹ 530	₹ 64
వరంగల్	₹ 532	₹ 64

బంగారం ధరలు (10 గ్రాములు)

	హైదరాబాద్	చెన్నై
	₹63,000 (24 క్యారెట్లు)	₹58,300 (22 క్యారెట్లు)
	₹57,750 (22 క్యారెట్లు)	₹47,250 (18 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹76,000

త్వరలో పసిడి బాండ్ల సబ్‌స్క్రిప్షన్

ముంబయి: బంగారంలో మదుపు చేయాలనుకునే వారి కోసం కేంద్రం తీసుకొచ్చిన సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ సబ్‌స్క్రిప్షన్ త్వరలో ప్రారంభం కానుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి 12న ప్రారంభమై..

16 వరకూ అందుబాటులో ఉంటుంది. బంగారం ధరను త్వరలో ఆర్‌బీఐ ఖరారు చేయనుంది. సబ్‌స్క్రిప్షన్ ముందు వారం చివరి మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛత కలిగిన బంగారానికి ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధర ఆధారంగా గ్రాము రేటును ఆర్‌బీఐ నిర్ణయిస్తుంది. కనీసం 1 గ్రాము ఒక యూనిట్ కింద కొనుగోలు చేయాల్సి ఉంటుంది. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, పోస్టాఫీసులు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజీల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ కొనుగోలుపై రూ.50 డిస్కౌంట్ లభిస్తుంది.పేటీఎంకు ఏమైంది?సావరిన్ గోల్డ్ బాండ్లను నివాసితులు, ట్రస్ట్‌లు, హెచ్‌యుఎఫ్‌లు, స్వచ్ఛంద సంస్థలు కొనుగోలు చేయొచ్చు. మైనర్ల తరపున ఒక వ్యక్తి లేదా ఇతర వ్యక్తులతో జాయింట్‌గా కూడా కొనొచ్చు. బాండ్ నామమాత్రపు విలువపై సంవత్సరానికి 2.50 శాతం ఫిక్స్‌డ్ రేటుతో అర్ధ సంవత్సరానికి ఒకసారి వడ్డీ చెల్లిస్తారు. బాండ్ల కాలవ్యవధి ఎనిమిదేళ్లు. బాండ్ల మెచ్యూరిటీపై వచ్చే మూలధన లాభాలపై ఎస్‌బిజి పన్ను మినహాయింపును అందిస్తుంది. మూడేళ్ల ముందు బాండ్లను విక్రయిస్తే.. స్వల్పకాలిక మూలధన లాభాల కింద వచ్చే శ్లాబు ప్రకారం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. బంగారంలో పెట్టుబడి పెట్టేవారు గోల్డ్ బాండ్లను పరిశీలించొచ్చు.

ఆన్‌లైన్‌లో కొనుగోలు ఎలా?

మీ నెట్‌బ్యాంకింగ్‌కు (ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పీఎన్‌బీ, ఐసీఐసీఐ బ్యాంక్) లాగిన్ అవ్వండి. మెనూలో ఈ సర్వీసెస్/ ఇన్వెస్ట్‌మెంట్ అనే సెక్షన్‌లో 'సావరిన్ గోల్డ్ బాండ్' ఆప్షన్ ఎంచుకోండి. (స్కీమ్ అందుబాటులో ఉన్నప్పుడు ఈ విండో తెరుచుకుంటుంది) టర్మ్స్ అండ్ కండీషన్స్ చదివి తర్వాత ప్రొసీడ్‌పై క్లిక్ చేయండి. సావరిన్ గోల్డ్ బాండ్‌కు అవరమైన వివరాలు ఇచ్చి డిపాజటరీ పార్టిసిపేట్(ఎన్ఎస్‌డీఎల్ లేదా సీడీఎస్ఎల్)ను ఎంచుకోండి. తర్వాత రిజిస్ట్రేషన్ ఫారాన్ని సమర్పించండి. రిజిస్ట్రేషన్ తర్వాత పర్చేజ్ ఆప్షన్ కనిపిస్తుంది. మీరు కొనుగోలు చేయాలనుకుంటున్న యూనిట్లు, నామినీ వివరాలు ఇవ్వాలి. మీ మొబైల్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేయడం ద్వారా ప్రక్రియ పూర్తవుతుంది.

పర్యావరణ హితం ప్రధానం!

హైదరాబాద్, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ) ఆధారిత ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు భారత్‌లో జోరుగా సాగుతున్నాయి. ఈ ఏడాది జనవరిలో 46 శాతం వృద్ధితో 48,714 యూనిట్లు రోడ్డెక్కాయి. 2023 జనవరిలో ఈ సంఖ్య 33,334 యూనిట్లు నమోదైంది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జనవరి మధ్య దేశవ్యాప్తంగా రిటైల్‌లో సీఎన్‌జీ ప్యాసింజర్ వాహనాలు 3,64,528 యూనిట్లు అమ్ముడయ్యాయి. అంత క్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 29 శాతం అధికం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వీటి సంఖ్య 4,75,000 యూని ట్లు దాటవచ్చని పరిశ్రమ అంచనా వేస్తోంది. 2022- 23లో 39 శాతం వృద్ధితో 3,27,820 యూనిట్లు కస్టమర్ల చేతుల్లోకి వెళ్లాయి.

భారత్‌లో ఐకియా విస్తరణ..

భారత్‌లో తమ కార్యకలాపాలను మరింత విస్తరించాలని స్వీడన్ ఫర్నిచర్ రిటైల్ సంస్థ ఐకియా యోచిస్తోంది. తాజాగా ఇండియాలో పెట్టుబడులు పెంచాలని భావిస్తోంది.

పదేళ్ల క్రితం భారత్‌లో వ్యాపారం ప్రారంభించిన సమయంలో ప్రకటించిన రూ.10,500 కోట్ల పెట్టుబడులను ఇప్పటికే పూర్తి చేసినట్లు ఐకియా ఇండియా సీఈఓ సుసాన్ పుల్వరర్ పేర్కొన్నారు.

2018 ఆగస్టులో కంపెనీ హైదరాబాద్‌లో మొట్టమొదటి స్టోర్‌ను ప్రారంభించింది. ప్రస్తుతం దిల్లీ-ఎన్‌సీఆర్‌లో కొత్త స్టోర్ నిర్మాణంలో ఉండగా, 2025లో దీన్ని ప్రారంభించనున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. కంపెనీ ఇండియా సీఈఓ సుసాన్ పుల్వరర్ మాట్లాడుతూ.. ఎన్‌సీఆర్‌తో కలిపి రూ.10,500 కోట్ల పెట్టుబడులు పూర్తవుతాయన్నారు. భారత్‌లో ఐకియా విస్తరణ కోసం మరిన్ని నిధులు వెచ్చించనున్నామని చెప్పారు. అమ్మకాలను మరింత పెంచాలనుకుంటున్నట్లు తెలిపారు. సరైన సమయంలో ఏమేరకు నిధులు పెట్టుబడి పెట్టనున్నామో ప్రకటిస్తామన్నారు. 2013లో 10 ఏళ్లలో 10 స్టోర్‌లు ఏర్పాటు చేసేందుకు ఐకియా రూ.10,500 కోట్ల ఎఫ్‌డీఐ ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం హైదరాబాద్, ముంబయి, బెంగళూరుల్లో కంపెనీ స్టోర్‌లు ఉన్నాయి. గురుగ్రామ్, నోయిడాల్లో స్టోర్‌లను ఏర్పాటు చేస్తోంది.

బటన్ నొక్కితే జగన్ మైండ్ బ్లాంక్ కావాలి

- పేదరికం లేని రాష్ట్రాన్ని చూడాలనేది నా జీవిత ఆశయం
- తెలుగు జాతి ప్రపంచంలో నంబర్‌వన్‌గా ఉండాలి
- వలంటీర్లు రాజకీయాలకు దూరంగా ఉండాలి
- నిరుద్యోగులకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం
- భవిష్యత్‌లో కోతలు లేని నాణ్యమైన విద్యుత్తు అందిస్తాం
- జిడి నెల్లూరు రా కదలిరా సభలో చంద్రబాబు

చిత్తూరు, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి సీఎం జగన్ మానసిక ఆందోళనలో ఉన్నారని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ఏర్పాటుచేసిన 'రా.. కదలిరా' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అన్యాయం చేసిన భస్మాసురుడిని ఓటు ద్వారా భస్మం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ప్రజలు బటన్ నొక్కితే జగన్ మైండ్ బ్లాంక్ కావాలన్నారు. జగన్‌ను నమ్ముకుంటే జైలుకు వెళ్లాల్సి వస్తుంది జాగ్రత్తగా ఉండాలని వాలంటీర్లను కోరుతున్నానని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ఉద్యోగాలు తీసేస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. కావాలనే వారిలో అభద్రతాభావం సృష్టిస్తున్నారు. వాలంటీర్లు ప్రజలకు సేవ చేస్తే మేం వ్యతిరేకం కాదు. కానీ, వైకాపాకు సేవ చేస్తే మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదు. వాలంటీర్లకు రాజకీయాలొద్దు. మంచి పనులు చేసేవారికి సహకరిస్తాం అన్నారు. భవిష్యత్‌లో కోతలు లేని నాణ్యమైన విద్యుత్తు అందిస్తాం. విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నా. పేదరికం లేని రాష్ట్రాన్ని చూడాలనేది నా జీవిత ఆశయం. పెరిగిన సంపద పేదలకు చేరాలనేది నా సంకల్పం. తెలుగు జాతి ప్రపంచంలో నంబర్‌వన్‌గా ఉండాలి. రాష్ట్రాన్ని కాపాడుకుందామని పిలుపునిస్తున్నా. వైకాపా ప్రభుత్వం వేధింపులు తట్టుకోలేక గల్లా జయదేవ్ రాజకీయాలు వదులుకున్నారు. రాజకీయ కక్షలతో పరిశ్రమలు తరిమేయడం బాధాకరం. దేశంలో 24శాతం నిరుద్యోగంతో ఏపీ అగ్రస్థానంలో ఉంది. యువతకు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత నాది. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చేవరకు యువతకు రూ.3వేలు భృతి ఇస్తాం అని హామీ ఇచ్చారు.విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకువచ్చామని అన్నారు. పేదరికం లేని రాష్ట్రాన్ని చూడాలనేది తన జీవితాశయమని తెలిపారు. పెరిగిన సంపద పేదలకు చేరాలనేది తన సంకల్పమని అన్నారు. తెలుగు జాతి ప్రపంచంలో నెంబర్‌వన్‌గా ఉండాలని చంద్రబాబు ఆకాక్షించారు. వైసీపీను ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారరని, రాతియుగం వైపు ఏపీ వెళ్లకుండా స్వర్ణయుగం వైపు వెళ్లాల్సి ఉందన్నారు. ఓడిపోతామని తెలిసి జగన్ మానసిక ఆందోళనలో ఉన్నారు. వైసీపీ హయాంలో ప్రజలపై ధరల పెంపుతో పాటు పన్నుల భారం మోపారు. రాష్ట్రంలో హింసా రాజకీయాలు పెరిగిపోయాయి. ఏపీలో ఉపాధి లేక వలస వెళ్లే దుస్థితి ఉంది. వలంటీర్లకు తాము వ్యతిరేకం కాదు.. ప్రజలకు సేవ చేయాలన్నారు. వలంటీర్లు వైసీపీకు సేవ చేస్తే టీడీపీ అధికారంలోకి వచ్చాక వదిలిపెట్టం అన్నారు.

జాతీయం అంతర్జాతీయం

బ్రిటన్ కింగ్ చార్లెస్-3కి 'క్యాన్సర్'పై ప్రధాని రిషి సునాక్ స్పందన

- క్యాన్సర్ సమాచారం తెలిసి దిగ్భ్రాంతికి గురైనట్టు విచారం వ్యక్తం చేసిన బ్రిటన్ ప్రధాని
- ఆరంభంలోనే గుర్తించడం ఉపశమనం కలిగించే విషయమని వ్యాఖ్య

లండన్ : కింగ్ చార్లెస్-3 త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని వెల్లడి బ్రిటన్ రాజు చార్లెస్-3కు క్యాన్సర్ నిర్ధారణ కావడంపై ఆ దేశ ప్రధాన మంత్రి రిషి సునాక్ తొలిసారి స్పందించారు. సమాచారం తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని విచారం వ్యక్తం చేశారు. అయితే క్యాన్సర్‌ను ఆరంభంలోనే గుర్తించడం కాస్త ఉపశమనం కలిగించే అంశమని బీబీసీ రేడియతో మాట్లాడుతూ సునాక్ అన్నారు. కింగ్ చార్లెస్‌తో సాధారణ సంభాషణను కొనసాగించనున్నట్టు వెల్లడించారు. కింగ్ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు. చార్లెస్-3కి క్యాన్సర్ నిర్ధారణ అయ్యిందనే విషయాన్ని దేశవ్యాప్తంగా అనేక కుటుంబాలు, వ్యక్తులు వింటున్నప్పుడు ఎలాంటి భావం కలుగుతుందో తనకు కూడా అలాగే అనిపిస్తోందని చెప్పారు. తన వ్యాఖ్యల ఉద్దేశం ఏమిటో అందరికీ తెలుసునని, కింగ్ చార్లెస్-3 త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామని సునాక్ అన్నారు.

సినీ ఫక్కీలో రెచ్చిపోయిన ఎర్రచందనం స్మగ్లర్లు

- కానిస్టేబుల్‌ను ఢీకొట్టి పరార్
- ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి
- గాలించి దుండుగలను పట్టుకున్న పోలీసులు

అన్నమయ్య, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : అన్నమయ్య జిల్లాలో రెడ్ శాండిల్ స్మగ్లర్స్ రెచ్చిపోయారు. విధుల్లో ఉన్న కానిస్టుబుల్‌ను హత్య చేసి పరార్ అయ్యారు. ఈ ఘటన పోలీసు శాఖలోనే కలకలం రేపుతోంది. అన్నమయ్య జిల్లా కేవీపల్లి మండలం చీనెప్లలె వద్ద ఈ దుర్ఘటన జరిగింది. అక్రమంగా రెడ్ శాండిల్ స్మగ్లింగ్ అవుతున్నట్టు పోలీసులకు సోమవారం రాత్రి సమాచారం వచ్చింది. సమాచారం నిర్ధారించుకున్న పోలీసులు సండుపల్లి బోర్డర్‌లో కాపు కాశారు. గొల్లపల్లి చెరువు వద్దకు వాహనం రానే వచ్చింది. దాన్ని ఆపేందుకు కానిస్టేబుల్ గణెశిష్ వెళ్లాడు. కానిస్టేబుల్ను చూసి ఆపాల్సిన స్మగ్లర్లు తప్పించుకునేందుకు యత్నించారు. అతన్ని బలంగా వాహనంతో ఢీ కొట్టి పరార్ అయ్యారు. తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్‌ను పీలేరు ఆసుపత్రికి తరలించారు. ఈ మార్గ మధ్యలోనే గణెష్ కనుమూశాడు. ఈ దుర్ఘటన అనంతరం పోలీసులు ఆ ఏరియాను జల్లెడ పట్టారు. అణువణువూ గాలించారు. చివరకు వాహనంతోపాటు ఇద్దరి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారిస్తున్నారు.

17 ఎంపి సీట్లు గెలవడమే బిజెపి లక్ష్యం

- హైదరాబాద్ సీటుపైనా పాగా వేస్తాం
- ఈసారి మా తడాఖా చూపిస్తాం
- బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్

కరీంనగర్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను సాధించడమే బీజేపీ లక్ష్యమని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ జోస్యం చెప్పారు. హైదరాబాద్ తమ జాగీరని ఎంఐఎం భావిస్తోందని, పాతబస్తీలోని హిందువులంతా ఓటు బ్యాంకుగా మారి బీజేపీని గెలిపించబోతున్నారని చెప్పారు. కరీంనగర్ లోని 48వ డివిజన్ లోని బ్రాహ్మణవాడలో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం 58వ డివిజన్ లో ఎంపీ లాడ్స్ నిధులకు సంబంధించి రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యంగా పనిచేస్తోంది. ఇప్పటి వరకు హైదరాబాద్ ఎంఐఎం జాగీరని భావించారు. కానీ పాతబస్తీలోనూ హిందువులంతా ఓటుబ్యాంకుగా మారబోతున్నరు. హైదరాబాద్ పై కాషాయ జెండాను ఎగరేయబోతున్నామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ సహా రాష్ట్రంలో లక్షలాది భోగస్ ఓట్లున్నట్లు ఆధారాలు సేకరించాం. అట్లాగే పెద్ద ఎత్తున ఓట్లు కూడా గల్లంతయ్యాయి. ఓటర్లను సుదూర ప్రాంతాల్లోని పోలింగ్ బూత్ లకు కేటాయించడంతో ఓటింగ్ శాతం కూడా తగ్గింది. వీటికి సంబంధించి బీజేపీ నేతలు మర్రి శశిధర్ రెడ్డి, ఆంటోనీరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బృందం అన్ని ఆధారాలతోసహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. దీనికితోడు కొత్త ఓటర్లను నమోదు చేయిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలంతా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఒక నిర్ణయానికి వచ్చారు. అన్ని సర్వేలు, జాతీయ మీడియా సంస్థలు సైతం బీజేపీ తెలంగాణలో అత్యధిక సీట్లను గెలవబోతోందని నివేదికలు కూడా ఇచ్చాయని బండి సంజయ్ స్పష్టం చేశారు. అయోధ్య దర్శనానికి వెళ్లే భక్తుల కోసం రైల్వే శాఖ ప్రత్యేకంగా రైళ్లను ప్రకటించింది. బీజేపీకి సంబంధం లేదు. భక్తులు అయోధ్య వెళ్లి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే రైలు ప్రయాణంసహా అన్ని రకాల వసతి సౌకర్యాలను కల్పిస్తూ భక్తులను ఒక్కో పార్లమెంట్ సెగ్మెంట్ నుండి రైళ్లను ప్రత్యేకంగా వేసింది. గావ్ ఛలో అభియాన్ లో భాగంగా ప్రతి నాయకుడు ఒక్కో గ్రామానికి వెళ్లి ప్లలె నిద్ర చేయాలి. నగరాల్లో బస్తీ నిద్ర చేయాలి. 24 గంటలపాటు ఆ గ్రామంలో, బస్తీలో ఉండి ప్రజలతో, కార్యకర్తలతో మమేకం కావాలి. చారిత్రాక కట్టడాలుంటే సందర్శించాలి. కొత్త ఓటర్లుంటే వారితో మమేమకం కావాలి. అందులో భాగంగా హుజూరాబాద్ లోని రంగాపూర్ గ్రామంలో రాత్రి బస చేయబోతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ లో చేరికలపై,ఏ రాజకీయ పార్టీ అయినా వారి మనుగడ చూసుకుంటుంది. కానీ ప్రజలు మాత్రం బీజేపీనే ఆదరిస్తున్నారు. ఎందుకంటే ఈ దేశానికి దశ దిశ చూపబోయే నాయకుడు నరేంద్రమోదీ మాత్రమేనని విశ్వసిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతల భవిష్యత్తు బాగుండాలంటే వారంతా బీజేపీలో చేరడం ఉత్తమమని సలహా ఇచ్చారు.

ఎస్సీ వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం విచారణ

అన్ని రాష్ట్రాల అభిప్రాయాలు తెలుసుకోనున్న సుప్రీం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం విచారణ ప్రారంభమైంది. సీజేఐ డీవై చంద్ర చూడ్ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. ఏడుగురు సభ్యులతో ధర్మాసనం ఏర్పాటయ్యింది. రాజ్యాంగ ధర్మా సనం మంగళవారం విచారణ ఆరంభించింది. ఎస్సీ వర్గీకరణపై పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను రాష్ట్ర అడ్వేకేట్ జనరల్ ప్రస్తుతం వివరించారు. విచారణలో భాగంగా అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను రాజ్యాంగ ధర్మాసనం తెలుసుకోనుంది. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు రాజ్యాంగం అనుమతిస్తుందా లేదా అన్నది రాజ్యాంగ ధర్మాసనం తేల్చనుంది. వర్గీకరణకు రాష్ట్ర శాసనసభలు సిద్ధంగా ఉన్నాయా. రిజర్వేషన్లకు సంబంధించి అసమానతలను తొలగించడానికి ప్రభుత్వాలు తీసుకున్న చర్యలేంటి వంటి వివరాలను ధర్మాసనం తెలుసుకోనుంది. గతంలో ఏపీ కల్పించిన వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం విధితమే. అయితే వర్గీకరణకు సంబంధించి రాజ్యాంగ సవరణ చేయాలని ఉషా మెహ్రో కమిషన్ అభిప్రాయ పడింది. ఉషా మెహ్రో కమిషన్ సిఫార్సులను కేంద్రం పరిగణనలోకి తీసుకోనుంది. ఎస్సీ వర్గీకరణ పై కేంద్రం ఆధ్వర్యంలో కూడా ఇప్పటికే ప్రత్యేక కమిటీ ఏర్పాటైంది. కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. కమిటీలో కేంద్ర హోంశాఖ, న్యాయశాఖ, గిరిజన, సామజిక న్యాయ శాఖల కార్యదర్శులను సభ్యులుగా కేంద్రం నియమించింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కమిటీ ఏర్పాటుకు ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.

ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ కట్టుబడి ఉంది

మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి

ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ, సబ్ ప్లాన్ వంటి అంశాలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన వాదనలను సుప్రీంకోర్టులో ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం వింటోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వ పక్షాన సీనియర్ న్యాయవాది వివేక్‌ను నియమించామని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. వివేక్ పాజిటివ్ వాదనలు వినిపిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రికి దళిత జాతి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత, ఆదివాసీలు అస్తిత్వం కోల్పోయేలా వ్యవహరించిం దన్నారు. గద్దర్, అందెశ్రీ లాంటి గాయకులను బీఆర్ఎస్ విస్మరించినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సరైన గుర్తింపు ఇచ్చిందన్నారు. సుప్రీం కోర్టుపై సంపూర్ణమైన విశ్వాసం ఉందన్నారు. ఎవరికి వ్యతిరేకంగా వర్గీకరణ చెయ్యాలని అడ

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
07.02.2024

మల్టీలెవెల్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టాలి

కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం నిర్మాణం

కాంప్లెక్స్ నిర్మాణపు పనులు పరిశీలించిన సీపీఐ నాయకులు

గోదావరిఖని(జనంసాక్షి):రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత మున్సిపల్ ఆఫీస్ పాత నోటిఫైడ్ ఏరియా కార్యాలయాన్ని కూల్చివేసి మల్టీలెవెల్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి సీఎంఏ గ్రాంట్ కింద జీవో నెంబర్ 65 ద్వారా 2017లో రూ.14 కోట్ల నిధులు మంజూరు చేసి పునాదులకే పరిమితం చేసి నిర్మాణంలో తీవ్ర జాప్యం చేస్తున్న మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిదుల విధానం సరైనది కాదని సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్ అన్నారు.మంగళవారం మల్టీ లెవెల్ కమర్షియల్ కాంప్లెక్స్ కు సంబంధించి నిలిచిపోయిన నిర్మాణ పనులను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోశిక మోహన్ సందర్శించారు.అనంతరం వారు మాట్లాడుతూ 2017లో నిధులు మంజూరు చేసి ఏడు సంవత్సరాలు అవుతున్న కాంప్లెక్స్ నిర్మాణం పునాదులకే పరిమితమై ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని విమర్శించారు.ఈ నిధుల నుండి జీవో నెంబర్ 95 ద్వారా అంబేద్కర్ భవన నిర్మాణానికి ఐదు కోట్లు సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కోటి రూపాయల నిధులను మళ్లించడం జరిగిందని అన్నారు మల్టీ లెవెల్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని,లక్ష్మి నగర్ లో మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు.మల్టీలెవెల్ కమర్షియల్ కాంప్లెక్స్‌ను సందర్శించిన వారిలో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు కామ్రేడ్స్ తాల్లపెల్లి మల్లయ్య, మడికొండ ఒదేమ్మ ,మాటేటి శంకర్, మార్కపురి సూర్య, ఆసాల నవీన్, చందు,కల్వల జగన్, జైపాల్‌రెడ్డి, రాజమ్మ, రేణుక, ఈశ్వర్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ భూకబ్జాలకు సూత్రధారి గంగులే

- ఆరోపణలు ఎదుర్కొని జైల్లో ఉన్న నిందితులతో గంగుల మూలఖత్ కావడంలో ఆంతర్యమేంటి?
- సహకరించిన రెవిన్యూ, పోలీస్ అధికారులపై చర్యలేవి ?
- గంగుల వైఖరిపై భూ బాధితులు ఉద్యమించాలి
- దీనిపై సుమోటోగా చర్యలు చేపట్టాలి
- బీజేపీ రాష్ట్ర నాయకుడు బేతి మహేందర్ రెడ్డి డిమాండ్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 06 (జనంసాక్షి) కరీంనగర్ లో భూముల రేట్లు ఆకాశాన్ని అంటడంతో బి.ఆర్.ఎస్ ప్రభుత్వ అండదండలతో ఆ పార్టీ నాయకులు గత పదేళ్లుగా అధికారం ముసుగులో సామాన్యులకు చెందిన ప్రైవేట్ భూములతో పాటు ప్రభుత్వ భూములను విడిచిపెట్టకుండా విచ్చలవిడిగా కబ్జాలకు పాల్పడ్డారని, ఈ భూ కబ్జాలను కాపాడాల్సిన కొంత మంది రెవిన్యూ అధికారులు, అలాగే పోలీస్ అధికారులు భూకబ్జాదారులకే వంతపాడుతూ కమీషన్లకు కక్కుర్తి పడి, లంచాల మత్తులో మునిగి నారని అలాగే నాటి మంత్రి నేటి ఎమ్మెల్యేగా భూకబ్జాలను అరికట్టాల్సిన గంగుల కమలాకర్ ఈ భూ మాఫియాకు పాల్పడ్డవారికే వంతపాడుతూ తనే సూత్రదారి, పాత్రదారి పాత్ర పోషించాడని, దీనికి సజీవ సాక్ష్యం భూకబ్జాల ఆరోపణలతో జైల్లో ఉన్న నిందితులతో గంగుల కమలాకర్ మూలఖత్ కావడమే ఇందుకు నిదర్శనమని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఆరోపించారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... కరీంనగర్ లో అనేక ఏళ్లుగా చేసిన భూకబ్జాలకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి రూపంలో ఒక మంచి ఆఫీసర్ రావడం వారు భూఆక్రమణల పై ఎకనామిక్ ఆఫేన్స్ వింగ్ (ఇ.ఓ.డబ్ల్యూ) పేర స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఏర్పాటు చేసి బాధితుల నుండి తనే స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, న్యాయ సలహాలు తీసుకుంటూ, అన్యాయంగా సామాన్యుల నుండి దౌర్జన్యంగా లాక్కున్న భూములను ఇప్పిస్తూ, భూమాఫియాకు పాల్పడ్డ భూకబ్జాదారుల పై కేసులు పెట్టి జైళ్లకు పంపడాన్ని బీజేపీ పార్టీ స్వాగతిస్తూ సిపి కి కృతజ్ఞతలు తెలియపరుస్తున్నామని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి సిపి ని ప్రశంశించారు. అలాగే జిల్లా పరిపాలనాధికారైన కలెక్టర్ మౌనం వీడి నిక్కచ్చిగా వ్యవహరించి కరీంనగర్ కార్పొరేషన్ లోని విలీన గ్రామాలైన పద్మనగర్, రేకుర్తి, సీతారాంపూర్, ఆరెపల్లి, తీగలగుట్టపల్లి, వల్లంపాడ్, సదశివపల్లి, నుస్తులాపూర్ లతో పాటు కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ తో పాటు ఇతర గ్రామాలు, అలాగే కొత్తపల్లి మున్సిపాలిటీ, కొత్తపల్లి మండల పరిధిలోని గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేట్, అసైన్, సిలింగ్ భూములతో పాటు ఎస్.అర్.ఎస్.పి భూములను పరిరక్షించడానికి జిల్లా కలెక్టర్ ముందుకు వచ్చి నీతి, నిజాయితీ గల స్ట్రిక్ట్ ఆఫీసర్లచే సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తున్నదని బేతి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇదే కాకుండా ఇప్పటివరకు ఈ భూకబ్జాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించి కమిషన్లు రూపంలో లంచాలు తీసుకున్న గతంలో పని చేసిన అర్.డి.ఓ, అలాగే కొంతమంది తహసీల్దార్ లతో పాటు క్రింది స్థాయి రెవిన్యూ అధికారుల పై శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకొని కబ్జాలకు గురైన భూములను తిరిగి స్వాధినపరుచుకోవాలని బేతి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్లను అడ్డాలుగా చేసుకొని భూకబ్జాలకు సంపూర్ణంగా సహకరించి పెద్ద ఎత్తున కమిషన్లు తీసుకున్న కొంతమంది పోలీస్ అధికారుల పై కేసులు పెట్టి వారిని సస్పెండ్ తో సరిపెట్టకుండా సర్వీస్ నుండి తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కరీంనగర్ సిపి ని బీజేపీ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తూ ఆ దిశగా అడుగులు వేస్తారని ఆశిస్తున్నామని అలాగే భూకబ్జాల ఆరోపణలు ఎదుర్కొని జైల్లో ఉన్నప్పుడు నిందితులను కోర్టు పర్మిషన్ తో కస్టడీలోకి తీసుకొని విచారించిన వాంగ్మూలాలను మీడియా సమావేశం పెట్టి కరీంనగర్ ప్రజలకు తెలిసేలా అందులోని పూర్తి వివరాలను బహిర్గతపర్చాలని బేతి మహేందర్ రెడ్డి కోరారు. ప్రజల ఆస్తులను, ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆ ఆస్తులకే ఎసరు పెట్టిన వ్యక్తులకు అన్ని విధాలా అండగా నిలవడాన్ని చూస్తుంటే ఇందులో ఎమ్మెల్యే పాత్ర కూడా ఉందన్న అనుమానాలు కలుగుతోందని అందుకే భూ బాధితులందరు ఏకమై ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని భూ బాధితులందరికి బీజేపీ పార్టీ అండగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు.మాజీ జిల్లా బి.జె.వై.ఎం ప్రధాన కార్యదర్శి గుడిపాటి జితేందర్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా మాజీ కార్యదర్శి జె.డి. భగవాన్, దళిత మోర్చా మాజీ నగర ఉపాధ్యక్షలు వడ్డేపల్లి సుమన్, బీజేపీ సీనియర్ నాయకులు కామరపు నరహరి, ఉప్పులేటి లక్ష్మణ్, పెండ్యాల రామ్ రెడ్డి, మన్నే శ్యామ్ కుమార్ లు పాల్గొన్నారు.

నిబద్ధత, నిజాయితితో పనిచేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

ఫిబ్రవరి 7 నుండి 15వరకు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పత.

కరీంనగర్బ్యూరో (జనంసాక్షి) : నిబద్ధతతో, నిజాయితీగా తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నూతనంగా నియామకం చేయబడిన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు జరిగిన ఒకరోజు శిక్షణ సమావేశానికి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షత వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విధుల్లో ఏమాత్రం ఆలసత్వం, నిర్లిప్తత వహించకుండా, గ్రామాలను సందర్శించి ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తూ, గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామ పంచాయతీ ప్రణాళికలు, పన్నులు, వసూళ్లు, త్రాగునీటి సరఫరా, అనుమతులు తదితర అంశాలపై జాగ్రత్తగా వ్యవహరించాలని ఈ నెల 7వ తేది నుండి 15 వరకు ప్రత్యేక పారిశుద్య డ్రైవ్ ను నిర్వహించాలని సూచించారు. జాతీయ ఉపాధి హామి పథకం క్రింద చెపట్టే పనులను వచ్చే మార్చి లోగా పూర్తిచేయాలన్నారు. సెగిరికేషన్ షెడ్లు, విద్యుత్ దీపాల నిర్వహణ, ఇంటింటి త్రాగునీరు వంటి ప్రదాన కార్యక్రమాలను, గ్రామ సభలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డిఆర్డిఓ శ్రీలత, డిపిఓ వీర బుచ్చయ్య, జిల్లా వైద్యాధికారి లలితా దేవి, డి డబ్ల్యు ఓ సరస్వతి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అమరేందర్, ఈఈ రామ్ కుమార్, యూనిసెఫ్ ప్రాజెక్టు సమన్వయకర్త కిషన్ స్వామి, ఎంపీఓ లు ఓ జగన్మోహన్ రెడ్డి,కిరణ్, ఎస్బి ఎం రమేష్, డీటీఎం సురేందర్ రెడ్డి, డిఎల్పిఓ లత, డిపిఎం ప్రసాదులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షేమాపన చెప్పాలి

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అగౌరవపరిచే విధంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలపై జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మంగళవారం రోజు నగరంలోని మైత్రి హోటల్ లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఈ విధమైన వ్యాఖ్యలు చేయడంతో తెలంగాణ ప్రజల దృష్టిలో మీరు విలువలను కోల్పోయారని ఇది తెలంగాణ సంస్కృతి కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన వారం రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేసిన గొప్ప నాయకులన్నారు. ప్రజా ప్రతినిధిగా పదవి చేపట్టిన బాల్క సుమన్ ఇంకా అవివేకిగా మాట్లాడుతున్నారని గతంలో కేసీఆర్ రండా, వెధవలు, సన్నాసులు అని మాట్లాడిన మాటలు నీకు గుర్తు లేదా రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు మా కార్యకర్తలు సమ్యమనం పాటిస్తున్నారన్నారు.తెలంగాణ ఉద్యమం పేరుతో నాడు తెలంగాణ యువతను రెచ్చగొట్టి వారి మరణాలకు కారణమైన వ్యక్తివి నువ్వు , ఎమ్మెల్యేగా ఎంపీగా పదవిలో ఉన్నప్పుడు భూమాఫియా మైనింగ్ మాఫియా ల్యాండ్ మాఫియా చేసి కోట్ల రూపాయలు దండుకున్న నీకు ప్రజలు గుణపాఠం చెప్పినా బుద్ధి రాలేదని కాంగ్రెస్ నేతలపట్ల మరొకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే నాలుక తెగ కొస్తం అని బిఆర్ఎస్ పార్టీని, కేసీఆర్ ను బొందపెట్టిన నాయకుడు మా రేవంత్ రెడ్డి అని ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికి ఉన్నదంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లనే అన్నారు. గడీల పాలనకు చరమ గీతం పాడిన పార్టీ కాంగ్రెస్, రేపు వచ్చే ఎంపీ ఎన్నికలలో హరీష్ రావు, కేటీఆర్, కవిత పోటీ చేసి గెలిచే దమ్ముందా అని ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందించడమే మా పార్టీ లక్ష్యం అన్నారు. ఇలాంటి భాష సంస్కృతితో కేసిఆర్ కానీ ఆ పార్టీ నేతలు గాని సాధించింది ఏమీ లేదని తెలుసుకోవాలి అని హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మదుపు మోహన్, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, నగర కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు లింగంపెల్లి బాబు, రామిడి రాజి రెడ్డి, తిరుపతి రెడ్డి, నిహాల్ హైమద్, సిరిపురం నాగప్రసాద్, మహమ్మద్ అమేర్, తదితరులు పాల్గొన్నారు.

'ఖని'లో రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం..

గోదావరిఖని, ఫిబ్రవరి 6, (జనంసాక్షి):రూ.500లకు గ్యాస్ సిలీండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలును క్యాబినెట్‌లో ఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికిపాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీల అమలులో భాగంగా ఇప్పటికే ఆర్‌టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీలో రూ.10లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం..తాజాగా మరో రెండు హామీలను నెరవేరుస్తూ రూ.500లకే గ్యాస్ సిలీండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేసింది.మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ

60రోజుల ప్రజా పాలన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజల్లో అశేష అధరణ వస్తుందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు జవాబుదారి విధానం లేకపోవడంతో అవినీతి జరిగిందన్నారు.లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకోవడం కోసం కమీషన్ల పేరిట లక్షల కోట్లు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే కృంగిపోయి ప్రాజెక్టు ప్రశ్నార్థంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేస్తుందని రాజేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలిపాక సుజాత,కాంగ్రెస్ నాయకులు పాతిపెల్లి రవి,పెద్దెల్లి ప్రకాష్, దాసరి సాంబమూర్తి, మల్లికార్జున్, బొమ్మక శైలజ-రాజేష్, వెంగళ పద్మ-బాబు, జిల్లా కమిటీ నాయకులు సుతారి లక్ష్మణ్‌బాబు, కొప్పుల శంకర్,కళ్యాణి సింహాచలం, గడ్డం శేఖర్, ఆడెపు రవి, అనుమ సత్యనారాయణ, రహీం, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు గట్ల రమేష్, కౌటం సతీష్, దాసరి విజయ్, పంజా శ్రీనివాస్, ఉదయ్ రాజ్, నజీమోద్దీన్, దూళికట్ట సతీష్, ఫజల్, బెంద్రం రాజిరెడ్డి, గుంపుల తిరుపతి, చంద్రమోహన్, గుమ్మడి రవి, దీపక్, మద్దెల శ్రీనివాస్, మాలెం మధు, నాయకురాళ్లు రజిత, శోభ, జ్యోతి, కనకలక్ష్మి, లావణ్య, డివిజన్ అధ్యక్షులు మల్లయ్యగౌడ్, సిరిశెట్టి సతీష్, రాజ్‌కుమార్, ప్రవీణ్, అనీల్, వంశీ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి బాల్కసుమన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. సిరాజ్ హుస్సేన్

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి): సోమవారం టిఆర్ఎస్ చెందిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే , బిఆరెస్ నేత బాల్క సుమన్ చెప్పు చూపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కెసిఆర్ తమ పార్టీ నేతలకు ఈ విధమైన సంస్కృతిని నేర్పించడం సరికాదని, తెలంగాణ ప్రజల చేత ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఇలాంటి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ ను కెసిఆర్ అదుపులో పెట్టుకోవాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కాళ్లకు కూడా చెప్పులు ఉంటాయని గమనించాలన్నారు. అభివృద్ధి పేరుతో రూ.7 లక్షల కోట్ల అవినీతికి పాల్పడిన కేసీఆర్, తెలంగాణ ప్రజలకు ముఖం చూపించలేక నాలుగు గోడల మధ్య ఉంటూ తమ కార్యకర్తలకు నేర్పిస్తున్నది సంస్కృతి ఇదేనా? అని ప్రశ్నిస్తూ, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రయోజనార్థం తీసుకునే నిర్ణయాల వల్ల తమ పార్టీ కనుమరుగవడం ఖాయమని భావించిన బిఆర్ఎస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూ నిత్యం వార్తలలో నిలవాలని ప్రయత్నిస్తున్నారన్నారు. ఇప్పటికైనా బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో బాల్క సుమన్ రాష్ట్రంలో రక్షణ లేకుండా తిరగలేడని హెచ్చరిస్తున్నామని తెలిపారు.

భారత్ బంద్‌లో సింగరేణి కార్మికులు పాల్గొనాలి

సమ్మెతో కోల్‌ఇండియా, సింగరేణి కాపాడుకుందాం

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి

గోదావరిఖని, ఫిబ్రవరి 6, (జనంసాక్షి): భారత్ బంద్‌లో సింగరేణి కార్మికులు పాల్గొనాలని.. సమ్మెతో కోల్‌ఇండియా, సింగరేణి సంస్థను కాపాడుకుందామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జీడీకే.2వ గని ఆవరణలో గేట్ మీటింగ్, ఏరియా వర్క్‌షాపులో సమ్మె కరపత్రాల పంపిణీ జరిగింది.ముఖ్యఅ తిథిగా హాజరైన తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీఐటీయూతో పాటు ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, ఏఐటీయూసీ, మిగిలిన అన్ని సంఘాలు, రైతు సంఘాలు కలిసి చేసే భారత్ బంద్‌ను ఈనెల 16న జరిగే సమ్మెను కోలిండియాతో పాటు సింగరేణిలో విజయ వంతం చేయాలన్నారు.బిజెపి ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిట్ కమిటీ నాయకత్వం, పి.శ్రీనివాస రావు, వంగల రాములు, శంకర్, సమ్మయ్య, రాజు, నందు, నారాయణ, బాదే రవి, సంతోష్ రాజమౌళి, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శం తెలంగాణ పంచాయతీలు..

బిఆర్ఎస్ కమిటీలు నిర్మాణం చేసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే అధ్యక్షుడు చందర్

గోదావరిఖని, ఫిబ్రవరి 6, (జనంసాక్షి): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎంగా బాధ్యత తీసుకున్న కేసీఆర్ పాలనలో ప్రతి పల్లెను అభివృద్ధికి చిరునామా మార్చి దేశానికే ఆదర్శ గ్రామపంచాయతీలను మార్చారని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు.మంగళవారం గోదావరిఖని పట్టణంలోని ఎమ్ఆర్‌కె బంకెట్‌హాల్లో అంతర్గాం,పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ సర్పంచులను మాజీ ఎమ్మెల్యే అభినందన సత్కారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో పల్లెప్రగతి కార్యక్రమం తీసుకుని వైకుంఠధామం, డంప్‌యార్డ్,పల్లె ప్రకృతి వనాలు, చెత్త సెకరణకు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దారని అన్నారు.రాబోవు కాలంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఆముల నారాయణ,నాయకులు కౌశిక హరి, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి, మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

భారత్- మయన్మార్‌ల సరిహద్దులో 1643 కి.మీ.ల కంచె

ఏర్పాటుకు పైలట్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. మణిపుర్‌లో సుమారు 20 కి.మీ. మేర పనులకు కూడా ఆమోదం లభించింది. త్వరలోనే అవి ప్రారంభమవుతాయి" అని అమిత్ షా ట్వీట్ చేశారు.ఈశాన్య రాష్ట్రాలైన మిజోరం, మణిపుర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్‌లు మయన్మార్‌తో సరిహద్దును పంచుకుంటున్నాయి. ఇప్పటివరకు సరిహద్దు నుంచి ఇరువైపులా 16 కిలోమీటర్ల వరకు ఎలాంటి వీసా లేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగే వెసులుబాటు ఉంది. అయితే.. ఆ దేశం నుంచి భారత్‌లోకి అక్రమ చొరబాట్లు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మణిపుర్ సంక్షోభం, మయన్మార్‌లో అంతర్యుద్ధంతో పరిస్థితులు ప్రభావితమయ్యాయి.

'పరీక్షల్లో అక్రమాల కట్టడి' బిల్లుకు లోక్‌సభ ఆమోదం

దిల్లీ(జనంసాక్షి): కేంద్ర ప్రభుత్వ సంస్థలు నిర్వహించే పరీక్షల్లో జరిగే అక్రమాలను అడ్డుకునేందుకు వీలుగా రూపొందించిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లు-2024'కు మంగళవారం లోక్‌సభలో ఆమోదం లభించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ దీన్ని సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ప్రతిభావంతులైన విద్యార్థులు, అభ్యర్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ఉద్దేశించిన బిల్లుగా దీన్ని పేర్కొన్నారు. ఈ బిల్లుకు సంబంధించి విపక్ష సభ్యులు ప్రతిపాదించిన కొన్ని సవరణలు తిరస్కరణకు గురయ్యాయి. అనంతరం లోక్‌సభ దీన్ని ఆమోదించింది. ఇది అమల్లోకి వస్తే పేపరు లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లను సృష్టించినా.. గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకూ జరిమానా పడనుంది. యూపీఎస్సీ, ఎస్ఎస్సీ, ఆర్ఆర్బీ, ఐబీపీఎస్, ఎన్‌డీఏ వంటి పోటీ పరీక్షలతోపాటు నీట్, జేఈఈ, సీయూఈటీ వంటి ప్రవేశపరీక్షలకూ వర్తిస్తుంది.

మహాశివరాత్రికి జాతరకు ప్రకటనలు ఇవ్వాలి

జాతర సమన్వయ కమిటీ సమావేశంలో జర్నలిస్టుల వినతి

వేములవాడ ఫిబ్రవరి 6(జనంసాక్షి): దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో వచ్చే నెలలో జరగనున్న మహాశివరాత్రి జాతర సమన్వయ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు అనురాగ్ జయంతి ఆధ్వర్యంలో మంగళవారం రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్ లో నిర్వహించారు. మహాశివరాత్రి జాతర అత్యంత వైభవంగా మూడు రోజుల పాటు నిర్వహిస్తు రాష్ట్ర పండుగగా ఉన్న క్రమంలో వేములవాడలోని జర్నలిస్టులకు రాజన్న ఆలయం నుండి మహాశివరాత్రి జాతరకు ప్రత్యేకంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియాకు అడ్వర్టైజ్మెంట్ ఇవ్వాలని వేములవాడ ప్రెస్ క్లబ్ (ఐజేయూ) ఆధ్వర్యంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్ జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఆలయ ఈవో కు వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన వెంట ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి ప్రశాంత్, సభ్యులు పాల్గొన్నారు.

అజిత్ పవార్‌దే అసలైన ఎన్సీపీ

- కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం
- ఎన్నికల వేళ శరద్‌పవార్‌కు షాక్

చెందుతుందని ఈసీ తెలిపింది. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో శరద్ పవార్ వర్గం తమ పార్టీకి కొత్త పేరు పెట్టుకునే వీలు కల్పిస్తున్నట్లు ఈసీ పేర్కొంది. పార్టీ సింబల్ అజిత్ పవార్ వర్గానికే కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇలా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సీపీ) వివాదాన్ని ఎట్టకేలకు కేంద్ర ఎన్నికల సంఘం పరిష్కరించింది. అజిత్ పవార్ వర్గాన్నే అసలైన ఎన్‌సీపీగా గుర్తిస్తున్నట్టు ఈసీ ప్రకటించింది. ఎన్‌సీపీ ఎవరిదనే విషయంలో గత కొంతకాలంగా ఆ పార్టీ చీలిక వర్గాలు కుమ్ములాడుకుంటున్నాయి. ఈ క్రమంలో పార్టీ చిహ్నం, ఎన్నికల గుర్తును అజిత్ వర్గం దక్కించుకుంది. 30 మంది ఎమ్మెల్యేలతో కలిసి

ముంబై కెప్టెన్‌గా రోహిత్ తప్పింపు

- ఆటపరంగా తీసుకున్న నిర్ణయం
- కోచ్ మార్క్ వివరణ

ముంబయి, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు నిర్ణయం క్రికెట్‌లో పెను తుపాను సృష్టించిన విషయం తెలిసిందే. జట్టుకు ఐదు టైటిళ్లను అందించిన రోహిత్ శర్మకు బదులు హార్దిక్ పాండ్య ను సారథిగా నియమించడం అభిమానులను షాక్‌కు గురి చేసింది. దీంతో ఆ ఫ్రాంఛైజీపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. తాజాగా ఈ అంశంపై జట్టు కోచ్ మార్క్ బోచర్ స్పందిస్తూ మార్పు వెనుక అసలు కారణాన్ని వెల్లడించారు. ఓ క్రీడాఛానల్ పాడ్‌కాస్ట్‌లో కోచ్ మార్క్ దీనిపై మాట్లాడారు. ఇది పూర్తిగా ఆటపరంగా తీసుకున్న నిర్ణయమే. నా వరకు ఇదో పరివర్తన దశ మాత్రమే. చాలా మందికి ఈ విషయం అర్థంగాక, భావోద్వేగానికి గురయ్యారు. కానీ, ఆటకు సంబంధించిన విషయాల్లో ఉద్వేగాలను పక్కనబెట్టాలి. ఓ ఆటగాడిగా రోహిత్ నుంచి మరింత అత్యుత్తమ ప్రదర్శన చూసేందుకు ఈ నిర్ణయం మేలుచేస్తుంది. అతడు మరింత స్వేచ్ఛతో ఆడి మంచి పరుగులు సాధించనివ్వండని తెలిపారు. ఐపీఎల్‌లో క్రికెటేతర బాధ్యతలు కూడా కెప్టెన్సీ మార్పునకు మరో కారణమని మార్క్ వెల్లడించారు. గత రెండు ఐపీఎల్ సీజన్లలో రోహిత్ బ్యాట్‌తో రాణించలేకపోయాడు. అందుకే అతడి భుజాలపై బాధ్యతలను తగ్గించాలను కున్నాం. లీగ్ టోర్నీలో కెప్టెన్‌కు ఆట కాకుండా చాలా బాధ్యతలుంటాయి. ఫొటోషూట్స్, ప్రకటనల వంటివి కూడా చూసుకోవాలని మార్క్ వెల్లడించారు. కాగా.. ఈ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూపై రోహిత్ శర్మ సతీమణి రితికా విమర్శనాత్మక పోస్ట్ చేశారు. 'దీని వల్ల చాలా తప్పిదాలు జరిగాయంటూ ఆమె పేర్కొనడం చర్చకు దారితీసింది.

ఏడేళ్ల తరవాత జింబాబ్వే వెళ్లనున్న టీమిండియా

ద్వైపాక్షిక సీరిస్‌కు భారత్ అంగీకారం

న్యూఢిల్లీ : దాదాపు ఏడేళ్ల తర్వాత భారత్, జింబాబ్వే జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్ జరగనుంది. ఈ ఏడాది జులైలో ఇరు జట్లు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ లో తలపడనున్నాయి. దీనికి జింబాబ్వే ఆతిథ్యమివ్వ నుంది. ద్వైపాక్షిక సిరీస్ కోసం టీమ్‌ఇండియా ఆ దేశానికి వెళ్లడం 2016 తర్వాత మళ్లీ ఇప్పుడే. ఈ ఏడాది జూన్‌లో టీ20 ప్రపంచకప్ టోర్నీ జరగ నున్న విషయం తెలిసిందే. అది ముగిసిన తర్వాత జులైలో టీమ్‌ఇండియా ఈ పర్యటనకు వెళ్లనున్నట్లు బీసీసీఐ, 'జింబాబ్వే క్రికెట్' మంగళవారం సంయు క్తంగా వెల్లడించాయి. జులై 6-14 మధ్య హరారే వేదికగా ఐదు మ్యాచ్‌ల సిరీస్ నిర్వహించనున్నారు. జులై 6వ తేదీన తొలి, 7న రెండు, 10న మూడు, 13న నాలుగు, 14న ఐదో టీ20 జరగనుంది. ద్వైపాక్షిక సిరీస్‌ల నిమిత్తం టీమ్‌ఇండియా ఆ దేశ పర్యటనకు వెళ్లడం ఇది నాలుగోసారి. అంతకు ముందు 2010, 2015, 2016లో ఇరు దేశాలు టీ20 సిరీస్‌లు ఆడాయి.

ఉదయ్ కెప్టెన్ ఇన్నింగ్స్

ఫైనల్‌కు చేరిన భారత్

- అండర్-19 వరల్డ్ కప్ ఉత్కంఠపోరులో ఘనవిజయం
- నేడు భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య సెమీస్
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్
- 50 ఓవర్లలో 7 వికెట్లకు 244 పరుగులు చేసిన దక్షిణాఫ్రికా

బెంగళూరు, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : ఐసీసీ అండర్ -19 పురుషుల ప్రపంచకప్‌లో యువ భారత జట్టు ఫైనల్ చేరింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీమిండి యా.. టోర్నీ ఆరంభం నుంచి ఓటమ న్నదే లేకుండా తుదిపోరుకు అర్హత సాధించడం విశేషం. బెనోని వేదికగా సౌతాఫ్రికాతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా ముగిసిన సెమీఫైనల్స్ పోరులో ఆ జట్టు బ్యాటర్లు విఫలమైనా బౌలర్ల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవడంతో విజయం కోసం భారత కుర్రాళ్లు చెమటోడ్చాల్సి వచ్చింది. ఛేదనలో ఉదయ్ సహరన్ (124 బంతుల్లో 81, 6 ఫోర్లు), కెప్టెన్ ఇన్నింగ్స్‌తో పాటు సచిన్ దాస్ (95 బంతుల్లో 96, 11 ఫోర్లు, 1 సిక్స్) లు అద్భుత ప్రదర్శనతో రాణించి భారత్‌ను ఫైనల్‌కు చేర్చారు. సఫారీ కుర్రాళ్లు నిర్దేశించిన 245 పరుగుల ఛేదనలో భారత్.. 48.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఆస్ట్రేలియా - పాకిస్తాన్ మధ్య జరుగనున్న రెండో సెమీస్‌లో గెలిచే విజేతతో భారత్.. ఈనెల 11న (ఆదివారం) బెనోని వేదికగా ఫైనల్ ఆడనుంది.

సౌతాఫ్రికా నిర్దేశించిన 245 పరుగుల ఛేదనలో భారత్ ఆదిలోనే నాలుగు వికెట్లు టపటపా కోల్పోయింది. ఆరంభ ఓవర్లలో సఫారీ పేసర్లు క్వెన మఫక, ట్రిస్టన్ లుస్‌లు నిప్పులు చెరిగారు. తొలి బంతికే మఫక.. ఆదర్శ్ సింగ్‌ను ఔట్ చేసి భారత్‌కు షాకిచ్చాడు. ఈ టోర్నీలో రెండు సెంచరీలు చేసిన ముషీర్ ఖాన్ (4)ను ట్రిస్టన్ లుస్ నాలుగో ఓవర్లో ఔట్ చేశాడు. 30 బంతులాడి ఒక సిక్సర్ సాయంతో 12 పరుగులు చేసిన అర్షిన్ కులకర్ణిని కూడా లుస్.. పదో ఓవర్లో వెనక్కిపంపాడు. అతడి స్థానంలో వచ్చిన ప్రియాన్షు మోలియా (5) నూ లుస్ ఔట్ చేయడంతో భారత్ పీకల్లోతు కష్టాల్లో పడింది.

ఆఖర్లో ఉత్కంఠ..

సచిన్ నిష్క్రమించిన తర్వాత క్రీజులోకి వచ్చిన ఎరవెల్లి అవినాశ్ (10)ను కూడా మఫక పెవిలియన్‌కు పంపాడు. ఛేదించాల్సిన లక్ష్యంతో పాటు బంతులు కూడా సమానంగా ఉండటంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. అవినాష్ స్థానంలో వచ్చిన మురుగన్ అభిషేక్ రనౌట్ అయ్యాడు. 14 బంతుల్లో 17 పరుగులు చేయాల్సి ఉండగా.. నోర్టాన్ వేసిన బంతిని రాజ్ లింబాని (4 బంతుల్లో 13 నాటౌట్, 1 ఫోర్, 1 సిక్స్) భారీ సిక్సర్ బాదడంతో భారత్ లక్ష్యానికి చేరువైంది. చివరి రెండు ఓవర్లలో భారత విజయానికి 9 పరుగులు అవసరముండగా.. మొకోయెనా వేసిన 49వ ఓవర్లోనే ఉదయ్ - లింబానిలు పనిపూర్తిచేసి భారత్‌ను ఫైనల్‌కు చేర్చారు.

ఆఖర్లో ఉదయ్ రనౌట్ అయినా అప్పటికే భారత విజయం ఖరారైంది. లింబాని ఐదో బంతిని బౌండరీకి తరలించడంతో సఫారీలకు మరోసారి ఐసీసీ ట్రోఫీలలో షాక్ తప్పలేదు. సఫారీ యువ పేసర్ క్వెనా మఫక (3-32), ట్రిస్టన్ లుస్ (3-37)లు రాణించారు.

మళ్లీ ఆ ఇద్దరే...

32 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన భారత్‌ను కెప్టెన్ ఉదయ్ సహరన్, మిడిలార్డర్ బ్యాటర్ సచిన్ దాస్‌లు ఆదుకున్నారు. సూపర్ సిక్స్‌లో నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీలతో చెలరేగిన ఈ జోడీ.. కీలక మ్యాచ్‌లో మరోసారి ఆదుకుంది. సఫారీ బౌలర్లు చెలరేగుతున్న క్రమంలో ఆదిలో ఆచితూచి ఆడుతూ వికెట్ కాపాడుకున్న ఈ ఇద్దరూ.. కుదురుకున్నాక బ్యాట్ ఝుళిపించారు. ఉదయ్ నెమ్మదిగానే ఆడినా సచిన్ మాత్రం వేగంగా పరుగులు రాబట్టాడు. ఒలీవర్ వేసిన 27వ ఓవర్లో వరుసగా రెండు బౌండరీలు బాది 47 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. మరోవైపు ఉదయ్.. 87 బంతుల్లో అతడి హాఫ్ సెంచరీ పూర్తయింది. హాఫ్ సెంచరీల తర్వాత దూకుడు పెంచిన ఈ ఇద్దరూ భారత్‌ను విజయందిశగా చేర్చారు. కానీ మఫక మరోసారి భారత్‌ను దెబ్బకొట్టాడు.

సెంచరీకి చేరువవుతున్న క్రమంలో సచిన్ దాస్‌ను మఫక 43వ ఓవర్లో ఔట్ చేశాడు. మఫక వేసిన స్లో లెంగ్త్ డెలివరనీ కవర్స్ దిశగా ఆడబోయిన సచిన్.. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న డేవిడ్ టీగర్ చేతికి చిక్కాడు. దీంతో భారత్ ఐదో వికెట్ కోల్పోవడమే గాక భాగస్వామ్యం కూడా బ్రేక్ అయింది. ఉదయ్-సచిన్‌లు ఐదో వికెట్‌కు 186 బంతుల్లో 171 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

హాకీ ప్లేయర్ వరుణ్‌పై లైంగిక వేధింపులు

కేసు నమోదు చేసి గాలిస్తున్న పోలీసులు

బెంగళూరు, (జనంసాక్షి) : భారత హాకీ జట్టు ఆటగాడు వరుణ్ కుమార్ పై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. పెళ్లి పేరుతో తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఓ యువతి ఫిర్యాదు చేశారు. దీంతో బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు. కర్ణాటకకు చెందిన ఓ యువతికి 2019లో ఇన్‌స్టాగ్రామ్‌లో వరుణ్ కుమార్ పరిచయమయ్యాడు. అప్పుడు ఆమె వయసు 17 ఏళ్లు. బెంగళూరులో హాకీ మ్యాచ్‌ల కోసం వచ్చినప్పుడు వరుణ్ కలిసేవాడని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి లోబర్చు కున్నాడని బాధితురాలు ఆరోపించింది. గత ఐదేళ్లలో పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఫిర్యాదు చేసింది. దీంతో అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన వరుణ్.. పంజాబ్‌లోని జలంధర్‌లో నివసిస్తున్నాడు. అతడిని విచారించేందుకు కర్ణాటక పోలీసుల బృందం జలంధర్ వెళ్లినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. హాకీ ఇండియా లీగ్‌లో పంజాబ్ వారియర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న వరుణ్.. జాతీయ జట్టులోనూ ఆడాడు. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించిన భారత హాకీ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు.

ఇక బ్యాట్‌తోనే సమాధానం చెప్పు

గిల్‌కు యువరాజ్ సింగ్ సలహా



న్యూఢిల్లీ: రెండో టెస్టులో సెంచరీ సాధించి టీమ్ ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించిన శుభ్‌మన్ గిల్ ను భారత మాజీ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ ప్రశంసించాడు. ఈ మేరకు తన ఎక్స్ (ట్విటర్) ఖాతాలో పోస్ట్ చేశాడు. దీనిపై యువరాజ్ స్పందిస్తూ కీలక దశలో మంచి ఇన్నింగ్స్ ఆడావు. మూడంకెల స్కోరు సాధించడం అభినందనీయం. ఇకనుంచి బ్యాట్‌తోనే మాట్లాడు అని తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నాడు. గత కొంత కాలంగా పేలవ ప్రదర్శన సాగిస్తూ గిల్ విమర్శలు ఎదుర్కొన్నా డు. ఈ క్రమంలోనే భారత మాజీ కోచ్ రవిశాస్త్రి సైతం అతడిని హెచ్చరించాడు. ఇది యువకులు తమను తాము నిరూపించుకోవాల్సిన సమయం. పుజారా అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడని మర్చిపోవద్దు. అతడు రంజీ ట్రోఫీలో సత్తా చాటుతూ నిరంతరం అందుబాటులో ఉంటున్నాడని పేర్కొన్నాడు. అనంతరం విశాఖ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ సూపర్ సెంచరీతో తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు.మ్యాచ్ అనంతరం శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ మూడో స్థానంలో పరుగులు చేయడం చాలా ముఖ్యమైంది.ఆ స్థానంలో శతకం సాధించడం సంతోషంగా ఉంది. శుభారంభాన్నిచ్చే ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ వికెట్లు త్వరగా కోల్పోయిన సమయంలో ఇది కీలకమైనది. దీంతో మేము ఆధిక్యం సాధించడానికి వీలైనన్ని పరుగులు చేయాలనుకున్నా. మనం బాగా ఆడితే ప్రశంసిస్తారు. లేకపోతే వేరే విధంగా మాట్లాడుతారు. ఇదంతా ఆటలో ఒక భాగమే. పరిస్థితికి తగ్గట్టుగా ఎలా బ్యాటింగ్ చేయాలనేదే ముఖ్యం. నేనూ అలా ఆడాలనే ప్రయత్నిస్తానని అన్నాడు.

అబుదాబిలో పర్యటించనున్న ఇంగ్లండ్ జట్టు

న్యూఢిల్లీ: విశాఖ టెస్టులో ఓటమి పాలైన ఇంగ్లాండ్ జట్టు భారత్‌ను వీడి అబుదాబి వెళ్లనుంది. రాజ్‌కోట్ టెస్టు ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభం కానుండగా 10 రోజుల విరామ సమయాన్ని అబుదాబిలో గడపడానికి పర్యాటక జట్టు సిద్ధమైంది. కొంత విశ్రాంతి తీసుకుని తరువాత టెస్టుకు అన్ని విధాల సిద్ధమవుతామని జట్టు మేనేజ్‌మెంట్ పేర్కొంది. మొదటి టెస్టులో ఓటమి పాలైన భారత్ రెండో టెస్టులో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 1-1 తో సమం చేసింది.

యానిమల్ చిత్రంపై ఆగని విమర్శల దుమారం

జావేద్ అక్తర్.... కిరణ్ రావులకు వంగా ఘాటు సమాధానం

'అర్జున్ రెడ్డి' చిత్రంతో దర్శకుడిగా నిరూపించుకున్నారు సందీప్‌రెడ్డి వంగా. అదే చిత్రాన్ని బాలీవుడ్‌లో కబీర్ సింగ్' టైటిల్‌తో తెరకెక్కించి అక్కడ కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా 'యానిమల్' చిత్రంతో మంచి విజయాన్ని అందుకొని మరో మెట్టు ఎక్కారు. అయితే ఈ చిత్రం ఎంతగా సక్సెస్ అయిందో అంతే విమర్శలు ఎదుర్కొంది. పలు సినీ సెలబ్రిటీలు యానిమల్ చిత్రాన్ని, చిత్ర దర్శకుడిని విమర్శిస్తూ మాట్లాడారు. ప్రముఖ రచయిత జావేద్ అక్తర్ కూడా ఈ చిత్రం విడుదలైన కొన్ని రోజులకు ఈ సన్నివేశంపై పరోక్షంగా విమర్శించారు. ఇలాంటి చిత్రాలు సమాజానికి ప్రమాదకరమన్నారు. దీనిపై సందీప్ ఓ ఇంగ్లిష్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పందించారు. 'మీర్జాపుర్' సిరీస్‌లో ఎన్నో అభ్యంతరకరమైన పదాలున్నాయి. ఆ సినిమాను నిర్మించిన ఫర్హాన్ అక్తర్‌కు సలహా ఇవ్వమనండి. ప్రపంచంలో ఉన్న అసభ్య పదాలన్నీ ఈ చిత్రంలోనే ఉన్నాయి. నేను దాన్ని పూర్తిగా చూడలేదు. ప్రకటనల్లో వచ్చిన సీన్స్ చూసే వాంతి వచ్చిన ఫీలింగ్ కలిగింది. ముందు తన కుమారుడు నిర్మించే వాటిపై జావేద్‌ను శ్రద్ధపెట్టమనండి' అని ఘాటుగా సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలపై తీవ్రంగా చర్చ జరిగింది. ఇటీవల ఓ వేదికపై ఆమిర్‌ఖాన్ మాజీ భార్య కిరణ్ రావు కూడా పేరు చెప్పకుండా సందీప్‌రెడ్డి వంగాను విమర్శించారంటూ బాలీవుడ్‌లో వార్తలొచ్చాయి. దీనిపై సందీప్ పేరు ప్రస్తావన లేకుండా కిరణ్‌రావుకు కౌంటర్ ఇచ్చారు. నా సినిమాపై కామెంట్ చేసే ముందు మీ భర్త నటించిన 'దిల్' సినిమా ఓ సారి చూడండి' అని సమాధానమిచ్చారు. దీనిపై కిరణ్ రావు తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించారు.

టీచర్ పాత్రలో జ్యోతిక

జ్యోతిక ప్రధాన పాత్రలో ఎస్‌వై.గౌతమ్ రాజ్ దర్శకత్వంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్.ప్రకాశ్, ఎస్ఆర్.ప్రభు నిర్మించిన తమిళ చిత్రం 'రాక్షసి'. ఐదేళ్ల క్రితం తమిళనాట విడుదలైన ఈ చిత్రం చక్కటి ఆదరణ పొందింది. తాజాగా ఈ చిత్రం తెలుగులో 'అమ్మ ఒడి' టైటిల్‌తో విడుదల అవుతున్నది. పడ్డి రామానుజం, ప్లలెం శేషారెడ్డి నిర్మాతలు. సోమవారం ట్రైలర్ విడుదలైంది. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చే టీచర్‌గా జ్యోతిక నటించారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించేవారికి ఆమె ఒక రాక్షసి అంటూ జ్యోతిక పాత్రను పరిచయం చేస్తున్న ట్రైలర్ సినిమాపై ఆసక్తి పెంచేలా ఉంది. నాగినీడు హరీశ్ పేరడి, పూర్ణిమ భాగ్యరాజ్, సత్యన్ ముఖ్యపాత్రలు పోషించారు. డబ్బింగ్, సెన్సార్ అనంతరం రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

నాకు నచ్చిన గెటప్‌లో కనిపిస్తా

ఈగల్ చిత్రంపై హీరో రవితేజ

'ఈగల్' సినిమా అద్భుతంగా వచ్చింది. ప్రేక్షకుల స్పందన కోసం ఎదురుచూస్తున్నాను. ఈ సినిమాలో నాకు విపరీతంగా నచ్చిన గెట్‌పలో కనిపిస్తాను' అని రవితేజ అన్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. అనుపమా పరమేశ్వరన్, కావ్యాథాపర్ హీరోయిన్లు. టీజీ విశ్వప్రసాద్ నిర్మాత. ఫిబ్రవరి 9న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. రవితేజ మాట్లాడుతూ 'ఈగల్'లో నా పాత్ర కోసం మేకోవర్ అవ్వడానికి మూడు నెలలు పట్టింది. నాకు చాలా బాగా నచ్చింది. అనుపమ పాత్రే 'ఈగల్' సినిమాను నడిపిస్తుంది. కావ్య లవ్లీ క్యారెక్టర్ చేశారు. మా దర్శకుడు కార్తీక్‌కు చాలా స్పష్టత ఉంది. సినిమాను ఎక్స్‌ట్రార్డినరీగా తీశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నాకు హోమ్ ప్రొడక్షన్ లాంటిది. ఈ బేనర్‌లో ఎన్ని సినిమాలు చేయడానికైనా సిద్ధమే. నవదీ?పకు ఈ సినిమాతో నటుడిగా మంచి పేరు వస్తుంది' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఈగల్' స్టైలిష్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ క్లైమాక్స్ అద్భుతంగా ఉంటుంది. నాకు అవకాశం ఇచ్చిన రవితేజకు ధన్యవాదాలు. ఇందులో నటీనటుల కాంబినేషన్ కూడా కొత్తగా ప్రయత్నించాం' అన్నారు. విశ్వప్రసాద్ మాట్లాడుతూ 'కార్తిక్‌తో మరో సినిమా చేస్తున్నాం. మంచి సందేశం ఉన్న చిత్రమిది' అన్నారు. అనుపమా పరమేశ్వరన్ మాట్లాడుతూ 'పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో నాకు ఇది రెండో చిత్రం. 'ఈగల్'లో నాకు అద్భుతమైన పాత్ర ఇచ్చారు. తప్పకుండా ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుంది. రవితేజతో మరిన్ని సినిమాల్లో నటించాలనుంది' అని చెప్పారు. సరికొత్త ప్రేమకథా చిత్రంలో భాగమైనందుకు ఆనందంగా ఉందని కావ్యాథాపర్ తెలిపారు. రవితేజ అన్నయ్యతో పనిచేయడం ఆనందాన్నిచ్చిందని నవదీప్ తెలిపారు.

శరవేగంగా తండేల్

చందూ మొండేటి దర్శకత్వంలో అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా 'తండేల్' సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. అతను, నాగ చైతన్య ఇంతకు ముందు రెండు సినిమాలు కలిపి చేశారు, ఇప్పుడు ఇది మూడో సినిమా. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో భారీ బడ్జెట్ తో నిర్మాత బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ చిత్ర యూనిట్ కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించినట్టుగా ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ షెడ్యూల్‌లో నాగ చైతన్య, సాయి పల్లవి, ఇతర తారాగణంపై సినిమాలోని కొన్ని ముఖ్యమైన సన్నివేశాలని చిత్రీకకరించారు. అలాగే ఈ సినిమా వర్కింగ్ స్టిల్స్ ని కూడా చిత్ర నిర్వాహకులు విడుదల చేశారు. దర్శకుడు చందూ మొండేటి ఒక యదార్థ సంఘటన ఆధారంగా ఈ 'తండేల్' కథని తయారు చేసారు. అందుకనే ఈ చిత్రాన్ని చాలా రియలిస్టిక్ గా తీస్తున్నట్టుగా చెపుతున్నారు. ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించడం కోసం సుందరమైన, సహజసిద్ధమైన లోకేషన్స్ లో చిత్రాన్ని షూట్ చేస్తున్నారు అని చెప్పారు. ఇప్పటికే విడుదలైన 'తండేల్' ప్రమోషనల్ కంటెంట్ వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఎసెన్స్ అఫ్ 'తండేల్' గ్లింప్స్ ఈ సినిమా ఎలా వుండబోతోంది అనే విషయాన్ని చూచాయిగా చెప్పడమే కాకుండా, ఈ సినిమాపై అంచనాలని భారీగా పెంచింది. ఈ చిత్రంలో రాజు అనే జాలరి పాత్రలో నాగ చైతన్య నటిస్తుండగా, అతని మనసుని గెలుచుకున్న అమ్మాయిగా సాయి పల్లవి కనిపిస్తోంది. నాగ చైతన్య ఇందులో తన పాత్ర కోసం కంప్లీట్ గా మేక్‌ఓవర్ అయ్యారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం, నేపథ్య సంగీతం అందిస్తుండగా, షామ్‌దత్ కెమెరామ్యాన్ గా పని చేస్తున్నారు.



లాల్ సలామ్ రజినీకాంత్

సూపర్‌స్టార్ రజినీకాంత్ నటించిన లాల్ సలామ్ చిత్రానికి చెందిన తమిళ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. విష్ణు విశాల్, విక్రాంత్ ఈ ఫిల్మ్‌లో హీరో పాత్రలను పోషిస్తున్నారు. తలైవా రజినీకాంత్ ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. రజినీ కూతురు ఐశ్వర్య రజినీకాంత్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేశారు. ఫిబ్రవరి 9వ తేదీన ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ అవుతోంది. స్పోర్ట్స్ కథాంశంతో తీసిన ఈ చిత్రాన్ని వాస్తవానికి పొంగల్ పండుగకు రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల విడుదల వాయిదావేశారు. మతం, రాజకీయం, క్రికెట్ డ్రామాతో ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ ఫిల్మ్‌లో విక్రాంత్, విష్ణు విశాల్ క్రికెటర్లు. ట్రైలర్‌లో ఓ దశలో లెజెండరీ క్రికెటర్ కపిల్‌దేవ్ కూడా కనిపిస్తారు. లైకా ప్రొడక్సన్ ఈ చిత్రాన్ని నిర్మించింది. సుభాస్కరన్ దీన్ని ప్రజెంట్ చేశారు. మొయిద్దీన్ భాయ్ పాత్రలో రజినీకాంత్ నటిస్తున్నారు. క్రికెట్, ఫ్రెండ్‌షిప్ ప్రధాన కథాంశంగా సాగనున్నది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహ్మాన్ ఈ ఫిల్మ్‌కు మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం తమిళ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. అయితే ఈ సినిమాను తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ రిలీజ్ చేయనున్నారు. ముంబై, చెన్నై, పుదుచ్చరిల్లో ఎక్కువ భాగాన్ని షూట్ చేశారు. నా కూతురు ఐశ్వర్య ప్రతిభ ఏంటో నాకు తెలుసు. అందుకే ఇలాంటి కథను ఎంపిక చేసుకున్నందుకు నేను ఆశ్చర్యపోలేదని రజనీకాంత్ అన్నారు. వాస్తవ సంఘటనల నుంచి ప్రేరణ పొందిన ఈ కథను వినేందుకు గంట సమయం కావాలని ఐశ్వర్య నన్ను అడగడంతో కాదనలేకపోయా. ఈ సినిమా జాతీయ అవార్డులను అందుకుంటుందంటూ కథ చెప్పడం మొదలు పెట్టింది. వెంటనే నేను వినకూడదని నిర్ణయించుకున్నా. ఎందుకంటే అవార్డుల కోసమే సినిమాలు చేయకూడదు. అలాగని నేను వాటికి వ్యతిరేకిని కాదు. ఆర్థికంగా కూడా మంచి ప్రతిఫలం ఉండాలనుకున్నాను' అని అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
07 ఫిబ్రవరి 2024

రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఎప్పుడు?

- 60 ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్
- ప్రభుత్వ శాఖల్లో ఖాళీలకు షెడ్యూల్ విడుదల చేయాలి
- ఈ ఏడాది డిసెంబర్ చివరినాటికి రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి
- కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్

కరీంనగర్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : అధికారంలోకి రాగానే 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం 60 గ్రూప్ - 1 ఉద్యోగాల నోటిఫికేషన్ తో ఆరంభం చేసిందని ...ఈనెలాఖరు వరకు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలను గుర్తించి ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన కాంగ్రెస్ ఉద్యోగాల నోటిఫికేషన్ గురించి ప్రశ్నించారు. ఉద్యోగ ఖాళీల వివరాలు స్పష్టం చేయడంతో పాటు వెంటనే నోటిఫికేషన్లు ఇస్తే నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి వీలుంటుందని, ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం గార్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారని, మిగతా (ఒక లక్ష 99940) ప్రభుత్వ ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తారో నిరుద్యోగులకు స్పష్టతనివ్వాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో 1,60083 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని, 42 వేల ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించిందని కోర్టు కేసుల కారణంగా నియామకాలు జరగలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 2024 డిసెంబర్ 31 నాటికి ఇస్తామన్న 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి గారు ఎన్నికల వేల 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- పూర్తి స్థాయిలో రిజర్వేషన్ల అమలుకు బీసీ మేధావులు గళమెత్తాలి
- అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటుపై ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలి
- వరంగల్, కరీంనగర్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వరంగల్ / కరీంనగర్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన మేరకు 6 నెలల్లో కులగణన చేపట్టడానికి తక్షణమే ప్రక్రియ ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఆగమాగం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ 2024-25 బడ్జెట్ లో బీసీ సంక్షేమం కోసం రూ. 20 వేల కోట్లు కేటాయించాలని స్పష్టం చేశారు. అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటుపై ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు వరంగల్, కరీంనగర్ లో బీసీ హక్కుల సాధన కోసం భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... 1931లో బ్రిటీష్ హయాంలో కులగణన జరిగిందని అన్నారు. యూపీఏ ప్రభుత్వం రూ. 4500 కోట్లు ఖర్చు చేసి కులగణన చేపట్టినా సంబంధిత వివరాలను ప్రజల ముందు పెట్టలేదని చెప్పారు. బిహార్ లో కులగణన చేసినా కోర్టుల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని, కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తామని హామీ ఇచ్చి చేయలేదని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలని, అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచినా ముందడుగు వేయలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కొత్తగా దాదాపు 24 వేల మంది బీసీలు ఎంపీటీసీలు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లు, జడ్పీటీసీలు అవుతాయని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని గుర్తు చేశారు. జనగామా జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని అన్నారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, దీనిపై ఏప్రిల్ 11 లోపు ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చుకునే సౌలభ్యం కల్పించాలని, తద్వారా జనాభా ఆధారంగా రాష్ట్రాల్లో రిజర్వేషన్లు చేసుకోవచ్చని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రతిపాదించారని గుర్తు చేశారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం రిజర్వేషన్లు చేసుకునే అవకాశాన్ని రాష్ట్రాలకు ఇవ్వడం లేదని తప్పుబట్టారు. నిరంతరం సుప్రీం తీర్పును చూపించి కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించడంలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. వరంగల్ లో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ... బీసీలంతా ఐక్యంగా ఒకే మాట ఒకే బాటగా పోరాటం చేయాలని అన్నారు. బీసీల కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంతో చేశారని, అనేక మంది బీసీలకు చట్టసభలకు పంపించారని పేర్కొన్నారు. బీసీల హక్కుల కోసం, పూలే విగ్రహం ఏర్పాటు కోసం ఎమ్మెల్సీ కవిత పోరాటం చేయడానికి ముందుకు రావడం గర్వంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నేత వీ ప్రకాశ్ మాట్లాడుతూ... ఒక లక్ష్యంతో పోరాడే వాళ్లకు కులమతాలు ఉండవని తెలిపారు. లక్ష్యాన్ని పోరాటం చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీ అయిన పూలే దళితులు, అణగారిన వర్గాల కోసం జీవితాంతం అవిశ్రాంతంగా పనిచేశారని కొనియాడారు. దేశవ్యాప్తంగా ఓబీసీ ఉద్యమం నిర్మించడానికి ఎమ్మెల్సీ కవిత ముందుకు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే, బీసీల సంక్షేమం కోసం, రాజకీయ, ఆర్థిక సాధికారత కల్పించడానికి కేసీఆర్ తీవ్రంగా కృషి చేశారని వివరించారు.

ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ పరిశీలన

వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 (జనం సాక్షి) : వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని కొనసాగుతున్న ఈవీఎం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీ (ఎఫ్ఎల్సీ) ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్వరలో జరిగే లోకసభ ఎన్నికల దృష్ట్యా ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ ఈనెల 5 నుండి 14వ తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతున్నదని, ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎఫ్ఎల్సి నిర్వహిస్తున్న 9 మంది ఈసిఐ ఎల్ ఇంజినీర్లు, అధికారులు, సాంకేతిక నిపుణులతో ఇప్పటివరకు చేపట్టిన ప్రక్రియను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వాసు చంద్ర, తహశీల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ, నాయబ్ తహశీల్దార్లు , ఎన్నికల విభాగం సిబ్బందితోపాటు ఈసీఐఎల్ ఇంజనీర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే భూసేకరణకు అవార్డు విచారణ

మంథని, (జనంసాక్షి) : జాతీయ రహదారి నెంబర్-163 జి నిర్మాణము కొరకు చేయు భూసేకరణలో భాగంగా మంగళవారం మంథని మండలంలోని పుట్టపాక గ్రామములో జాతీయ రహదారుల చట్టం 1956 నందలి సెక్షన్ 3జీ క్రమంగా మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి వి.హనుమ నాయక్ పుట్టపాక గ్రామ పంచాయతి కార్యాలయములో అవార్డు విచారణ నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు అడిగిన ప్రశ్నలకు ఆర్డివో నివృతి చేసారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ అనిల్, మాజీ సర్పంచ్‌లు రోడ్డ మమత-శ్రీనివాస్, ఐలి శ్రీనివాస్, ఎంపీటీసీ శ్రీనివాస్, మంథని ఆర్ఐ రాజి రెడ్డి, భూ నిర్వాసితులు, ప్రజలు పాల్గొన్నారు.

మియాపూర్ సీఐ ప్రేమ్ కుమార్ సస్పెన్షన్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి మియాపూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్ మంగళవారం సస్పెండుకు గురయ్యారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఓ మహిళ తన భర్త నిత్యం వేధిస్తున్నాడంటూ మియాపూర్ పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేసిన ఆయన స్పందన సరిగా లేకపోగా ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళపైనే దూషణకు దిగి దురుసుగా ప్రవర్తించాడు. దీంతో ఆవేదనకు లోనైనా సదరు మహిళ సైబరాబాద్ కమిషనరేట్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి మియాపూర్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి సీఐ ప్రేమ్ కుమార్ దురుసుగా ప్రవర్తించినట్టు నిజనిర్ధారణ చేసుకొని మంగళవారం ఆయనని సస్పెండ్ చేస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు తప్పకుండా ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటించాలని, నిబంధనలను ఎవరు అతిక్రమించినా చట్టం పరిధిలో బాధ్యులవుతారని ఆయన స్పష్టం చేశారు.

తూంకుంట మున్సిపాలిటీలో అవిశ్వాసానికి రెడీ

శామీర్‌పేట్, (జనం సాక్షి) : తూంకుంట మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు అవిశ్వాసంపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ పార్టీలోని పలువురు అసమ్మతి కౌన్సిలర్లతోపాటు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ప్రస్తుత చైర్మెన్, వైస్ చైర్మెన్లను తప్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాలిటీలో 16 మంది కౌన్సిలర్లు ఉండగా 11 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి అవిశ్వాసానికి జిల్లా కలెక్టరుకు వినతి పత్రాన్ని అంద జేశారు.

క్యాంపునకు తరలి వెళ్లిన కౌన్సిలర్లు

తూంకుంట మున్సిపాలిటీ చైర్మెన్ రాజేశ్వరరావుతో పాటు వైస్ చైర్మన్ మరో ముగ్గురు కౌన్సిలర్లు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి గోవాకు వెళ్ళి వచ్చి నట్లు సమాచారం. ఇదే అదునుగా భావించి బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు కాంగ్రెస్ కౌన్సిలర్లు (మొత్తం 11 మంది) అవిశ్వాసవినతి పత్రం కలెక్టర్ కు అంద జేసి ఇతర ప్రాంతాలకు క్యాంపునకు తరలి వెళ్లారు. దీంతో తుంకుంట మున్సి పాలిటీలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.

రెండో విడత దళితబంధు రాలేదని ఆధైర్యపడవద్దు

- అండగా నేనుంటా.. అఘాయిత్యాలకు పాల్పడవద్దు
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ఫిబ్రవరి 06 (జనంసాక్షి) : దళిత బందు రెండో విడత రాలేదని ఎవరూ అధైర్యపడి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకూడదని, దళితులందరికీ అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం దళిత బంధు రాలేదని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మున్సిపాలిటీలోని 16వ వార్డుకు చెందిన శ్రీనివాస్ ను అతని ఇంటి వద్దకు వెళ్లి ఆయనను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దళిత బంధ్ పథకాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ నియోజకవర్గం ఎంపిక చేసి నియోజకవర్గంలోని దళితులందరికీ సుమారు 18 వేల పై చిలుకు కుటుంబాలకు దళిత బంధు పది లక్షల రూపాయలు వారు ఎకౌంట్లో వేశారని, 14,000 మందికి ఇప్పటికే 10 లక్షలు అందాయన్నారు. మిగిలిన 4వేల కుటుంబాలకు రెండో విడత దళిత బంధు ఇవ్వాల్సి ఉందని వెంటనే వారందరికీ రెండవ విడత దళిత బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత బంధు అకౌంట్ లను ఎందుకు ఫ్రీజ్ చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్రీజ్ లో ఉన్న అకౌంట్లను వెంటనే ఫ్రీజ్ ఎత్తివేసి, దళితుల అకౌంట్లో ఉన్న డబ్బులను రెండో విడతగా వెంటనే ఇవ్వాలన్నారు. నియోజకవర్గంతొ పాటు రాష్ట్రంలోని దళితులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 12 లక్షలు ప్రతి నియోజకవర్గంలోని దళితులకు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఇప్పటికే కలెక్టర్ రివ్యూ మీటింగ్ తో పాటు ఇంచార్జ్ మంత్రికి కూడా దళిత బంద్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశామని అన్నారు. దీంతోపాటు దళిత బంధు దళితులందరికీ ఇవ్వాలంటూ కలెక్టర్ తో కూడా ఫోన్లో సంభాషించానన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెంట ఆయన సతీమణి షాలిని రెడ్డి, జమ్మికుంట చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్ లతో పాటు కౌన్సిలర్లు వార్డు అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తా

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఆర్మూర్ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి

ఆర్మూర్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : ఆర్మూరు ప్రాంతంలోని జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి పొద్దుటూరు వినయ్ రెడ్డి అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన సమావేశంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు.సమాజంలో మీడియా పాత్ర చాలా గొప్పదని వారన్నారు. తాను ఎన్నికల్లో ఓడిన, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని జర్నలిస్టులకు ఇచ్చిన హామీల మేరకు ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.జర్నలిస్టులకు ఎలాంటి ఆపద వచ్చిన తనకు ఫోన్ చేయాలని ధైర్యం అందజేశారు. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని చెప్పడం స్వాగతించదగ్గ విషయమని అన్నారు. కాంట్రాక్టర్లను బెదిరించడం తన నైజం కాదని, ఆపదలో ఆదుకునే వాడినేనని చెప్పుకొచ్చారు. పది సంవత్సరాలలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హయాంలో ప్రతి ఒక్కరూ భయభ్రాంతులకు గురయ్యారని అన్నారు. అందుకే నియోజకవర్గ ప్రజలందరూ చిత్తుగా జీవన్ రెడ్డిని ఓడించి మూడో స్థానంలోకి నెట్టివేశారని చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, రూరల్ అధ్యక్షుడు చిన్నారెడ్డి, నందిపేట మండల అధ్యక్షుడు మంద మహిపాల్, మాక్లూరు మండల అధ్యక్షుడు రవి ప్రకాష్, ఆలూరు మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, మైనార్టీ నాయకుడు ఫయూమ్, ఎస్.కె బబ్లు, జిమ్మీ రవి, బట్టు శంకర్,జర్నలిస్టులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'గావ్ ఛలో అభియాన్'లో పల్లె గంగారెడ్డి

ఎడపల్లి, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో మంగళవారం గావ్ ఛలో అభియాన్ (పల్లెకు పోదాం) కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుండి పొందుతున్న పథకాల గురించి వివిధ సెంటర్లను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగ రెడ్డితో పాటు ఎడపల్లి మండల అధ్యక్షులు కోలా ఇంద్రకరణ్, సీనియర్ నాయకులు ఉప్పు సురేష్, సూర్యనారాయణ, ఎడపల్లి మండల ప్రధాన కార్యదర్శి చిక్కెళ్ళ సృజన్, గెంటే శ్రీనివాస్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఉప్పు గంగాలత, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు విజయ్, మండల ఉప అధ్యక్షులు కొటేష్, ఓబిసి మోర్చా జిల్లా ఉప అధ్యక్షులు ప్రవీణ్, బీజేవైఎం ఎడపల్లి మండల ప్రధాన కార్యదర్శి మదన్, ఐటీ, సోషల్ మీడియా మండల కన్వీనర్ సాయి, ప్రణయ్,.అరుణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాముడు అందరి వాడు..

- ప్రతిపక్షాల ఆరోపణ సిగ్గు చేటు..
- ప్రజల అభిష్టం మేరకే బాలక్ రామ్ ప్రతిష్ఠాపన
- తెలంగాణలో 10 లోకసభ సీట్లు గెలుస్తాం..
- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 06 (జనం సాక్షి) : రాముడిపై బీజేపీ రాజకీయాలు చేస్తుందనేది అవగాహన లేని వాళ్లు చేస్తున్న ఆరోపణలని, అయోధ్య రామాలయం దేశ ప్రజలందరికీ చెందుతుందని, రాముడంటే సత్యానికి, ధర్మానికి, విశ్వాసానికి నిదర్శనమని, రాజకీయాలకతీతంగా ప్రజలంతా దర్శనం చేసుకుంటున్నారని అయోధ్య బాల రాముడి దర్శన్ అభియాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. దేశాయిపేట్ రోడ్డులోని కేఆర్ గార్డెన్ ఎదురుగా ఉన్న బీజేపీ పార్టీ ఆఫీసులో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అయోధ్య శ్రీ బాల రామ్ మందిర్ దర్శన్ అభియాన్ పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిపక్షాలు రాముడిపై రాజకీయాలు చేస్తున్నాయని, బీజేపీ ఎప్పుడు ప్రజల మనసెరిగి పని చేస్తుందని చెప్పారు. హిందుత్వాన్ని, సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడమే కాంగ్రెస్ నైజమని ఆరోపించారు. ప్రజలంతా రాముడి దర్శనం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 10 ఎంపీ సీట్లు కైవసం చేసుకుంటుందని స్పష్టం చేశారు. మోడీ దేశ రక్షణ కోసం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అలాగే మోడీ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, సంక్షేమం ప్రతీ ఇంటికి చేరుతున్నాయని చెప్పారు. మోడీ అందిస్తున్న పాలనకు తెలంగాణ ప్రజలు సైతం ఆకర్షితులవుతున్నారని, దీనికి నిదర్శనం అసెంబ్లీ ఎన్నికలేనని స్పష్టం చేశారు. మొదటిసారి జిల్లాకు వచ్చిన అయోధ్య బాల రాముడి దర్శన్ అభియాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మొదటిసారి వరంగల్ కు రాగా.. గంట రవికుమార్ భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, వన్నాల వెంకటరమణ, గడల కుమార్ యాదవ్, పొట్టి శ్రీనివాస్ గుప్తా, బండి సాంబయ్య యాదవ్, మల్లాడి తిరుపతిరెడ్డి, బన్న ప్రభాకర్ మరియు పదాధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105